
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
29-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 57, పేజీలు : 10+4 వెల : 6.50

18 ఔషధ కంపెనీల లైసెన్స్‌లు సస్పెన్షన్

వడదెబ్బకు విద్యార్థి మృతి: రూ.115 కోట్ల పరిహారం

5లో



## ఆకాశంలో అద్భుతం

### భూమికి చేరువగా 5గ్రహాలు

### ఒకే కక్ష్యలోకి వచ్చిన బుధుడు, శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, యురేనస్

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఆకాశంలో అద్భుతం గోచరించింది. మంగళవారం సాయంత్రం ఐదు గ్రహాలు ఒకే కక్షలో కనువిందుచేసాయి. సూర్యాస్తమయం తర్వాత చంద్రడికి చేరువగా ఈ గ్రహాలను వీక్షించేవిధంగా కనిపించాయి. గురుడు, బుధుడు,శుక్రుడు, అంగారకుడు, వరుణగ్రహాలు దర్శనమిచ్చినట్లు ఖగోళ నిపుణులు వెల్లడించారు. ఈ గ్రహాలు రాత్రిపూట ఆకాశంలో కనిపించినప్పటికీ ఇవి ఒకే సరళరేఖపై కనిపించలేదు. బూమికి చేరువగా ఉండే గ్రహమైన శుక్రుడు, సౌరవ్యవస్థలో పెద్దగ్రహమైన గురుడు మరోసారి ఆకాశంలో కనువిందుచేసారు. గతంతో పోలిస్తే ఈసారి ఒకదానికొకటి దూరంగా ఈ రెండు గ్రహాలు కనిపించినట్లు ఖగోళ శాస్త్రజ్ఞులు అంచనా వేసారు. రాత్రిపూట తక్కువ వెలుతురు ఉండే గ్రామీణ ప్రాంతాల్లో వీటిని ≫2

# నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

### రాష్ట్ర స్థాయిలో వర్సిటీ, జిల్లా స్థాయిలో సంస్థలు

### 175 నియోజకవర్గాల్లో 192 కళాశాలలు

### స్కిల్ డెవలప్‌మెంట్‌కు బడ్జెట్‌లో రూ.1167 కోట్లు: సిఎం జగన్



**విజయవాడ. మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి విద్యకు ఏపీ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. తాజా బడ్జెట్‌లో స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.1167కోట్లును రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.రాష్ట్రంలో మానవవనరులను సద్వినియోగం చేసే దిశలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు సీఎం వైఎస్ జగన్ స్థిర నిర్ణయంతో ఉన్నారు.యువతరం విద్య పూర్తయిన తరువాత ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లేని వ్యవస్థను రాష్ట్రంలో తీసుకుని వస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిస్పష్టం చేసారు. ఆ దిశలో అధికారులకు సీఎం జగన్ ఎప్పటికి ఆదేశాలు జారీ చేస్తున్నారు.ఈ సందర్భంలో ఆయన యువతకు చదువులు పూర్తయిన వెంటనే ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లభించేరీతిల చర్యలు చేపట్టాల్సివుందన్నారు.ఇందులో భాగంగా జిల్లా (పార్లమెంటు నియో జక వర్గం) ఒక నైపుణ్యాభివృద్ధి,కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 33కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలన్నారు.రాష్ట్ర స్థాయిలో నైపుణ్య విశ్వవిద్యాలయం,జిల్లా స్థాయిలో నైపుణ్యాభివృద్ధి సంస్థలు, 175 నియోజకవర్గాల్లో 192 నైపుణ్య కళాశాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు.కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో, ఉపాధి అవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు. ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగనో మహనరెడ్డి అధికారులను ఆదేశించారు.వీటన్నింటి ద్వారా వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు.ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నాయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవ ≫2



### అమరావతిపై విచారణ

## జులై 11కు వాయిదా

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి విషయంలో విచారణను త్వరగా చేపట్టాలన్న ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం స్పందించలేదు. ఈ కేసు విచారణను జూలై11న తొలికేసుగా విచారణకు తీసుకుంటామని జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి రాజధానిని నిర్ణయించే అధికారం లేదన్న హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు మంగళవారం ఈ కేసు విచారణ సందర్భంలో ధర్మాసనాన్ని అభ్యర్ధించారు.అందుకు ధర్మాసనం నిరాకరించింది.ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో రద్దు చేసిన చట్టాలపై తీర్పు ఇవ్వడం సహేతుకం కాదని,రాజ్యాంగం ప్రకారం మూడు వ్యవస్థలు తమ అధికార పరిధుల్లో పనిచేయాలన్నారు. శాసన, పాలన వ్యవస్థ అధికారాల్లోకి ≫2

## జోరుగా 'అసాంఘికం'

### విచ్చలవిడిగా గుట్కా, గంజాయి, అక్రమ మద్యం అమ్మకాలు

### రాత్రి పగలూ తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా



### నెలనెలా వసూళ్లు చేస్తుండడం వల్లనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు

**తుళ్లూరు, మార్చి28, ప్రభాతవార్త:** కృష్ణమ్మ పరవళ్ల మధ్య..ఇసుక తెన్నెల్లో..జూదంజోరుగాసాగు తుంది. పేక ముక్క కోతలు..గ్లాసుల గలగల మధ్య.. ఇసుక అక్రమ రవాణా..కోడి పందేలు కూడా పెట్రేగిపోతున్నాయి.అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తుండడంతో అడిగేవారె వరూ.. అడ్డుకునేదవరూ.. అన్నట్టు సాగుతుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఎటువంటి జంకు గొంకు లేకుండా ఇసుక దిబ్బల్లో విందుసౌకర్యాల మధ్య సేద తీరుతూ పందేలకు సై అంటున్నారు. ఈ వ్యవహారాల్లో స్థానిక అధికారులకు వాటాలు కూడా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల ఉదాసీన వైఖరితో అధికార పార్టీ నేతల సహకారంతో ఇష్టానుసారంగా ఉద్దండరాయునిపాలెం,వెంకటపాలెం, లింగాయపాలెం, బోరుపాలెం, అబ్బరాజుపాలెం, వడ్డమాను, విట్ యూనివర్శిటీ సమీప గ్రామాల్లో భారీఎత్తున కోతముక్క, కోడిపందేలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం మాద్యాన్ని మాఫీ చేస్తాం, జూదాన్ని అణిచివేస్తాం, అసాంఘిక కార్యకలాపాలను అరికడతామని కట్టుదిట్టమైన చట్టాలు తీసుకురావడమే కాక ప్రత్యేకబృందాలను సైతం తీసుకొచ్చారు. కానీ సీఎం జగన్ నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న తుళ్లూరు మండలంలో పలువురి అండతో పేకాట, లోన బయట,కోతముక్క, కోడిపందేలు జరగు తుండడంతో ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

**అర్జన కోసం అడ్డదారులు:** అక్రమార్జన కోసం అధికారులు అడ్డదారులు తొక్కుతున్నారన్న విమర్శలు వెల్లువత్తుతున్నాయి. గుట్కా, గ్యాంబ్లింగ్, చౌకబియ్యం, ఇసుక అక్రమరవాణా తదితర వాటిని ఆదాయ వనరులుగా మలుచుకున్నారు. పేదల బియ్యాన్నిఅక్రమంగా తరలించే క్రమంలో ఆ బియ్యాన్ని పట్టుకున్న సందర్భంలో లోతైన విచారణ చేయకుండా పట్టుబడిన వారిని అరెస్టు చూపి, ఆ బియ్యాన్ని సంబంధిత అధికారులకు అప్పజెప్పడంతోనే సరిపెట్టుకుంటున్నారు. ఇక్కడే భారీ ఎత్తున కాసులు మారుతున్నాయన్న విమర్శలున్నాయి.

పగలూ,రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా రాజధాని ప్రాంతంలోని పలు గ్రామాల నుంచి అక్రమ ఇసుక రవాణా 24 గంటలు జరుగుతుంది. పట్టపగలు ప్రధాన రహదారులపై భారీ ఎత్తున లారీలు వెళుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.రాత్రుళ్లు రాజధాని గ్రామూల్లో నల్లమట్టి తవ్వకాలు చేస్తూ అక్రమంగా అమ్మేస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా అక్రమ మద్యం రవాణా సాగుతుంది. ఇతర రాష్ట్రాలనుంచి అక్రమంగా దిగుమతి చేసుకున్న మద్యం రాజధాని గ్రామాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ పెద్ద మొత్తంలో సొమ్ముకుంటున్నారు. దీనికి తోడు గ్రామాల్లో బెల్టు షాపులు కూడా అందుబాటులో ఉంటున్నాయి. అక్రమ మద్యం, బెల్టుషాపు నిర్వాహకులు నెలనెలా స్థానిక అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవే కాకుండా గుట్కా, గంజాయి వ్యాపారాలు బహిరంగంగానే జరుగుతున్నాయి.

పక్కా సమాచారం వస్తే దాడులు చేస్తున్న ఎస్ఈబీ స్థానిక యంత్రాంగం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నందువలనో..నెలనెలా వసూళ్లు చేయడం వలనో.అసాంఘిక కార్యాకలాపాలపై ఎస్ఈబీ అధికారులకు పక్కా సమాచారం వెళ్లినప్పుడల్లా వారు ఆకస్మిక దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. స్థానిక పోలీసులకు తెలియకుండా ఎస్ఈబీ అధికారులు వచ్చి పేకాట శిబిరాలు, కోతముక్కలు, అక్రమ ఇసుకరవాణాపై కేసులు నమోదు చేస్తున్నారంటేపరిస్థితి ఎలాఉందో అర్థం చేసుకోవచ్చు. స్థానిక పోలీసులు అరకొర కేసులు నమోదు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలుతీసుకుని.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తారని స్థానికులు ఆశిస్తున్నారు.

**పూర్తి వివరాలు తెలుసుకుని వివరణ తెలియజేస్తా: పోతురాజు, తుళ్లూరు డీఎస్పీ:** రాజధాని పరిధిలో ఇసుక అక్రమ రవాణా, కోతముక్క, కోడిపందేలు తదితర అంశాలపై పూర్తి వివరాలు తెలుసుకుని వివరణ తెలియజేస్తాను. ప్రస్తుతం కార్యాలయంలో అందుబాటులో లేను.



మంగళవారం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ అన్బురాజన్

## పులివెందులలో కాల్పుల కలకలం

### ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

### నిందితుడు వివేకా హత్యకేసులో ప్రధాన ముద్దాయికి దగ్గరి బంధువు

### రూ.70వేల అప్పుకోసం నిండు ప్రాణం బలి



మృతిచెందిన దిలీప్‌కుమార్, కాల్పులు జరిపిన భరత్‌కుమార్ యాదవ్

**పులివెందుల, మార్చి 28, ప్రభాతవార్త :** పులివెందుల పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం తుపాకీ కాల్పుల సంఘటన కలకలంరేపింది. ఈ సంఘటనలో దిలీప్ కుమార్ (26)అనే యువకుడు మృతిచెందగా మహ బూబ్‌బాషా అనే మరో వ్యక్తి తీవ్రగాయాల పాలయ్యాడు.ఈ సంఘటన కేవలం రూ.70వేలఅప్పుకోసం నిండుప్రాణంబలైపోయింది. వివరాల్లోకి వెళ్తే పులివెందుల పట్టణంలో నివసిస్తున్న భర ≫2

### వైద్యం వికటించి

## ఒకరు మృత్యువాత

### నెల్లూరు జిల్లాలో దారుణం

**సైదాపురం(నెల్లూరు), మార్చి 28 ప్రభాతవార్త:** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సైదా పురంలో ఆర్ఎంపి వైద్యుడు ఇచ్చిన ఇంజక్షన్ వికటించి ఓ వ్యక్తి మృతి చెందాడు.పోలీసుల కథనం మేరకు మండల పరిధిలోని లింగసముద్రం గ్రామ అరుంధతీయవాడకు చెందిన తాడి శ్రీనివాసులు(56) కాలుకు పాతగాయం ఉండటంతో చికిత్స కోసం సైదాపురంలోని ప్రజావైద్యశాల నిర్వాహకుడు ఆర్ఎంపి ప్రసాద్‌ను ఆశ్రయించాడు.అయితే ఇంజక్షన్ అంటే భయం ఉందని గాయం తగ్గేందుకు మందులు రాసివ్వాలని అడిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే గాయం మానాలంటే ఇంజక్షన్ తప్పదని ≫2

### గ్రూప్-1

## మెయిన్స్ పరీక్ష వాయిదా

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీగ్రూప్-1మెయిన్స్‌పరీక్ష వాయిదా పడింది. ఏప్రిల్23 నుంచి 29వ వరకు జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్‌ను జూన్ మొదటివారానికి ఏపీపీఎస్సీ వాయిదా వేసింది. జూన్ 3 నుంచి 9 వరకు ఈ పరీక్షలు జరుగుతాయని వెల్లడించింది.2022 సివిల్స్ ఫేజ్-3 ఇంటర్వ్యూలు ఏప్రిల్ 24 నుంచి మే 18 వరకు ప్రకటించడంత గ్రూప్-1 మెయిన్ వాయిదా వేయాల్సి వచ్చిందని ఏపీపీఎస్సీ తెలి పింది.ఈ ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను యూపీఎస్సీ విడుదల చేసినట్లు ≫2



మంగళవారం విశాఖలో జరిగిన జి-20 వర్కింగ్ గ్రూప్ సమావేశంలో పాల్గొన్న సిఎం జగన్

## విశాఖలో జి-20 వర్కింగ్ గ్రూప్ భేటీలు

### 57మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరు

**విశాఖపట్నం, మార్చి 28,ప్రభాతవార్త :** జి20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్‌గ్రూప్‌మీటింగ్ విశాఖ నగరంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి 14 సభ్యదేశాలు, 8 అతిధిదేశాలు, 10 అంతర్జాతీయ సంస్థల నుండి 57 మంది ప్రతినిధులు హాజరయ్యారు. జి20ఐడబ్ల్యుజి సమావేశాలు భారత జి20 ప్రెసిడెన్సీలో 2023 ఇన్‌ఫ్రాస్టక్చర్ ఎజెండాపై చర్చలను మరింత ముందుకు తీసుకెళ్ళే లక్ష్యంతో ఉన్నాయి. ఐడబ్ల్యుజి సమావేశం యొక్క మొదటిరోజున 2023 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎజెండాలో వివరించిన ఇతరప్రాధాన్యతలతో పాటు, రేపటి ఆర్థిక నగరాలు,కలుపుకొని, స్థితిస్థాపకంగా, స్థిరమైన అనేప్రధాన ప్రాధాన్యతమై చర్చలు జరిగాయి. ఫైనాన్సింగ్ సిఈస్‌ఆఫ్ రేపటి కలుపుకొని, స్థితిస్థాపకంగా, స్థిరమైన యొక్కప్రధానమైన నగరాలను ఆర్థిక వృద్ధికి ఆర్థిక కేంద్రాలుగా చేయడం,పట్టణ మౌలిక సదుపాయాలకు ఆర్థికసహాయం చేయడం, భవిష్యత్‌సిద్ధమైన పట్టణ మౌలిక సదుపాయాలను నిర్మించడం మొదలైన వివిధ అంశాలను చర్చించింది భవిష్యత్ నగరాలను రూపొందించడానికి మౌలిక సదుపాయాల పెట్టుబడి (క్యూఐఐ) సూచికల సంభావ్య అప్లికేషన్ గురించి చర్చించడం వంటి ఇతర ముఖ్యమైన అంశాలను కూడా సమావేశంలో చర్చించారు. మైలిక సదుపాయాల ప్రాజెక్టుల అంతటా. మరోవైపు, మౌలిక సదుపాయాల వర్గీకరణలను చర్చించడానికి అంతర్జాతీయ సంస్థల రౌండ్‌టేబుల్‌తో సమావేశం కూడా జరిగింది. 13 మంది అంతర్జాతీయ నిపుణులు మెరుగైన డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో మౌలిక సదుపాయాల వర్గీకరణలను చర్చించడానికి ఇది ఉపకరిస్తుంది. కీలక అంతర్జాతీయ సంస్థల నుండి నిపుణుల భాగస్వామ్యానికి సాక్షిగా నిలిచింది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్టాటస్టిక్స అండ్ జియోగ్రఫీ, మెక్సికో, ఆఫీస్ ఫర్ అణస్త్రనల్ స్టాటస్టిక్స్, యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధులు జాతీయ మౌలిక సదు పాయాల వ్యయాన్ని మెరుగుపరచడంపై కేస్ స్టడీస్‌ను సమర్పించారు.సాయంత్రం, ఆంధ్రప్రదేశ్ ≫2

## 40మంది వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు టిడిపిలోకి?

### టచ్‌లో ఉన్నారంటున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

### హైదరాబాద్‌లో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశం

### ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా 100 సభలు

### తెలంగాణలో 119 స్థానాల్లో పోటీ: కాసాని

### మే 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరంలో మహానాడు



మంగళవారం చంద్రబాబు అధ్యక్షతన హైదరాబాద్‌లో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశ దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి28:** ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా వైస్సార్సీపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్లు వచ్చిన ఆరోపణలను టిడిపి పోలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన పార్టీ పోలిట్ బ్యూరో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల అధ్యక్షులు, పోలిట్‌బ్యూరో సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 32 మంది సభ్యులు పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 17 అంశాలపై సమావేశంలో దాదాపు రెండు గంటలపాటు చర్చించి పలు తీర్మానాలు చేశారు. మూడు ప్రధాన కమిటీలను సైతం ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. పోలిట్‌బ్యూరో తీసుకున్న నిర్ణయాలను టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు మీడియాకు వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగనే మర్చిపోయి టిడిపికి ఓటేశారేమో ఎవరికి తెలుసు? అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీక్రెట్ ఓటింగ్ జరుగుతుందని,మరి సీక్రెట్ ఓటింగ్ వివరాలు ఎలా ఎల్లడయ్యాయో సజ్జల చెప్పాలని అన్నారు. వైసీపీ పిచ్చి ప్రేలాపనలు ఆపాలని హితవు పలికారు. టిడిపి నుంచి గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలను ఎంతకు కొన్నారో జగనే చెప్పాలని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు తమను సంప్రదించలేదని అన్నారు. కాగా, 40 మంది వెస్సార్సీపీ ఎమ్మెల్యేలు టిడిపితో టచ్‌లో ఉన్నారని, వారు టిడిపిలోకి వస్తామని కోరుతున్నారని ఆయన వెల్లడించారు. అన్ని అంశాలు సరి చూసుకున్న తర్వాతే ఎవరిని చేర్చుకోవాలో ఎవరిని చేర్చుకోకూడదో నిర్ణయించుకుంటామని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టో రూపకల్పనపై తెలుగుదేశం పార్టీ కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేయాలని పొలిట్‌బ్యూరో సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. లో మేనిఫెస్టో రూపకల్పనపై పార్టీ నేతలతో చంద్రబాబు చర్చించారు. ప్రతి పేదవాడి జీవితం మారేలా మేనిఫెస్టో రూపొందించాలని పార్టీ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమానికి నాంది పలికింది తెలుగుదేశం పార్టీయేనని,పేదలకు ఇప్పుడు అందుతున్న దాని కంటే రెట్టింపు సంక్షేమం అందించేలా మేనిఫెస్టో ఉండాలని సూచనలు చేశారు. ఈసారి ఎన్నికల మేనిఫెస్టో భిన్నంగా రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. ఆర్థిక తారతమ్యం లేకుండా ఆదాయాన్ని అందరికీ పంచే విధంగా మేనిఫెస్టో రూపకల్పన చేయాలని టిడిపి అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ≫2



మంగళవారం విశాఖలో జరిగిన జి-20 వర్కింగ్ గ్రూప్ సమావేశానికి హాజరవుతున్న సిఎం జగన్

## విశాఖలో జి-20 వర్కింగ్ గ్రూప్ భేటీలు

>> యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ఆస్వాదించడానికి, స్థానిక వంటకాలను ఆస్వాదించడానికి ఇక అవకాశాన్ని అందించడానికి రాత్రి భోజ్‌ఫర్ సవాదవాద్ (విందుపై సంభాషన) కోసం కూడా ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వబడింది. మొత్తం మీద ప్రతినిధులు ఉత్పాదక సమావేశాలనుకల్గి ఉన్నారు. విశాఖపట ్నం అందించే సాంస్కృతిక అనుభవాలను ఆస్వాదించారు. రెండోరోజు ప్రెసిడెన్సీ బీచ్‌ఫ్రంట్‌లో త్రపినిధులకోసం ఆరోగ్య తిరోగమనం, కూడా ప్లాన్‌చేసింది. తిరోగమన సమయంలో, ప్రతినిధులకు యోగా, ధ్యానం, సాత్తిక ఆహారాన్ని పరిచయం చేస్తారు. ఆ తర్వాత, ఐడబ్ల్యుజి మిగిలిన ఎజెండాను చర్చిస్తూనే ఉంటుంది.

## అమరావతిపై విచారణ జులై 11కు వాయిదా

>> న్యాయవ్యవస్థ చొరబ డటం రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు విరుద్ధమని వాదించింది. తమ రాజధానిని రాష్ట్రాలే నిర్ణయించుకోవడం సమాఖ్య వ్యవస్థకు నిదర్శనమని తెలిపింది,

తమ రాజధానిని రాష్ట్రాలే నిర్ణయించకోవడం సమాఖ్య వ్యవస్థకు నిదర్శనం అని ఏపీ ప్రభుత్వ దేశ సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. ఈ కేసును త్వరగా విచారించాలని ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును అభ్యర్థ ించింది. అయితే సుప్రీం కోర్టు విచారణను నేడు జూలై11కు వాయిదా వేసింది. పిటిషన్ దాఖలు చేసిన వారిలో కొంత మంది రైతులు చనిపోయారని వారి తరపున ప్రతివాదులుగా ఉండేందుకు అనుమతినివ్వాలని న్యాయవాదులు కోరగా అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అంగీకరించింది. వారికి నోటీసులు పంపాలని ప్రభుత్వం తరపు న్యాయవాదులను ఆదేశించింది.

## వైద్యం వికటించి ఒకరు మృత్యువాత

>> ఆర్ఎంపి ప్రసాద్ ఇంక్షన్ చేయడంతో తాడి శ్రీనివాసులు అప స్మారకస్థితి వెళ్లాడు. నోట్లో నురుగవచ్చి మృత్యువాతకు గురయ్యాడు. శ్రీనివాసులు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు ఆర్ఎంపి ప్రసాద్‌ను నిలదీయడంతో సైదాపురంలో ఘర్ ్షణ వాతావరణం నెలకొంది.

మృతుని కుటుంబ సభ్యులు ఆందోళన చేయడంతో సైదాపురం ఎస్ఐ నాగబాబు సంఘటన స్థలికి చేరుకుని పోలీసుసిబ్బంది సహాకారంతో ఆర్ఎంపి ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు. మృతదేహాన్ని శవపంచనామ నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసును దర్యాప్తు సాగుతుందన్నారు.

## 40మంది వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు టిడిపిలోకి?

>> దీని కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా 100 సభలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మే 28లోపు రెండు నెలల్లోలోపు రెండు రాష్ట్రాలు కలిపి 42 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 42 సభలు, మిగతా సభలు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విదేశాల్లోనూ ఎన్టీఆర్ శతజయింతి వేడుకల సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభల్లో 41 ఏళ్లుగా టిడిపి సాధించిన విజయాలను, పరిపాలనా తీరులను, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన సందర్భాన్ని ఈ సభల్లో తెలియజేస్తామని పేర్కొన్నారు. కొత్త తరానికి తెలుగుదేశం ఆవశ్యకతను తెలుపుతామని పేర్కొన్నారు. ఈసారి మహానాడు రెండు రోజుల పాటు నిర్వహించనున్నామని, మే 27,28 తేదీల్లో రాజమహేంద్రవరం వేదికగా మహానాడు ఘనంగా నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించిందని అచ్చెనాయుడు తెలిపారు. మహానాడు కోసం మరో కమిటీని ఏర్పాటు చేశామన్నారు.

**5వేల రూపాయాలతో శాశ్వత సభ్యత్వం:** ఆంధ్రప్రదేశ్‌లో బాదుడే బాదుడు కార్యక్రమానికి కొనసాగింపుగా... ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యాక్రమాన్ని ఏప్రిల్ ఆఖరి వరకూ నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నారా లోకేశ్ ఆధ్వర్యంలో యువగళం కార్యక్రమం విజయంవంతంగా సాగుతోందని, ఏపీలో తెచ్చిన జీవో నెంబర్ 1పై పోరాటం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని పోలిట్‌బ్యూరో భావించింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సంసిద్ధంగా ఉండాలని పార్టీ కేడర్, లీడర్‌లకు దిశానిర్దేశం చేసింది. తెలంగాణలో పార్టీ ఆవిర్భావ సభ నిర్వహణ సహా... అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు అండగా ఉండాలని పోలిట్‌బ్యూరో సమావేశంలో చర్చించినట్లు పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం వేగవంతం చేయాలని అంశంపై చర్చించినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, జీవతకాల(లైఫ్‌టైమ్) మెంబర్‌షిప్‌ను చేర్చాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు రూ.5వేల రుసుముగా పోలిట్‌బ్యూరో నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీ చేస్తామని, ఎవరితోనూ పొత్తు ఆలోచన లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి రెండు రాష్ట్రాల ప్రజల సమస్యలు, విభజన హామీలు నిలబెట్టుకునే అంశాలకు సంబంధించి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. నేతల నుంచి కార్యకర్త వరకు ఇక క్షేత్రస్థాయిలో పనిచేసే విధంగా పోలిట్‌బ్యూరో కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని తెలిపారు.

## ఆకాశంలో అద్భుతం

>>సులువుగా వీక్షించవచ్చని చెపుతున్నారు. ఆకాశంలో పశ్చిమంవైపు చూస్తే ఇవి కనిపిస్తాయని, చంద్రడితోపాటు శుక్రగ్రహం ఎక్కువ ప్రకాశవంతంగా కనిపిస్తుందని, అంగారక గ్రహం చంద్రుడికి చేరువగా ఉంటుందని, భూమినుంచి దూరంగా ఉండటం వాటిప్రస్తుత కక్షను బట్టి అంగారకుడు గురుగ్రహాలు కాస్త మసక చీకటిలో ఉన్నట్లు కనిపించినట్లు గ్రహపరిశోధకులు చెపుతున్నారు. గురు, శుక్ర, అంగారకగ్రహాలు ప్రకాశిస్తాయని అందువల్ల వాటిని సాధారణ కంటితోనే చూడవచ్చని వరుణగ్రహం భూమినుంచి 3.05 వందలకోట్ల కిలోమీటర్లదూరంలో ఉంటుందని, ఆ గ్రహాన్ని గుర్తించడానికి టెలిస్కోపులు అవసరమనం ఖగోళ నిపుణులు చెపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పలుదేశాల్లో ఈగ్రహాలను వీక్షించినట్లు కూడా భారత ఖగోళ శాస్త్రజ్ఞులు చెపుతున్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వాయిదా

>> ఏపీపీఎస్సీ వివరించింది. యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూలకు ఏపీ నుంచి దాదాపు 25 మంది గ్రూప్-1 అభ్యర్థులు హాజరవుతున్నారు. దీంతో ఈ ఇంటర్వ్యూల కారణంగా గ్రూప్-1 మెయిన్స్‌ని జూన్‌లో నిర్వహించాలని ఏపీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. సివిల్స్ ఇంటర్వ్యూలకి ఎంపికైన అభ్యర్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకున మెయిన్స్‌ను వాయిదా వేసినట్లు ఏపీపీఎస్సీ సభ్యులు సలాం బాబు తెలిపారు, యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులకు ఈ వాయిదా వెసులుబాటును కలి ్పస్తోందన్నారు. మెయిన్స్‌కు హాజరయ్యే అభ్యర్థులకు గ్రూప్-1 మెయిన్స్‌కు మరింతగా సంసిద్ధమయ్యేందుకు అవకాశం చిక్కుతుందన్నారు.



మంగళవారం పార్లమెంటులో నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ ఎంపీలు కేశరావు, సంతోష్ తదితరులు

## పాన్-ఆధార్ గడువు 3 నెలలు పొడిగింపు

**న్యూఢిల్లీ, మార్చి 28:** పాన్-ఆధార్ అనుసంధానికి గడువును కేంద్రం పొడిగించింది. మార్చి 31తో గడువు ముగియాల్సి ఉండగా, మరో మూడు నెలలు పెంచుతూ జూన్ 30 వరకు అనుసంధానికి అవకాశం ఇచ్చింది. పన్ను చెల్లింపుదారులకు మరింత సమయం ఇచ్చే ఉద్దేశంతో గడువు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తెలియచేసింది. నిర్దేశిత గడువులోగా పాన్-ఆధార్ అనుసంధానం పూర్తి చేయకుంటే జులై 1 నుంచి పాన్ నిరుపయోగంగా మారనుంది. పాన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తీ ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం ఆధార్‌తో అనుసంధానం చేయాలి. ఇప్పటికే దీనికి సంబంధించిన గడువు ముగిసింది. రూ.1000 అపరాధ రుసుముతో మార్చి 31లోపు అనుసంధానానికి చివరి అవకాశం ఇచ్చింది. తాజాగా ఆ గడువును మరో మూడు నెలలు పొడిగించింది. చెల్లుబాటులో లేని పాన్‌తో బ్యాంకు ఖాతా, డీమ్యాట్ ఖాతాల్లాంటివి తెరవలేదు. మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసేందుకూ నిబంధనలు అడ్డువస్తాయి. ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం చట్టపరమైన చర్యలు బాధులు అవుతారు. ఇప్పటికే 51 కోట్ల పాన్‌లు ఆధార్‌తో అనుసంధానం అయ్యాయని సిబిడిటి పేర్కొంది.

## అమలాపురం ఘటనలో కేసుల ఉపసంహారణకు ఎపి ప్రభుత్వం నిర్ణయం

తాడేపల్లి, మార్చి 28: అమలాపురం ఘటనలతో ఏర్పడ్డ సామాజిక విభేదాల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆయా సామాజిక వర్గాల మధ్య శాంతి నెలకొలిపే దిశగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అమలాపురం ఘటనలో నమోదైన కేసులను ఉపసంహారించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మంగళవారం సిఎం క్యాంపు కార్యాలయంలో కోనసీమ నేతలు, సామాజిక వర్గాల నాయకులతో జగన్ సమావేశం నిర్వహించారు. సిఎం జగన్ నిర్ణయంపై కోనసీమ నేతలు హర్షం ప్రకటించారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



## నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

>> సరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధి కారులు తెలిపారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు. సింగపూర్ పాలిటెక్నిక్, జీఐజెడ్, వాన్ హల్ లారెన్‌స్టెన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్, డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు. మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు. మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు. ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ, టీసీఎస్, ఐబీఎం, బియోకాన్, టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు. వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం, వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఆర్థికశాఖ అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులు సత్వరం జరిపించాలన్నారు. హైఎండ్ స్కిల్స్‌తో పాటు ప్రతి కాలేజీలో కుడా ఏసీలు, ప్లంబింగ్, భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. తద్వారా భారీగా ఉద్యోగవకాశాలు వస్తున్నాయన్నారు. ఆ ప్రక్రియను కొనసాగిస్తునే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామనా న్నరు. భవనాల నిర్మాణం అత్యంత నాణ్యంగా ఉండాలన్నారు. ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఉండే విధంగా రాష్ట్రంలో 25 కళాశాలల నిర్మాణం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కళాశాలకు తోడుగా మరో అయిదింటిని కలిపి మొత్తం 30 నైపుణ్యాభివృద్ధి కళాశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. నైపుణ్యాభివృద్ధి కళాశాలల ఏర్పాటు, వాటిని నిర్మాణానికి అవసరమైన స్థలసేకరణ తదితరంశాల ప్రగతిపెముఖ్యమంత్రి జగన్ సంబంధింత అధికార యంత్రాంగం నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలకు స్థానికులకే ఇచ్చేలా చట్టం తీసుకుని వచ్చామన్నారు.. ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం., వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను, పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు. రాష్ట్రంలో క్రమంగా నిరుద్యోగ సమస్యను పూర్తి స్థాయిలో నియంత్రిస్తామన్నారు.

## పులివెందులలో కాల్పుల కలకలం

>> త్‌కుమార్ యాదవ్ ఒక దినపత్రిక నందు పాత్రికేయునిగా పనిచేస్తున్నాడు. పట్టణంలోని నగరిగుట్టలో నివసిస్తున్న దిలీప్ కుమార్‌తో చాలా రోజులుగా స్నేహబంధం ఉంది. అయితే భరత్‌కుమార్‌కు దిలీప్ రూ.70వేలు అప్పు ఉన్నాడు. ఏడాదిగా ఆర్థిక లావాదేవీల విషయంలో పలుమార్లు గొడవపడినట్లు సమా చారం. మంగళవారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో అప్పు విషయమై దిలీప్‌కుమార్‌ను భరత్‌కుమార్ యాదవ్ అడగగా ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇదే సమయంలో దిలీప్ కుమార్‌తో పాటు పక్కనే ఉన్న అతని మేనమామ మహబూబ్‌బాషా ఘర్షణను సద్దుమనిచి పంపాడు. ఇదే ఘర్షణ పడిన ప్రదేశంలో నుండి భరత్‌కుమార్ యాదవ్ ఇంటికి వెళ్లి తన వెంట లైసెన్సు తుపాకీని తీసుకువచ్చి అక్కడే ఉన్న దిలీప్‌కుమార్‌పై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో దిలీప్‌కుమార్ ఉదర భాగంలో బులెట్ పోవడంతో అక్కడికక్కడే కిందపడ్డాడు.



గాయపడ్డ మహబూబ్ బాషా

అడ్డుకోబోయిన మహబూబ్‌బాష మీద కూడా కాల్పులు జరపడంతో అతనికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. భరత్ అక్కడే మూడుసార్లు కాల్పులు జరపడంతో చుట్టుపక్కల ఉన్న వాళ్లు కూడా భయభ్రాంతులకు లోనై పక్కకు తరలివెళ్లారు. సంఘటనా స్థలం నుండి భరత్‌కుమార్ యాదవ్ తాను కాల్చిన బుల్లెట్ కప్స్ కూడా తీసుకుని సంఘటనా స్థలం నుండి వెళ్లిపోయి పోలీసుస్టేషన్‌లో లొంగిపోయాడు. సంఘటనా స్థలంలో గాయాలతో పడిపోయిన దిలీప్‌కుమార్‌ను మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలిస్తుండగా వేంపల్లె సమీపంలో మృతిచెందాడు. దీంతో మృతదేహాన్ని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలపాలైన మరో వ్యక్తి మహబూబ్‌బాషా చేతికి బుల్లెట్ తగలడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ సంఘటన జరిగిన విషయం తెలుసుకున్న జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ అన్బురాజన్ సంఘటనా స్థలానికి వచ్చి ఆరా తీశారు. అనంతరం క్లూస్ టీం వచ్చి పరిసరాలన్నింటినీ పరిశీలించారు. రెండేళ్ల కిందట దిలీప్ కుమార్‌కు భాను అనే యువతితో వివాహమైంది. మూడు నెలల క్రితం వీరికి పాప కూడా పుట్టింది. దిలీప్ మృతితో ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. నాకు, నా పాపకు దిక్కెవరంటూ దిలీప్‌కుమార్ భార్య రోధించిన తీరు అందరినీ కలచివేసింది. **ఆర్థిక లావాదేవీలే ఘర్షణకు కారణం:** దిలీప్‌కుమార్‌ను భరత్‌కుమార్ యాదవ్ ఆర్థిక లావాదేవీల కారణంతో తుపాకీతో కాల్చినట్లు ప్రాథమిక సమాచారం అందిందని, గతంలో భరత్‌కుమార్ యాదవ్ తనకు ప్రాణహాని ఉందని ప్రెస్‌మీట్ ఇవ్వడం, అలాగే వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐకి లేఖ రాయడం వలన లైసెన్సు తుపాకీ ఇవ్వడం జరిగిందని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

**గతంలో కూడా తుపాకీతో బెదిరించిన వైనం:** భరత్‌కుమార్ యాదవ్ గతంలో కూడా తుపాకీతో పలువురిని బెదిరించినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. గత రెండు వారాల క్రితం ఆర్.తుమ్మలపల్లె గ్రామానికి చెందిన వారితో పట్టణంలోని నూతన బస్టాండు ఎదురుగా ఉన్న స్థల వివాదంలో ఘర్షణ పడినప్పుడు వారిని కూడా తుపాకీతో కాలుస్తానంటూ భరత్‌కుమార్ యాదవ్ బెదిరించినట్లు సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో లైసెన్సు తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకోకుండా వదిలేశారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పోలీసు అధికారులు స్వాధీనం చేసుకుని ఉంటే నేడు నిండు ప్రాణం బలి అయి ఉండేది కాదని ఇది కేవలం పోలీసుల నిర్లక్ష్యమేనన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

**ఆవేదన వ్యక్తం చేసిన దిలీప్ భార్య:** భరత్‌కుమార్ యాదవ్ జరిపిన కాల్పుల్లో మృతిచెందిన దిలీప్ భార్య భాను వేంపల్లెలో విలేకర్ల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

### వారం - వర్జ్యం

29-3-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
అష్టమి రా.09-52; ఆరుద్ర రా.08-59
వర్జ్యం లేదు
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

### వార్తాఫలం

**మేషం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. వ్యాపారులకు లాభం.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** సంతోషంగా గడుస్తుంది. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకం.

**తుల:** రుణాలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పనులు పూర్తవుతాయి.

**ధనస్సు:** బంధువులను కలుసుకుంటారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగులు సంయమనం పాటించడం అవసరం.

**కుంభం:** సామాన్య ధన లాభం. ఊహించని వార్తలు వింటారు.

**మీనం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. విద్యార్థులకు విజయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 944141
2nd Prize Rs.7000/- 90225
3rd Prize Rs.3500/-
09040 18385 28888 35169 37232
39250 49585 50350 82492 92343
4th Prize Rs.200/-
0328 1468 2583 2915 2938 3862 4200
6901 7525 9499
5th Prize Rs.100/-
1172 2179 2280 2803 5040 5270 5994
7318 7798 9791
6th Prize Rs.50/-
0079 1272 3090 4538 5661 6864 9101
0138 1669 3091 4591 5677 7054 9383
0169 1710 3143 4796 5687 7063 9405
0188 1711 3197 4901 5823 7124 9534
0212 1808 3251 4909 5846 7540 9551
0214 2026 3387 4981 5954 7617 9558
0393 2184 3580 5018 6090 7728 9686
0628 2336 3604 5174 6160 7748 9740
0674 2382 3783 5271 6282 7788 9804
0816 2397 3793 5350 6301 7818 9920
0893 2461 3934 5381 6460 7904
0990 2472 4218 5480 6506 8487
1157 2523 4335 5493 6543 8777
1166 2641 4470 5553 6584 8950
1167 2872 4485 5577 6721 9013

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 736238
2nd Prize Rs.7000/- 21210
3rd Prize Rs.3500/-
05993 14539 32404 52450 56145
64131 72462 83615 86957 97065
4th Prize Rs.200/-
0539 0641 0762 1497 2662 3727 3838
6056 7330 9650
5th Prize Rs.100/-
0288 1470 1819 2239 2687 3314 4028
5682 6876 9313
6th Prize Rs.50/-
0155 1868 2852 4081 5690 7714 9015
0234 1998 2878 4106 5756 7788 9209
0274 2008 2895 4216 5919 7982 9216
0478 2036 2901 4511 5997 8021 9341
0510 2139 3013 4562 6015 8030 9553
0565 2162 3049 4668 6062 8075 9554
0569 2231 3188 4993 6123 8300 9774
0609 2348 3451 5175 6269 8336 9853
1124 2421 3596 5180 6545 8369 9926
1194 2590 3603 5372 6753 8577 9938
1355 2634 3748 5397 7017 8603
1369 2665 3760 5496 7075 8723
1383 2753 3849 5547 7113 8745
1675 2811 3886 5578 7270 8905
1863 2848 4076 5597 7708 8918

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 582483
2nd Prize Rs.7000/- 28792
3rd Prize Rs.3500/-
00394 03896 09571 15449 24757
25123 40279 48576 48662 92399
4th Prize Rs.200/-
0289 1605 1750 2974 5478 7371 7490
7627 8073 8201
5th Prize Rs.100/-
0630 1651 3568 3609 5327 8045 8616
9415 9454 9807
6th Prize Rs.50/-
0163 1113 3054 5060 6135 7203 8941
0180 1141 3278 5071 6167 7209 9204
0215 1163 3471 5111 6183 7289 9348
0230 1278 3477 5263 6224 7302 9368
0423 1291 3576 5352 6284 7368 9404
0482 1610 3637 5419 6390 7794 9442
0507 1724 3734 5554 6427 7875 9494
0616 1997 3750 5598 6533 7896 9670
0658 2028 3865 5628 6536 8207 9697
0673 2110 4659 5675 6547 8219 9889
0800 2227 4679 5743 6754 8240
0812 2551 4867 5893 6793 8376
0829 2609 4955 5924 6824 8753
0837 2891 5009 5948 6874 8799
1003 2994 5023 6057 7171 8902

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 487329
2nd Prize Rs.7000/- 70164
3rd Prize Rs.3500/-
02387 11765 26461 37490 40571
65116 65879 69954 82759 94895
4th Prize Rs.200/-
0129 2789 3808 4621 4772 5766 6348
7558 9257 9829
5th Prize Rs.100/-
0820 1184 1320 2345 2919 3955 4305
4884 5799 7391
6th Prize Rs.50/-
0059 2139 3704 5427 6693 7489 8971
0218 2262 3830 5527 6742 7539 9061
0295 2304 4147 5542 6759 7557 9062
0316 2738 4236 5671 6820 7882 9356
0333 2756 4372 5684 6921 7942 9404
0604 3112 4460 5823 6925 7947 9623
0615 3242 4495 5903 6942 8007 9681
0998 3286 4550 6109 7007 8133 9770
1080 3299 4673 6111 7054 8210 9771
1113 3371 4847 6334 7069 8502 9775
1317 3452 4858 6391 7126 8652
1360 3485 4897 6395 7136 8849
1499 3542 5240 6492 7139 8863
1757 3587 5274 6582 7150 8885
2098 3697 5331 6620 7337 8960

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 641397
2nd Prize Rs.7000/- 87929
3rd Prize Rs.3500/-
12530 20300 25972 31952 36784
84381 86170 89157 94224 97796
4th Prize Rs.200/-
0074 0337 0475 3338 4032 5355 6958
7327 9658 9879
5th Prize Rs.100/-
0387 1179 1487 1728 4979 6893 7285
7925 7945 9173
6th Prize Rs.50/-
0080 1441 2208 3903 5474 7494 8703
0191 1522 2781 4023 5681 7564 8927
0212 1523 2878 4050 5999 7582 8960
0265 1541 2892 4149 6107 7631 8983
0283 1641 2944 4304 6243 7635 9135
0293 1680 2979 4561 6343 7728 9159
0336 1740 3139 4682 6857 7852 9183
0502 1744 3356 4786 6944 7933 9276
0624 1817 3601 4797 6954 7977 9631
0630 1851 3675 4884 6983 8258 9766
0821 1878 3683 4918 7107 8342
0844 2011 3736 4923 7279 8404
1323 2184 3755 5136 7299 8538
1334 2190 3871 5173 7343 8620
1346 2194 3879 5273 7367 8689

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 865452
2nd Prize Rs.7000/- 92003
3rd Prize Rs.3500/-
03545 15086 15551 36647 38480
44215 78379 99380 99838 99998
4th Prize Rs.200/-
1312 2725 2965 3422 4219 4340 5456
6781 8052 9731
5th Prize Rs.100/-
0586 2662 3565 3934 4759 6089 6242
6258 6510 9288
6th Prize Rs.50/-
0046 1233 3096 5614 6972 8025 9162
0061 1321 3216 5704 7131 8095 9293
0149 1362 3275 5725 7170 8104 9495
0217 1491 3296 5755 7173 8116 9511
0263 1772 3311 5826 7422 8141 9699
0419 1789 3532 5838 7521 8276 9727
0513 2148 3717 5863 7659 8394 9813
0595 2162 3998 5880 7734 8512 9870
0637 2278 4007 6440 7759 8763 9884
0800 2289 4153 6467 7763 8797 9916
0809 2441 4377 6766 7791 8892
0889 2473 5018 6806 7844 8909
0938 2673 5060 6826 7986 8933
1119 2702 5121 6834 8012 9155
1132 2956 5575 6862 8022 9161

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 326371
2nd Prize Rs.7000/- 53226
3rd Prize Rs.3500/-
13051 32486 35358 38033 39668
40435 49279 63348 68579 98670
4th Prize Rs.200/-
0424 1985 2623 3268 4365 4540 6090
7052 7600 8111
5th Prize Rs.100/-
0406 1275 1461 2394 2731 5113 5473
7592 9261 9283
6th Prize Rs.50/-
0135 1331 2782 4310 5340 6957 8442
0144 1543 3331 4366 5549 7040 8516
0225 1609 3435 4441 5691 7205 8596
0230 1656 3542 4480 5782 7339 8608
0235 1975 3568 4490 5854 7387 8849
0305 2137 3711 4498 5884 7455 9057
0395 2139 3871 4720 6143 7499 9610
0600 2216 3922 4796 6187 7570 9674
0692 2246 4055 4797 6590 7613 9795
0796 2315 4084 4801 6611 8147 9978
0809 2332 4178 4877 6702 8267
0881 2361 4258 4993 6715 8283
0919 2488 4288 5033 6766 8299
1126 2495 4289 5283 6810 8372
1196 2697 4298 5330 6944 8392

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 193458
2nd Prize Rs.7000/- 80072
3rd Prize Rs.3500/-
01626 16100 32864 42082 50552
52257 63698 66887 68392 73278
4th Prize Rs.200/-
0593 2255 3396 3582 4480 4570 4748
6366 6823 7711
5th Prize Rs.100/-
0333 2332 3258 3969 5501 5561 6378
6985 8166 9699
6th Prize Rs.50/-
0045 1953 3541 4505 5976 7490 8888
0080 2058 3583 4676 6013 7655 8916
0089 2070 3591 4694 6451 7670 9248
0269 2186 3603 4770 6470 7778 9344
0432 2427 3620 5449 6494 7827 9403
0830 2455 3727 5494 6584 7842 9416
0939 2926 3806 5581 6608 7886 9492
0974 3024 3817 5622 6636 8278 9858
1412 3106 3882 5710 6638 8318 9896
1723 3121 3974 5757 6689 8402 9999
1787 3138 4024 5795 6756 8489
1808 3190 4177 5837 6774 8581
1827 3194 4371 5896 6950 8691
1914 3351 4466 5910 7191 8817
1934 3459 4481 5975 7205 8849

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 965652
2nd Prize Rs.7000/- 67934
3rd Prize Rs.3500/-
07818 08612 10124 25606 38762
50583 60529 70378 71986 75065
4th Prize Rs.200/-
0688 0924 1785 1933 2322 4183 5350
5784 8410 8819
5th Prize Rs.100/-
1074 4010 5108 5437 5943 6340 6427
6835 7641 8550
6th Prize Rs.50/-
0169 1316 3322 4468 6355 7693 8850
0242 1383 3344 4494 6425 7816 8993
0245 1503 3524 4557 6437 8008 9163
0334 1533 3580 4581 6502 8015 9444
0372 1708 3682 4703 6818 8025 9477
0442 1983 3704 4894 6829 8032 9600
0574 2100 3840 5021 6845 8108 9605
0628 2195 3946 5376 6870 8143 9618
0648 2337 3998 5411 7027 8166 9825
0704 2439 4160 5416 7039 8374 9938
0908 2648 4169 5441 7282 8378
0926 2823 4198 5663 7309 8420
1098 2953 4227 5742 7357 8459
1146 3050 4247 6112 7570 8506
1307 3224 4401 6150 7665 8679

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 763424
2nd Prize Rs.7000/- 52996
3rd Prize Rs.3500/-
04003 15283 26899 41715 45478
49108 57656 63616 66300 83468
4th Prize Rs.200/-
0108 0885 1417 2054 2375 2439 4246
5210 8399 9524
5th Prize Rs.100/-
1585 2665 2741 4174 4811 5148 5867
8219 8589 9209
6th Prize Rs.50/-
0301 2158 3849 4872 6523 7878 9142
0310 2292 3867 4897 6628 8108 9208
0329 2315 3900 5130 6685 8129 9267
0356 2382 3909 5267 6942 8135 9292
0424 2400 3981 5271 6982 8152 9332
0450 2726 3982 5342 7062 8217 9450
0723 2795 4055 5388 7240 8230 9564
0808 2921 4120 5521 7478 8394 9600
1033 3098 4124 5650 7529 8419 9659
1130 3267 4135 5690 7578 8479 9692
1369 3429 4297 5803 7589 8553
1599 3530 4342 6290 7613 8677
1616 3577 4347 6314 7764 8941
1808 3789 4550 6371 7815 8980
2107 3840 4551 6452 7843 9129

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/03/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 638327
2nd Prize Rs.7000/- 49675
3rd Prize Rs.3500/-
19476 24578 45678 46882 52835
63424 78052 78561 86760 93463
4th Prize Rs.200/-
2798 2962 3401 4976 4986 7225 7732
7810 7943 8190
5th Prize Rs.100/-
0356 0710 2183 2185 2849 3367 4151
6583 8583 8587
6th Prize Rs.50/-
0234 1322 2992 4464 5794 7615 9254
0355 1546 3064 4726 5813 7688 9284
0424 1561 3071 4753 6002 7738 9356
0460 1612 3154 4759 6050 7827 9400
0462 1909 3191 4785 6188 7837 9428
0466 1983 3200 4836 6387 8064 9517
0533 2027 3219 4924 6432 8264 9560
0580 2035 3222 4998 6465 8316 9597
0617 2084 3386 5136 6553 8318 9764
0620 2276 3642 5535 6794 8391 9997
0685 2285 3650 5632 6934 8461
0724 2289 4046 5652 7209 8603
0957 2605 4200 5687 7300 8796
1051 2633 4251 5729 7316 9112
1057 2767 4317 5756 7531 9136

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 237189
2nd Prize Rs.7000/- 19356
3rd Prize Rs.3500/-
13253 25854 35723 43875 46962
59678 63789 73136 85654 92505
4th Prize Rs.200/-
1684 1713 1935 3239 4567 6612 6794
8016 9391 9540
5th Prize Rs.100/-
0445 1307 1435 2295 3622 5695 5826
6123 8775 9335
6th Prize Rs.50/-
0147 1348 2856 4249 6700 7664 8893
0160 1502 2924 4728 6747 7666 8955
0428 1512 3027 5007 6857 7798 9159
0611 1568 3247 5227 6886 7821 9311
0661 1768 3337 5238 6907 7961 9410
0682 1866 3412 5467 6937 8022 9527
0772 1907 3437 5564 6945 8027 9845
0894 1967 3441 5704 7092 8072 9859
0918 2042 3497 5713 7192 8074 9920
0928 2147 3632 5726 7336 8108 9932
0950 2313 3906 5823 7441 8342
1128 2378 3996 6208 7491 8364
1150 2513 4046 6307 7554 8518
1300 2586 4185 6374 7645 8526
1329 2844 4200 6596 7646 8820

# వైఎస్సార్సీని వీడను..జగన్‌తోనే నా పయనం

**కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి**


మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

**నెల్లూరు (కోవూరు), మార్చి28ప్రభాతవార్త:** నా తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు నెల్లూరు బ్యారేజీకి పెట్టడమే కాకుండా నా కుటుంబానికి ఎంతో మేలు చేసి తనను ఒకసోదరుని వలె భావించే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వెంటే నా పయనమని, ఇందులో ఎటు వంటి మార్పులేదని, చివరి రక్తపు బొట్టు వరకు జగన్ తోనే నా ప్రయాణం అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి కరాఖండిగా పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలోని విడవలూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇదంతా చంద్రబాబు ఆడుతున్న మైండ్ గేమ్ అని, కొన్ని సోషల్ మీడియాలను ఆయన గుప్పెట్లో పెట్టుకుని తన ఇష్టాను సారంగా ఆడిస్తున్నారన్నారు. కేవలం తనను ఇబ్బందులు పాలు చేసేందుకే పార్టీ మారుతున్నానే వార్తలను తను ఇష్టానుసారంగా ఏ విధంగా పెడతారన్నారు. ఆరు సార్లు శాసనసభ్యునిగా ఒకసారి మంత్రిగా పనిచేసిన సీనియర్‌గా అనుభవమున్న తనను సంప్రదించకుండా ఇటువంటి తప్పుడు వార్తలను ఏ విధంగా వైరల్ చేస్తారన్నారు. చంద్రబాబు ఇచ్చే డబ్బులకు కక్కుర్తిపడి కొన్ని సోషల్ మీడియాలు ఈ విధమైన అబద్ధపు వార్తలను ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనను పిలిచి రానున్న ఎన్నికల్లో వేరే అభ్యర్థిని పెడతానని చెప్పినా ఆ వ్యక్తిని గెలిపించే బాధ్యత తీసుకుంటానే తప్ప ఎట్టి పరిస్థితిలో పార్టీని వీడనని కరాఖండిగా పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనపై ఉన్న నమ్మకంతో కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను విడుదల చేస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ చివరిరోజు కూడా తాను ముఖ్యమంత్రిని కలిసి కోవూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం ముఖ్యమంత్రి మంచితనానికి నిదర్శనమన్నారు. ఒకవేళ తాను చనిపోయినా తన కుమారుడు రజిత్‌కుమార్‌రెడ్డి జగన్‌మోహన్‌రెడ్డితోనే వైసీపీలోనే కొనసాగుతాడే తప్ప ఎట్టి పరిస్థితిలో కూడా పార్టీ మారేపరిస్థితి లేదన్నారు. నెల్లూరు జిల్లాలో చాలా మంది మంత్రులు చేశారు. ముఖ్యమంత్రులు చేశారు. ఎమ్మెల్యేలుగా చేశారు.. ఎవరు కూడా నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు గుర్తు పెట్టుకోలేదన్నారు. నా తమ్ముడు అనిల్‌కుమార్ యాదవ్ మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరు బ్యారేజీకి శ్రీనివాసులురెడ్డి పేరు పెడతామని నా దగ్గరకు వచ్చి ముఖ్యమంత్రిని కలిసి పేరు ప్రతిపాదించారన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలోనే తాను గానీ, మా నాయకులు గానీ కార్యకర్తలుగా ఉంటామే తప్ప ఎట్టి పరిస్థితిలో కూడా వేరే పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ, బీఆర్ఎస్‌లోకి వెళ్ళే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా అబద్ధపు సోషల్ మీడియా చానెళ్లు చంద్రబాబు మాయలో పడి ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని ఘాటుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ కె. అనిల్‌బాబు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, నల్లపరెడ్డి రజిత్ కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు పి.అమృత్ కుమార్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

# అల్లూరిజిల్లాలో రూ.40 కోట్లు స్త్రీనిధి రుణాలు : ఎజిఎం కామరాజు


టి.కామరాజు

**రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22మండలాల్లో గల మహిళా సమైఖ్య సభ్యులకు ఈఏడాది రూ.40 కోట్లు స్త్రీ నిధి రుణాలను ఇవ్వనున్నట్లు స్త్రీనిధి సహకార పరపతి సమైఖ్య జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టి.కామరాజు అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయానికి ఆయన వచ్చారు. అనంతరం విఓఏలతో సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన వారికి స్త్రీనిధి రుణ అర్జీ చేసుకున్న 48గంటలలోపు ఇవ్వడం జరుగుతుందన్నారు. రుణవసూలు లక్ష్యం 91 శాతం ఉందన్నారు. రెండు సంవత్సరాలోపు స్త్రీనిధి రుణాన్ని చెల్లించేవారికి ఇవ్వాలన్నారు. మూడునెలలు వాయిదాలను కట్టకపోతే ఎన్‌పిఏ లోకి వెళ్తుందన్నారు. చిరువ్యాపారాలతో ఆర్థిక ప్రగతికి స్త్రీనిధి రుణం తోడ్పాటు నందిస్తుందని, బ్యాంక్ కంటే తక్కువ వడ్డీ అని అన్నారు. లక్ష్యం లోపు రుణాన్ని చెల్లిస్తే తిరిగి లబ్ధిదారుని వడ్డీ సొమ్ములు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పాత్రికేయులతో మాట్లాడుతూ మండలానికి రూ.2కోట్లు వంతున స్త్రీనిధి రుణాలను 22 మండలాల్లో సంఘానికి ఐదుగురువంతున ఒక్కొక్కరికి రూ.50వేలు ఇస్తామన్నారు. స్త్రీనిధి రుణవసూలును సకాలంలో చేస్తే విఓ ఏలకు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. అడ్డతీగల, గంగవరం, వై. రామవరం మండలాల్లో స్త్రీనిధి రుణవసూలు లక్ష్యంలో బాగా వెనుకబడి ఉం దన్నారు. ఈకార్యక్రమంలో స్త్రీనిధి డివిజన్‌మేనేజర్ ప్రవీణ్‌కుమార్, రాజవొమ్మంగి ఏపియం ఆదినారాయణ, సిసిలు గౌరమ్మ, నిర్మల, పూర్ణిమ, సింహాచలం, సూర్యనారాయణ, నానిబాబు, సిబ్బంది అనూష, రాజశేఖర్ విఓఏలు పాల్గొన్నారు.

# 30న సీతారాముల కళ్యాణోత్సవం: ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్


మంగళవారం సీతారాముల కల్యాణోత్సవం ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్మన్ అంజూరి శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,మార్చి 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న సీతారాముల కళ్యాణాన్నిఈ నెల 30ననిర్వహించుటకు అర్చకులు నిర్ణయించినట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఇక్కడ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు.గత రెండేళ్లుగా కోవిడ్ నిబంధనలలో ఏకాంతంగా జరిపిన కళ్యాణోత్సవాన్ని ఈ సారి భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించుటకు చర్యలు తీసుకున్నారు. దాంతో గత ఏడాది అనుభవాలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అం జూరు తారక శ్రీనివాసులు ఏర్పాట్లు చేపట్టామన్నారు. నెహ్రూవీధిలో నిర్మించిన ఆలయంలో మొదటి సారి భక్తులందరి కోసం కళ్యాణ వేదికను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దనున్నట్లు చైర్మెన్ వివరించారు. పట్టాభిరామస్వామి ఆలయంలో నిర్వహించే నవమి ఏర్పాట్లను శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. నవమి రోజు దేవస్థానం తరఫున సీతారాముల కళ్యాణం నిర్వహించాల్సి ఉండటంతో కళ్యాణ నిర్వహణపై సమాలోచనలు జరిపినట్లు వివరించారు. గతంలో ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో కళ్యాణోత్సవం నిర్వహించే వారని అయితే నెహ్రూవీధిలో పట్టాభిరామస్వామి ఆలయం నిర్మాణం జరిగిన తరువాత మొదటి సారి ఇక్కడ నిర్వహిస్తున్నట్లు వివరించారు. మంగళవారం శ్రీనివాసులు పోలీసు అధికారులతో చర్చించారు. నెహ్రూరోడ్డులో భక్తులందరు సీతారాముల కళ్యాణాన్ని వీక్షించే విధంగా కళ్యాణ వేదికను ఏర్పాటు చేస్తున్నామని ఆరోజు ట్రాఫిక్‌కు సంబంధించి చర్చించారు. దేవస్థానం బహి రంగంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డిలు పోలీసులతో చర్చించామన్నారు. చివరకు పోలీసులు అంగీకరించారని తెలిపారు. ఇక్కడ తూర్పువైపు కళ్యాణ వేదికను ఏర్పాటు చేసి పెండ్లి మండపం వరకు భక్తులు కూర్చొనేందుకు వీలుగాజర్మని షెడ్లను ఏర్పాట్లు చేయాలని ఎలాంటిఇబ్బంది లేకుండా ఇంజనీరింగ్ విభాగం చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

**30న రాకపోకలు నిషేధం:** నెహ్రూవీధిలోని రామ మందిరంలో శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 30న రాకపోకలను నిషేధించినట్లు ప్రకటించారు. పోలీసు అధికారులుఈ మేరకు ట్రాఫిక్‌ను మళ్ళించాలని సూచించారు.ఈ నెల 29న సాయంత్రం ఆలయానికి శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారె అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కళ్యాణోత్సవం 30న ఉదయం 10గంటలకు ప్రారంభం అయి 12గంటలు అభిజిత్ లగ్నమందు మాంగల్య ధారణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, ఇంజనీరింగ్ విభాగానికి చెందినఎఇఇ కిషోర్‌కుమార్, రాజా, పవన్ కళ్యాణ్, స్థపతి కుమార్, సూర్యప్రసాద్,బాలాజి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్ల సర్వీసుల గడువు పెంపు

## బెల్గాం ఎక్స్‌ప్రెస్, పిమోగా బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు జూన్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మార్చి 28 ప్రభాతవార్త:** తెలుగురాష్ట్రాల ప్రజల విజ్ఞప్తి, ప్రయాణికుల డిమాండ్ మేరకు దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల సర్వీసులను జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. బెల్గాంనుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07335 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 30 వరకు పొడిగించారు. అలాగే సికింద్రాబాద్ నుంచి బెల్గాంవెళ్లే నెంబర్ 07336 రోజు వారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రుఐలును జులై ఒకటో తేది వరకు పొడిగించారు. పిమోగా నుంచి చెన్నై వెళ్లే నెంబర్06223 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 27 వరకు, చెన్నై నుంచి పిమోగా వెళ్లే నెంబర్ 06224 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును జూన్ 28 వరకు పొడిగించారు. **మచిలీపట్నం-కర్నూలు ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ కూడా పొడిగింపు:** మచిలీపట్నం-కర్నూలు-మచిలీపట్నంల మధ్య తిరిగే నెంబర్ 07067/68 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ఏప్రిల్ 30 వరకు పొడిగించారు. మచిలీపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్ 07067 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 1నుంచి 29 వరకు ప్రతి శని, మంగళ, గురువారాల్లో మచిలీపట్నం నుంచి కర్నూలుకు బయల్దేరు తుండగా, తిరుగుప్రయాణంలో కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్07068 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు ఏప్రిల్2 నుంచి 30 వరకు ప్రతి ఆది, బుధ, శుక్ర వారాల్లో నిర్ణీత వేళల్లో బయల్దేరి నిర్ణీత వేళల్లో గమ్య స్థానాలకు చేరుకుంటాయి. ఈ రైళ్లు మార్గంమధ్యలో గుడివాడ,విజయవాడ, గుంటూరు,నర్సరావుపేట, దొనకొండ, మార్కాపురం,కంభం, గిద్దలూరు, నంద్యాల, డోన్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# జంట నగరాల నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా అరిసికెరకు వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మార్చి 28 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికులు డిమాండ్ మేరకు దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనరాల నుంచి కర్ణాటకలోని అరసికెరకు వేసవి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07233 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 30 నుంచి జూన్ 29 వరకు ప్రతి గురువారం రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, శుక్రవారం మధ్యాహ్నం 1:00 గంటలకు అరిసికెర చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో అరిసికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07234 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 32 నుంచి జూన్ 30 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు అరిసికెర నుంచి బయలుదేరి శనివారం ఉదయం 7:34 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చెర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్డు, గద్వాల, రాయచూరు, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, యలహంక, చిక్‌బన్వారా, తుమకూరు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**హైదరాబాద్-అరిసికెర-హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు :** హైదరాబాద్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఏప్రిల్ 4 నుంచి జూన్ 27 వరకు ప్రతి మంగళవారం రాత్రి 7:10 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి బుధవారం మధ్యాహ్నం 1:00 అరిసికెర చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అరిసికెర నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 5 నుంచి జూన్ 28 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 2:00 గంటలకు అరిసికెర నుంచి బయల్దేరి గురువారం ఉదయం 8:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లుమార్గ మధ్యంలో సికింద్రాబాద్, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, డోన్; అనంతపురం, ధర్మవరం, యలహంక చిక్‌బన్వారా, తుమకూరు, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# వెంకన్నకు ఆర్‌బిఐ జరిమానా అన్యాయం

## భక్తుల నుంచి తీవ్రవిమర్శలు

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి దేశవిదేశాల్లోని భక్తులు మొక్కుబడుల్లో భాగంగా ముడుపు కట్టి హుండీకి చెల్లించే కానుకల నగదు, ఆన్‌లైన్‌లో ఈ హుండీ ద్వారా విదేశాల్లోని భక్తులు విరాళాలందిస్తే వాటికి ఆధారాలు లేవని ఆర్‌బిఐ జరిమానా విధించడం అన్యాయమని పలువురు శ్రీవారి భక్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. భక్తులు స్వామివారికి కానుకలుగా సమర్పించే విరాళాలకు టిటిడి స్వీకరించేందుకు కేంద్రహోంశాఖ నుంచి ఎఫ్‌సిఆర్‌ఏ గడువు ముగిసి రెన్యువల్ అనుమతులు కేంద్రం నుంచి రాకపోవడంతో ఆర్‌బిఐ జరిమానా విధించడం భక్తుల్లో ఆవేదన కలిగిస్తోంది. భక్తులు కానుకలుగా ఇచ్చే మొక్కుబడులకు జరిమానా విధించడం మంచిదికాదని శ్రీవారిభక్తుడు ,రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రతిరోజూ ఇద్దరు ముగ్గురు కేంద్రమంత్రులు తిరుమలకు వస్తుంటారని, వారంతా వెంకన్న భక్తులుగానే స్వామివారి దర్శనంచేసుకుంటూన్నారన్నారు.అయితే ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులకు ప్రయత్నించకపోవడంశోచనీయమన్నారు. రాష్ట్రప్రభుత్వం, టిటిడి పాలక మండలి,ఉన్నతాధికారులు, ఢిల్లీలోని స్థానిక సలహామండలి సభ్యులు, కేంద్ర హోం, ఆర్థికశాఖల మంత్రులతో కలసి ఆర్‌బిఐ ఉన్నతాధికారులను నేరుగా కలసి జరిమానా ఉపసంహరించుకొకునేలా చూడాలన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడు స్వామి

## అలిపిరి వద్ద టిడిపి శ్రేణుల నిరసన

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం.. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండ పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత స్వామివారిదేనని తెలుగుదేశం పార్టీ శ్రేణులు




నిరసన తెలిపాయి. తిరుమలకొండపై గంజాయి,మద్యం దొరుకుతుండటంపై తిరుపతి అలిపిరి గరుడ విగ్రహం వద్ద తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నాయకుడు నరసింహయాదవ్, జాతీయ,రాష్ట్ర కమిటీ నాయకులు మబ్బుదేవ నారాయణరెడ్డి, సూరాసుధాకర్‌రెడ్డి, పుష్పావతి యాదవ్, శ్రీధర్‌వర్మ, ఆర్‌సి మునికృష్ణ, సింగంశెట్టి సుబ్బరామయ్య, మన్నెం శ్రీనివాసులు, శ్రీధర్, వట్టికుంట శంకరనారాయణ, కంకణాల రజినీకాంత్ నాయుడు, కుమారమ్మ, తులసీరామ్, సింధుజ, మునిశేఖర్‌రాయల్ తదితరులు గంజాయి,మద్యంకు వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబట్టి గోవింద నామాలతో నిరసన తెలిపారు. వైసిపి ప్రభుత్వం తిరుమల పుణ్యక్షేత్రాన్ని వదలిపెట్టడం లేదని, పవిత్రతను దెబ్బతీసేవిధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వెంకటేశ్వరస్వామి చెంత నిస్సిగ్గుగా గంజాయి తీసుకువచ్చి విక్రయాలు జరుగుతున్నాయంటే ఈ ప్రభుత్వం ,పాలకమండలి తీరు ఏ పాటిదోనని ఆందోళన చెందారు. వెంకన్న కొండ పవిత్రతను స్వామివారే కాపాడుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు.

## బైరెడ్డిపల్లెలో విషాదం

# నీటికుంటలో పడి ముగ్గురు బాలికలు మృతి

**బైరెడ్డిపల్లె,మార్చి 28,ప్రభాతవార్త:** నీటికుంటలో పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు బాలికలు మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లె మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. బైరెడ్డిపల్లె మండలంలోని దేవదొడ్డి గ్రామానికి చెందిన కదిరెప్ప వారి కుటుంబసభ్యులతో కలసి మండలంలోని కోట్రపల్లె గ్రామ సమీపంలోని ఓ దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కదిరెప్ప కుటుంబ సభ్యులతో పాటు తమిళనాడు రాష్ట్ర అరట్లకు చెందిన బందువులు హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ క్రమంలో దేవాలయ సమీపంలో ఓనీటికుంటలో కదిరెప్పకుమార్తె గౌతమి (13),తమిళనాడురాష్ట్రం, అరట్లకు చెందిన సుబ్రమణ్యంకుమార్తై భవ్య (17), లేట్ వెంకటరామప్ప కుమార్తై మౌనిక (13)లుఈతకు వెళ్లారు.అయితే ఎంతసేపటికి వారు రాకపోవడంతో తోటిపిల్లలు కుటుంబసభ్యులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని ముగ్గరు బాలికలను నీటికుంటనుండి వెలికి తీసి 108 ద్వారా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ముగ్గురు బాలికలు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.


మృతి చెందిన బాలికల (ఫైల్)

# రూ.450కోట్లతో 10,960 డిజిటల్ లైబ్రరీలు

## వర్సీటీలలో ఏప్రిల్ 5 నుండి విజనరీ జగన్ పేరుతో సెమినార్లు

**ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు**

**సచివాలయం, మార్చి 28, ప్రభాతవార్త:** దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ గ్రంధాలయాలను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. విజయవాడ ఠాగూర్ గ్రంధాలయంలో రాష్ట్రంలోని గ్రంధాలయ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పుస్తకాల కొనుగోలు, డిజిటల్ గ్రంధాలయాల ఏర్పాటు బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఛైర్మన్ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రతి పేద వానికి విద్యతో పాటు విజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో విద్యా శాఖలో పలు సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అన్ని గ్రామాల్లో డిజిటల్ గ్రంధాలయాలు ఏర్పాటు చేయాలనే సీఎం జగన్ ఆలోచనలకు అనుగుణంగా రూ.450 కోట్లతో 10,960 డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కడపలో మొదటి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేశామన్నారు. పల్లె పల్లెకు విజ్ఞాన వీచికలు అందాలనే లక్ష్యంతో గ్రంధాలయాలను బలోపేతం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని యూనివర్సీటీలలో ఏప్రిల్ 5 నుండి విజనరీజగన్ పేరుతో సెమీనార్‌లు నిర్వహిస్తున్నామన్నారు. గత సంవత్సరం బడ్జెలో రాష్ట్రంలో గ్రంధాలయాల్లో పుస్తకాల కొనుగోలు చేయుటకు రూ.15.75 కోట్లు కేటాయించామన్నారు. ఇప్పటి వరకు రూ.10 కోట్లతో పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంధాలయాలకు అందించామన్నారు. గత ప్రభుత్వాలు రాష్ట్రంలోని గ్రంధాలయాలను నిర్వీర్యం చేశాయన్నారు. సామాజిక, విజ్ఞాన విషయాలకు సంబంధించి కొత్తగా ప్రచురింపబడిన (2021, 2022, 2023 సంవత్సరాల) పుస్తకాల నమూనా ప్రతులను రచయితలు, ప్రచురణ కర్తల నుండి కోరుచున్నామన్నారు. ఈ నెల 27 నుండి ఏప్రిల్ 26 వరకు రచయితలు, ప్రచురణ కర్తల నుండి పుస్తకాలు నమూన ప్రతుల రిజిస్ట్రేషన్ కొరకు పుస్తకాల శాఖా గ్రంధాలయ భవనం, మొదటి అంతస్తు, శివాలయం ప్రక్కన, మెట్ల బజారు, పౌర గ్రంధాలయ సంచాలకుల వారి కార్యాలయ ం, మంగళగిరి నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌ల్లో (పని దినాలు) ఉ.11 గంటల నుండి సా.4 గంటల వరకు నమూన ప్రతులు, పోస్ట్ ద్వారా గాని స్వయంగా గాని అందజేయవచ్చునన్నారు. ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బుక్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం ముద్రించిన పుస్తకాలు మూడు ప్రతులను అందజేయవలసి ఉందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, సంస్కృతం, కన్నడ, తమిళం మరియు ఒరియా సంబంధించి ప్రచురించబడిన పుస్తకాలు ఈ ఏంపికకు అవసరమైవున్నవని ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ ఎం.మందపాటి శేషగిరిరావు తెలపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ సభ్యులు జి.మహేష్, శ్రీమతి రెడ్డి పద్మావతి, వై.నరసింహారావు, అమిరుద్దీన్, పౌర గ్రంధాలయ సంస్ద ఉప సంచాలకులు సి.శ్రీనివాసరెడ్డి, 13 ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు తదితర అధికారలు పాల్గొన్నారు.

# టిటిడి వెబ్‌సైట్‌కు వేసవి 'సెగ'!


## వర్చువల్‌సేవ టిక్కెట్లకు సాంకేతిక సమస్య

## 20నిమిషాల్లో పునరుద్ధరణ

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవుల రద్దీకి ముందే ఏప్రిల్ నెల వర్చువల్ విధానంలో సేవా టిక్కెట్లు కోటా విడుదలైన కొద్దిసేపటికే తిరుమల తిరుపతి దేవస్థానం వెబ్‌సైట్‌కు తాకిడి ఎక్కువైంది. ఒక్కసారిగా భారీగా భక్తులు వెబ్‌సైట్‌ను తెరవడంతో ఈ కారణంగా హెవీహిట్స్ తాకిడికి వెబ్‌సైట్ సేవలు నిలిచిపోయాయి. టిటిడి ఐటి విభాగం సిబ్బంది 20 నిమిషాల తరువాత సాంకేతిక సమస్యను పునరుద్ధరించడంతో యధావిధిగా భక్తులు సేవా టిక్కెట్లను బుక్‌చేసుకున్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశవిదేశాల్లో ఉన్న గోవిందుని భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రతినెలా ఆన్‌లైన్‌లో 22వతేదీ నుంచి 28వతేదీ లోపు రానున్న మరుసటి నెలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు, ఉచిత అంగప్రదక్షణ టోకెన్లు, వర్చువల్ సేవల టిక్కెట్లు, ప్రత్యేక దర్శనాల కోటా టోకెన్లను విడుదల చేస్తుంది. ఆయా తేదీల్లో భక్తులు భారీగా తమ తమ దర్శన టిక్కెట్లకోసం టిటిడి అధికారిక వెబ్‌సైట్‌పై ఆధారప డుతారు. ఇలా రానున్న ఏప్రిల్‌నెలకు సంబంధించి వర్చువల్ సేవల టిక్కెట్లను మంగళవారం ఉదయం టిటిడి ఐటి విభాగం విడుదల చేసింది. అయితే వేసవి సెలవులు మొదలుకానుండటంతో భారీగా భక్తులు తమ దర్శన టిక్కెట్లు, వర్చువల్ సేవల టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు ముందస్తుగా వెబ్‌సైట్‌ను తెరచి అందులో టిక్కెట్లు అందుకునేలా చూస్తారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం వర్చువల్ సేవల టిక్కెట్లుకోసం భక్తులు భారీగా వెబ్‌సైట్‌ను తెరవడంతో ఒక్కసారిగా మొరాయించింది. వెంటనే ఐటి విభాగం సిబ్బంది సమస్యను పరిష్కరించారు. రోజుకు 5వేల టిక్కెట్లు లెక్కన కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కారసేవల టిక్కెట్లు నెలరోజులకు 1.5లక్షలు టిక్కెట్లను టిటిడి మంగళ వారం విడుదల చేసింది. అయితే రానున్న వేసవిసెలవులతో ఈ టిక్కెట్ల కోసం భారీ స్థాయిలో భక్తులు టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు ప్రయత్నిం చారు. వెబ్‌సైట్ 20నిమిషాలు మొరాయించింది.

# ఆ ముగ్గురిలో ఒక్కరు గెలిచినా నెల్లూరులోనే అడుగుపెట్టను

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ సవాల్**



**నెల్లూరు సిటీ,మార్చి28, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలో ఇటీవల పార్టీమారిన ముగ్గురు ఎమ్మెల్యేలలో ఏ ఒక్కరైనా రానున్న ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీకి వస్తే తాను నెల్లూరు జిల్లాలోనే అడుగు పెట్టనని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్‌యాదవ్ సవాల్ విసిరారు. 44వడివిజన్ బార్కాస్ సెంటర్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా స్థానిక నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే అనిల్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీలో సీటు లేదని తెలిసి పార్టీ మారిన ఎమ్మెల్యేలు ముగ్గురూ ఇంటికే పరిమితం అవుతారని ఎద్దేవా చేశారు. తనది రాజకీయ కుటుంబం కాదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనకు రెండుసార్లుసీటు ఇస్తే ఎమ్మెల్యేగా గెలిచానని తెలిపారు. 2024లో తనకు సీటుఇచ్చినా ఇవ్వకపోయినా సీఎం జగన్ ఆదేశాలతో పని చేస్తాన న్నారు.పార్టీ గుర్తు లేకుండా ఎన్నికల్లో గెలవడం అసాధ్యమన్నారు. టిడిపిలో సీటు ఖాయం చేసుకొని మాట్లాడాలని రూరల్ ఎమ్మెల్యేకి హితవు పలికారు.


# టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి రక్షణచట్టం: లోకేష్

**అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో :** పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం నల్గొండ్రాయనిపల్లిలో యాదవ సామాజికవర్గం ప్రతి నిధులతో మంగళవారం సాయంత్రం ముఖాముఖి సమావేశంలో టిడిపి యువనేత నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ యాదవులకు జగన్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది అని ఆరోపించారు. ముఖ్యమైన పదవులు అన్ని ఒకే సామాజిక వర్గానికి ఇచ్చుకున్నారు. యాదవ సామాజిక వర్గానికి ఆర్థికంగానూ, రాజకీయంగానూ న్యాయం చేసింది టిడిపి. టిడిపి హయాంలో కేవలం యాదవుల కోసం రూ.250 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆర్థిక శాఖ, టిడిపి చైర్మన్, తుడా చైర్మన్, ఏపి ఐఐసి చైర్మన్ పదవులు యాదవులకు ఇచ్చింది టిడిపి. ఇప్పుడు ఆ పదవుల్లో ఎవరు ఉన్నారో యావ సోదరులు ఒక్కసారి ఆలోచించాలి. బిసిలపై వైసీపీ అక్రమ కేసులు పెట్టి వేదిస్తుంది. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిరక్షణ చట్టం తీసుకొస్తాం అన్నారు. టీడీపీ హయాంలో 80 శాతం విసి పదవులు బిసిలకు ఇచ్చారు. జగన్‌పాలనలో జరిగింది సామాజిక అన్యాయంమాత్రమే. యాదవ కార్పోరేషన్‌ని జగన్ నిర్వీర్యంచేశారు. ఒక్క గొర్రె కొనడానికి రుణం ఇవ్వలేదు. పాడిపరిశ్రమ, గోపాల మిత్ర వ్యవస్థను జగన్ చంపేశారన్నారు.


లోకేష్ పాదయాత్రలో టిడిపి నేతలు

# వెంకన్న ఆలయంలో రేపు శ్రీరామనవమి ఆస్థానం

## ఎల్లుండి పట్టాభిషేకం



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్త ప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణ గ్రంధాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 30వతేదీ (రేపు)వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 31న శ్రీరామపట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. 30వతేదీ గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 30వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటల వరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది.ఈ సందర్భంగా గురువారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది.31వతేదీ శుక్రవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారు వాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

IDBI బ్యాంక్
CIN65190MH2004GOI148838
IDBI బ్యాంక్ లిమిటెడ్
జోనల్ కార్యాలయం: డోర్ నెం.5-9-89/1&2, చాపెల్ రోడ్, P.B. No.370, హైదరాబాద్-500001, తెలంగాణ
హైదరాబాద్ జోన్‌లో ఆర్కిటెక్టులు, ఇంటీరియర్ ఫర్నిషింగ్ కాంట్రాక్టర్లు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు, మాడ్యులార్ ఫర్నీచర్ అమ్మకందారులు & సైనేజి కన్వర్టర్ల ఎంప్యానెల్‌మెంట్ కోసం ప్రీ-క్వాలిఫికేషను
IDBI బ్యాంకు వారు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వారి కొత్త బ్రాంచీలు, ప్రస్తుతమున్న బ్రాంచీలు/కార్యాలయాలకు ప్రతిపాదిత ఆధునీకరణ/ఇతర ప్రదేశాల్లో ఏర్పాటు/ మరమ్మతుల కోసం ఆర్కిటెక్టులు, ఇంటీరియల్ ఫర్నిషింగ్ పనుల కాంట్రాక్టర్లు, విద్యుదీకరణ పనులు, మాడ్యులార్ ఫర్నీచర్ అమ్మకందారులు & సైనేజీ కన్వర్టర్ల ఎంప్యానెల్‌మెంట్ కోసం ప్రతిపాదించుచున్నది. దరఖాస్తుల సమర్పణకు చివరి తేది ఏప్రిల్ 10, 2023. వివరములకు దయచేసి బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ www.idbibank.in ను దర్శించండి.
హైదరాబాద్ సం/-
మార్చి 29, 2023 డిప్యూటీ జోనల్ మేనేజరు


వార్త

నీవు దృఢంగా నిలబడే విషయాలపై నీ ప్రవర్తన, జారిపోయే అంశాలపై నీ ఖ్యాతి నిలబడతాయి.

-రాబర్ట్ క్వైలన్

# ఎన్నాళ్లీ కష్టాల సాగు?

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికి చెడిపోరనేది పాతకాలం నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపై ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. రైతుల సంక్షేమమే ధ్యేయమని, వారి అభ్యున్నతికి ఏమి చేయడానికి అయినా వెనుకాడమని రాజకీయపార్టీల నేతలు, పాలకులు ఎంతగా చెప్తున్నా, మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం మారడం లేదు. ఒకపక్క ప్రకృతి సహాయ నిరాకరణ, మరొకపక్క తోటిమానవుడు చేస్తున్న దోపిడీ, దగాలతో రైతులు రోజురోజుకు కృంగికృశించిపోతున్నారు. ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. పంటల సాగులోపడుతున్న కష్టాల మాట అటుంచి పండిన పంటలు కూడా అమ్ముకోవడం రైతులకు గగనమైపోతున్నది. గతంలో ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని పొలాల నుంచి ఉత్పత్తులు ఇంటికి చేరితే ఊపిరి పీల్చుకునే రైతులు నేడు అది అమ్ముకోవడమే కాదు చివరకు డబ్బులు చేతికి వచ్చేవరకు ఎన్నెన్నో మోసాలకు గురవుతున్నారు. అలా ఎందరో మోసపోయిన రైతులు కోకొల్లలుగా ఉన్నారు. మొన్న పొగాకు రైతులు, నిన్నపత్తిరైతులు, మిర్చి రైతులు, వరి రైతులు, ఉల్లిరైతులు, ఇలా ఒక్కరేమిటి అన్నిరకాల రైతుల పరిస్థితి దేశవ్యాప్తంగా అలానే ఉంది. వాణిజ్యపంటల సాగు ఒక జూదంలా మారిపోయింది.ప్రభుత్వాల్లో పెరిగిన అవినీతి, అసమర్థత, ఆశ్రిత పక్షపాతాలతో రైతుల జీవితాలతో ఆటలాడుకునే దళారుల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. ఇప్పుడు ప్రకృతి కూడా రైతుపై కన్నెర్ర చేస్తున్నదేమోననిపిస్తున్నది. సాధారణంగా వర్షాకాలంలోనే వాయుగుండాలు, తుఫాన్‌లు లాంటివి దాడి చేసి వ్యవసాయ రంగానికి నష్టం కలిగిస్తుంటాయి. మారిన కాలమానపరిస్థితుల్లో రుతువులు కూడా గతులు తప్పుతున్నాయేమోననిపిస్తున్నది. దాదాపు దశాబ్దకాలంగా యాసంగి పంటల కాలంలో కూడా ఈవర్షాలు రైతులకు భారీ నష్టాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో యాసంగిలో సంభవిస్తున్న అకాల వర్షాలతో పాటు గాలిదుమారాలు, వడగండ్ల వానలు అన్నదాతల శాపాలుగా తయారవుతున్నాయి.ఈయేడాది ఈ సీజన్‌లో కూడా కురిసిన అకాల వర్షాలతో లక్షలాది రూపాయల విలువైన పంటలకు నష్టం వాటిల్లింది. వడగండ్ల వాన పడిన ప్రాంతాల్లో రైతులకు కోలుకోలేని దెబ్బతగిలింది. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, మిర్చి లాంటి పంటలతో పాటు మామిడి, బొప్పాయి లాంటి పండ్ల తోటలకు కూడా భారీ నష్టం జరిగింది. దాదాపు రెండున్నర లక్షల ఎకరాల్లోని పంటలకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికార అంచనాలే వెలువడుతున్నాయి. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు సహాయం ప్రకటించింది. కానీ కేంద్రప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అలాంటి స్పందన లేదు. గతంలో కూడా ఇలాంటి నష్టాలు జరిగినప్పుడు కేంద్రప్రభుత్వం అంతంత మాత్రంగానే స్పందిస్తున్నది. వాస్తవంగా దేశవ్యాప్తంగా కరోనా సృష్టించిన బీభత్సం ప్రభావం వ్యవసాయరంగంపై కూడా కొంత పడింది. కేంద్రప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు వ్యవసాయరంగంపై మోయలేనిభారం మోపాయి. పెట్టుబడులు పెరిగిపోయాయి. ఎన్ని వ్యయప్రయాసాలకులోనై పండించిన పంటలకు గిట్టుబాటు ధర అనేది కాగితాలకే పరిమితమయింది. పెరిగిన పెట్టుబడుల ప్రకారం క్వింటాలు వరిధాన్యం ఉత్పత్తికి ప్రస్తుతం ఉన్న లెక్కలను పరిగణనలోకి తీసుకుంటే ఎంత తక్కువలో తక్కువ వేసుకున్నా రైతుల శ్రమకాకుండా రెండువేలఐదువందలరూపాయల వరకు ఖర్చుఅవుతున్నది.కానీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతుధర ప్రకారం ఏడెనిమిది వందల రూపాయలు రైతులు నష్టపోవాల్సి వస్తుంది. ఏదిఏమైనా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులు రైతుల జీవనాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. మరొకపక్క దళారులకు ఇష్టారాజ్యంగా మారిపోయింది. ఇంకొకపక్క ప్రకృతి పెట్టే ఇక్కట్లు రైతులను కుదేలు చేస్తున్నాయి. మార్చిలో కురుస్తున్న ఈ అకాల వర్షాలు రైతులోకాన్ని అతలాకుతలం చేస్తున్నది. యేడాదికి ఒకసారి వచ్చే మామిడి పంటపై తీవ్ర ప్రభావం చూపాయి.ఇలా అన్నివైపుల నుంచి బాధలు ఎక్కువ కావడంతో తమలో తాము కుమిలిపోతున్నారు. చివరకు ఓదార్పుమాటలు వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. అటు ఆర్థికంగానూ, ఇటు మానసికంగానూ కృంగిపోతున్నారు. విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అప జయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు. తప్పటడుగులు వేయడు. ముందుకుసాగిపోతూనే ఉంటాడు. అదే సన్న గిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బతగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధైపోతాడు.అందుకే విశ్వాసం అనేదిమానవ జీవన పోరాటంలో అత్యంత ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశవ్యాప్తంగా రైతులు నిరాశా నిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు ఈ పరిస్థితుల్లో వ్యవసాయం చేసి నష్టపోయేకంటే 'కాడి కింద పెట్టాలనే ఆలోచనలోకి వెళ్తున్నారు. రైతులు ఆ నిర్ణయానికి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహకే అందదు. సాంకేతికంగా ఎంత అభివృద్ధి సాధించినా, ఇతర రంగాల్లో ముందుకు దూసుకువెళ్తున్నా మానవుడు జీవించడానికి ఆహారం కావాలి. ఇంతపెద్ద జనాభాకు ఆహారం వారి 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.



భగవంతునికి నీవు ఎంత దూరంలో ఉన్నావో, భగవంతుడు నీకూ అంతే దూరంలో ఉంటాడు.

రమణ మహర్షి



దేవుడు నైపుణ్యం ఇస్తాడు కానీ దానిని మానవుడు తన చేతుల ద్వారానే ఉపయోగించుకోవాలి.

జార్జి ఇలియట్

## ప్రజావాక్కు



### దివ్యదర్శనం టోకెన్లు

తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వెళ్లే భక్తులకు ఏప్రిల్ 1 నుంచి దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేయాలని తితిదే నిర్ణయించింది. ఈ నిర్ణయం సామాన్య భక్తులకు ఆనందం కలిగిస్తుంది. కరోనాకు ముందు దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేస్తున్న దేవస్థానం కరోనా సమయంలో వీటిని నిలిపివేసింది. అనంతరం ఇప్పుడు ఏప్రిల్ 1నుంచి ప్రయోగాత్మకంగా అలిపిరి మార్గంలో 10వేలు, శ్రీవారి మెట్టు మార్గంలో 5వేల టోకెన్లు మంజూరు చేయనున్నారు. దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేయాలని గతయేడాది నుంచి సామాన్య భక్తులుతితిదేను కోరుతున్నారు. వేసవిసెలవుల్లో శ్రీవారిదర్శనం కోసం కొండమీదకు వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. సర్వదర్శనం కొరకు రెండు నుంచి మూడు రోజుల పాటు కంపార్ట్మెంట్‌లలో ఎదురుచూడాల్సి ఉంటుంది. దివ్యదర్శనం టోకెన్ల మంజూరుతో సామాన్య భక్తులకు దర్శన కష్టాలు తీరనున్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పోలీసులకే తలవంపులు

రాష్ట్రంలో పోలీసు సిబ్బంది కొరతతో నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా సిబ్బంది నియామకాల్లేవు. ఈ నేపథ్యంలో ప్రజలకు రక్షణగా ఉండవల్సిన రక్షకభటులు నెల్లూరునగరంలో ఓ ప్రజా ప్రతినిధి ఫ్లెక్సీకి రక్షణగా విధులు నిర్వహించడం సిగ్గుచేటు. అసలు ఫ్లెక్సీలను నిషేధించామని ప్రచారం చేసుకుంటున్న పాలకులు ఓ.సి.ఐ,స్థాయి అధికారి పర్యవేక్షణలో ఫ్లెక్సీకి రక్షణగా విధులు నిర్వహించడం రాష్ట్ర పాలనకు అద్దంపడుతున్నది మరి ఇది రివర్స్ పాలనగా భావించాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### విలువల్ని పెంపొందించాలి

దేశంలో ప్రతిసారి ఏదోఒక పెద్దహత్యలేక మానభంగం జరిగిన ప్రతిసారి నూతన చట్టాలు తీసుకురావడం సాంప్రదా యమైపోయింది. నిజంగా ఆ చట్టాలవల్ల జరగాల్సిన ఆకృత్యాలు ఏమైనా ఆగాయా అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది. అసలు ఇలాంటి దారుణాలు జరగకూడదు. అంటే మారాల్సింది చట్టాలులేక మానవప్రవర్తనలో మార్పా? చట్టాలను మార్చినంత మాత్రానా మానవుని ప్రవర్తనలో మార్పు వస్తుందనుకోలేం.ముందుగా మానవుని ప్రవర్తనలో మార్పు రావాలి. ఈ క్రమంలో మానవ విలువల గురించి అవగాహనను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేట జిల్లా

### టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన చేయాలి

ఏ వ్యవస్థలోనైనా సరైన పర్యవేక్షణ లేకుంటే ఆవ్యవస్థ లోపభూయిష్టంగా మారుతుంది. పరీక్షా పత్రాల లీకేజీల వ్యవహారంలో కూడా అదే జరిగింది. తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌లో ప్రశ్న పత్రాల లీకేజీ రాష్ట్రాన్ని కుదిపేసింది. అసలు అక్కడ ఏం జరిగింది? అక్కడసిబ్బంది పనితీరు ఎలాఉంది? అని తెలుసుకునే నాధుడేలేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా మారి, ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. వారి నిర్లక్ష్యానికి ఎంతో భవిష్యత్తు ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోతున్నారు. అధికారుల తప్పిదాల వల్ల పొరపాట్లు జరిగాయని చెప్పడం సహించరాని నేరం. ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న నేటికాలంలో లక్షలాదిమంది నిరుద్యోగులు రాసే పరీక్షా పత్రాలను గోప్యంగా ఉంచాలన్న కనీస బాధ్యత అధికారులపైన ఉంది. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా అధికారులదే.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### అతివేగం అనర్థం

రాహుల్‌గాంధీపై పార్లమెంట్ అనర్హతవేటు వేయడం అనుచితం. పరువునష్టం కేసులో సూరత్‌కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది.అయితే వెంటనే ఆతీర్పుని, శిక్షని ఒకనెలపాటు అమలు కాకుండా సస్పెండ్ చేసింది. ఆ తీర్పుపై అప్పీల్ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోర్టుఉద్దేశ్యం.ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం సుప్రీం మార్గదర్శకాల ప్రకారం ఎవరైనా చట్టసభల్లోని సభ్యుడు ఏదైనా కేసులో రెండేళ్లు, అంతకు మించి జైలు శిక్షకు గురైతే వెనువెంటనే ఆ సభ్యత్వానికిఅనర్హుడు అయ్యేవీలుంది. ఇంతకుముందు మూడు మాసాల వరకూ గడువు ఉండేది. ఇప్పుడా అవకాశం లేదు. కేసుకి సంబంధించి ఆయన రెండేళ్ల గరిష్ట శిక్షకు పాత్రుడయ్యే విషయంలో కోర్టు పరిశీలించడానికి ఎక్కువ అవకాశంఉంది. ఈ విషయాలన్నీ బేరీజు వేసుకుని పార్లమెంట్ తొందరపడకుండా ఉండాల్సింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### స్టడీ టూర్‌లు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమపథకాలు అమలు చేయడానికి చాలా కృషి చేస్తుంది. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో వివిధ అంశాలను పరిశీలన చేయడానికి పరిశీలన బృందంలో ఎమ్మెల్యేలతోపాటుగా రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డిపట్టాపొందిన వివిధఅంశాలలో సమగ్రమైన పరిశోధన అనుభవం కలిగిన వారికి కూడా అవకాశాలు ఇవ్వాలి. ప్రత్యేకంగా పిహెచ్‌డిపట్టా పొందిన వారి చేత ప్రత్యేకమైన పరిశోధన స్టడీ టూర్లు నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'రాజకీయ పాళి'లో నలుగుతున్న పోలవరం

**14వ ఆర్థిక సంఘం సిఫార్సులతో ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయమని కేంద్రం ప్రకటించడం ఇది కొత్తకాదు. ఈ అంశంఎప్పుడో బహిర్గతమైంది. 2017లో ప్రత్యేకహోదా పొందిన రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీల కోసం కేంద్రమంత్రి వర్గ ఆమోదంతో ప్రత్యేకంగా నిధులు కేటాయించిన అంశమైనా దృష్టిలో పెట్టుకొని రాజ్యసభలో వైసిపి సభ్యులతో గట్టెక్కుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆ తరహాలోనే తమ రాష్ట్రానికి పారిశ్రామిక రాయితీలు ఇవ్వమని ఎందుకు అడగలేకున్నారు? ప్రత్యేకహోదా కేవలం హామీ మాత్రమైనా, చట్టబద్ధతగల పోలవరం ప్రాజెక్టు రెండవ డిపిఆర్ ఆమోదం గురించి కేంద్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిలదీయడంలేదు. ఏతావాతా జరిగిందేమంటే ముఖ్యమంత్రి తన బలహీనతలతో అటు పోలవరం, ఇటు ప్రత్యేకహోదా గాలికి వదిలేశారని భావించాలి.**



వి.శంకరయ్య

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమని ప్రకటించిన మరు రోజునే పోలవరం రిజర్వాయర్ కాకుండా ఒక బ్యారేజీగా మిగుల్చుతూ చట్ట సభసాక్షిగా కేంద్రమంత్రి ప్రకటించారు. గమనార్హమైన అంశమేమంటే ఆ రోజునే పోలవరం గురించి శాసన సభలో ముఖ్యమంత్రి అదే విధంగా ప్రకటన చేశారు. ఇద్దరూ కూడబలుకుకొని ఈ ప్రకటనలు చేసినట్లుంది. పోలవరం అంశంలో ఒక మెలికపెట్టి రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి భ్రమల్లో ఉంచేందుకు పూనుకున్నారు. తొలిదశలో కేంద్ర జలసంఘం నియమావళి మేరకు ప్రస్తుతం 41.15 మీటర్ల వరకే నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మాణం చేయబడుతుందని ఆ మేరకు 15వేల కోట్ల రూపాయలు ప్రధాన మంత్రిని కోరినట్లు ముఖ్యమంత్రి శాసనసభలో వెల్లడించారు. ఏ ప్రాజెక్టుగాని ఎన్ని దశల్లో నిర్మించినా ప్రాజెక్టు మొత్తం డిపిఆర్ ముందుగా ఆమోదించి తీరాలి. కర్ణాటకకు చెందిన జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం బడ్జెట్లో నిధులు కేటాయించిన అప్పర్ భద్రకు రెండవ డిపిఆర్ ఆమోదించారు. కాగా నదుల అనుసంధానంపేర చేపట్టిన కెన్ బెత్వా ప్రాజెక్టుకు తుది డిపిఆర్‌ను ఆమోదించి రెండు పథకాలకు బడ్జెట్‌లో కేంద్రం నిధులు కేటాయించింది. పోలవరం అంశంలో రెండవ డిపిఆర్ ఇంతవరకు తేలలేదు. ఏనాడు కేంద్రబడ్జెట్లో నిధులు కేటాయించలేదు. 2010-11 షెడ్యూల్ రేట్ల ప్రకారం 16,010.45 కోట్ల రూపాయల వ్యయంతో అప్పట్లో ప్లానింగ్ కమిషన్ పోలవరం ప్రాజెక్టు తొలి డిపిఆర్ ఆమోదించిన తర్వాత సవరించిన రెండవ డిపిఆర్ తదనుగుణంగా పెట్టుబడి అనుమతి జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినా కేంద్రం ఆమోదించలేదు. కేంద్ర జలవనరుల శాఖమంత్రి శాసనసభలో ముఖ్యమంత్రిగాని రెండవ డిపిఆర్ గురించి ప్రస్తావించలేదు. ఇది రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టడం కాదా? రెండవ డిపిఆర్ ఆమోదానికి సమయం పడుతుందని మాత్రం ముఖ్యమంత్రి చెప్పారు. రెండవ డిపిఆర్ ఆమోదం పెట్టుబడి అనుమతి పొంది దశలవారీగా పోలవరం నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రి చెప్పివుంటే సందేహించవలసి ఉండేది కాదు. 2010-11 షెడ్యూల్ రేట్ల ప్రకారం సాగునీటి వ్యయం 9,307.34 కాగా 2020లో తోక కోసి సున్నం పెట్టిన రివైజ్డ్ కాస్ట్ అంచనాల కమిటీ ప్రాజెక్టు పూర్తికావాలంటే 2017-18 షెడ్యూల్ రేట్ల ప్రకారం కేవలం సాగునీటి వ్యయం 35,950.16 కోట్లు అవసరమని చెబుతూ అదే సమయంలో కేంద్రమంత్రి వర్గం ఆమోదం మేరకు 2013-14 షెడ్యూల్ రేట్ల మేరకు 20,398.81 కోట్లుగా కేవలం సాగునీటి వ్యయంగా తేల్చి కేంద్ర ఆర్థికశాఖకు సమర్పించింది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పంపుతున్న బిల్లులను కేంద్ర ఆర్థికశాఖ 2013-14 రేట్ల ప్రకారం ఆమోదించి మిగిలిన మొత్తాన్ని తగ్గించి బిల్లులు చెల్లించుతోంది. అంటే ఈ పాటికే దాదాపు 12వేల కోట్లు కేంద్రం ఇచ్చినందున మరొక పదివేల కోట్లతో సరిపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది.గతంలో పదివేల కోట్లు కావాలని రాష్ట్రప్రభుత్వం కోరింది. తాజాగా కర్ణాటకలో కొత్తగా జాతీయ ప్రాజెక్టుగా చేపట్టిన అప్పర్ భద్రకు ఈ బడ్జెట్‌లో 5,300 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం మేరకు చట్టబద్ధత గల పోలవరం ఊసేఎత్తలేదు. వాస్తవంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒక అభిప్రాయానికి వచ్చి నీటి నిల్వ



సామర్థ్యం తగ్గించేందుకు సిద్ధమైనట్లుంది. పోలవరం నీటి నిల్వ సామర్థ్యం 41.15 (135 అడుగులు) మీటర్లకు పరిమితం చేస్తే 119.40 టియంసిలు నీరు అంటే డెడ్‌స్టోరేజ్ మాత్రం నిల్వ ఉంటాయి. 75.20 టియంసిలు లైవ్ స్టోరేజ్ గురించి మరచిపోవలసినదే. ఇవన్నీ ముందుగా తెలిసి కాబోలు ముఖ్యమంత్రి గతంలో విశాఖ తాగునీటికి పైపులైన్ ప్రతిపాదనతోపాటు పోలవరం నుండి ఎత్తిపోతలు పథకం ప్రతిపాదించారు. అంటే పోలవరం కుడి ఎడమ కాలువల్లో వరదరోజుల్లో తప్ప గ్రావెటీ ద్వారా నీళ్లు పారించడం మరచిపోవలసిందే. గమనార్హమైన అంశమేమంటే ఈ పాటికే స్పిల్‌వే 150 అడుగుల సామర్థ్యంతో నిర్మించినందున ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం తగ్గించగలరే గాని ప్రాజెక్టు ఎత్తు మాత్రం సాంకేతికంగా తగ్గించలేరు. గోదావరి ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పటి నుండే కృష్ణ నదిలో సాగర్ ఎగువ భాగంలో 80టియంసిల కృష్ణ నికరజలాలు ఎగువ రాష్ట్రాలు వాడుకోవచ్చు. ఈ వెసులుబాటు చూసుకొని కర్ణాటక అప్పర్ భద్రకు ఇందులో నుండి తమ వాటా అని కొంత నీరు చూపెట్టి కేంద్ర జలసంఘం వద్ద ఆమోదం పొందినది.సాగర్ ఎగువ భాగంలో తమ రాష్ట్రం ఉందని కర్ణాటక మహారాష్ట్రాల వాటా పోగా మిగిలిన 45 టియంసిలు తమకు చెందుతాయని తెలంగాణ వాదిస్తోంది. గోడ దెబ్బ చెంపదెబ్బ అంటే ఇదే. పోలవరం నీళ్లురావు. కృష్ణనదిలో ఎగువ రాష్ట్రాలు నికర జలాలు వాడుకోబోతున్నాయి. కాగా ప్రత్యేక హోదా అంశంలోనూ కేంద్ర ప్రభుత్వం తొలి నుండి దొంగాట సాగించింది. అంతక్రితం ప్రత్యేక హోదా ఇచ్చిన రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ ప్రతి పాదనలు చేస్తే జాతీయాభివృద్ధి మండలి ఆమోదంతో మంజూరు చేయగా ఆంధ్రప్రదేశ్ వచ్చేసరికి విభజన చట్టంలో లేదని కొన్నాళ్లు కాలయాపన చేసింది. ఈ లోపు 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు చూపెట్టి మొత్తంగా సున్నా చుట్టింది. 2015-16 ఆర్థిక సంవత్సరం కేంద్ర బడ్జెట్ సమయంలో 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలులోనికి వచ్చాయి.14వ ఆర్థికసంఘం ప్రత్యేకహోదా గల రాష్ట్రాలకు సాధారణ రాష్ట్రాలకు మధ్య తేడా లేకుండా సిఫార్సు చేసింది. అంతక్రితం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలను రద్దు చేసింది. కేంద్ర సాధారణ మద్దతు, ఇతర అదనపు కేంద్ర మద్దతు, ప్రత్యేక కేంద్ర మద్దతు, ప్రత్యేక ప్రణాళిక మద్దతులను రద్దు చేసి కేంద్ర పన్నుల వాటా లభించిన తర్వాత కూడా లోటు రాష్ట్రాలకు నిధులు కేటాయించింది. ఫలితంగా 2016లో ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీ కేంద్రం ప్రకటించింది. ఇవన్నీ తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను అప్పట్లో నిలదీశారు. ఇదిలావుండగా అప్పటివరకు ప్రత్యేకహోదా పొందుతున్న రాష్ట్రాలకు 2017నుండి 2027వరకు పది సంవత్సరాలకు పారిశ్రామిక రాయితీల కింద 27,144 కోట్లు కేంద్రమంత్రి వర్గం ఆమోదం పొంది ఆ రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించింది. ఇన్ని వాస్తవాలు కళ్లముందు ఉండగా 2019 ఎన్నికల్లో తనకు 25 మంది పార్లమెంటు సభ్యులను గెలిపించి ఇచ్చితే ప్రత్యేకహోదా తీసుకువస్తానని జగన్మోహన్ రెడ్డిఎలాచెప్పగలిగారు? 14వ ఆర్థిక సంఘం సిఫార్సులతో ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయమని కేంద్రం ప్రకటించడం ఇది కొత్తకాదు. ఈ అంశంఎప్పుడో బహిర్గతమైంది.2017లో ప్రత్యేకహోదా పొందిన రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీలు కోసం కేంద్రమంత్రి వర్గ ఆమోదంతో ప్రత్యేకంగా నిధులు కేటాయించిన అంశమైనా దృష్టిలో పెట్టుకొని రాజ్యసభలో వైసిపి సభ్యులతో గట్టెక్కుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆ తరహాలోనే తమ రాష్ట్రానికి పారిశ్రామిక రాయితీలు ఇవ్వమని ఎందుకు అడగలేకున్నారు? ప్రత్యేకహోదా కేవలం హామీ మాత్రమైనా చట్టబద్ధతగల పోలవరం ప్రాజెక్టు రెండవ డిపిఆర్ ఆమోదం గురించి కేంద్రాన్నిముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిలదీయడంలేదు. ఏతావాతా జరిగిందేమంటే ముఖ్యమంత్రి తన బలహీనతలతోఅటు పోలవరం,ఇటు ప్రత్యేకహోదా గాలికి వదిలేశారని భావించాలి. ●

# ఆర్థిక సుడిగుండంలో చిక్కిన పాకిస్థాన్



పతకమూరు దామోదర్‌ప్రసాద్

మన దాయాది దేశం ఇస్లామిక్ మతరాజ్యం పాకిస్థాన్ ప్రస్తుతం తీవ్ర రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయి దివాలా దిశలో ఉంది. భారత స్వాతంత్ర్య పోరాటం ఉధృతం కాగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వలసపాలనను వదులుకోక తప్పలేదు. స్వాతంత్ర్యం ప్రకటన చేసినా మతప్రాతిపదికగా దేశాన్ని ముస్లిం పాకిస్థాన్, హిందుస్తాన్‌లుగా చీల్చి రెండు దేశాల మధ్య ఆరని వైషమ్యజ్వాలను రగిలించారు. స్వాతంత్ర్యానంతరం భారత ప్రజాస్వామ్యవ్యవస్థ ఎన్ని లొసుగులున్నా చట్టబద్ధపాలన సాగిస్తూ రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించిం పురోగమిస్తుండగా పాకిస్థాన్ తీవ్ర మతవిద్వేషభావనలు, ఇస్లామిక్ ఉగ్రవాదశక్తుల హింసాకాండ, అంతఃకలహాలో కొట్టుమిట్టాడుతూ కునారిల్లుతోంది. భారత వ్యతిరేకతే ప్రధానంగా సైన్యం నీడలో ప్రజాస్వామ్యపునాదులు బలహీనపడి ప్రస్తుతం కుప్పకూలేస్థితికి చేరుకొంది. ఒకవైపు బెలూచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా చేయాలని బెలూచీల ఆందోళనలు, మరోవైపు సరిహద్దు రాష్ట్రం ఇస్లామిక్ మత తీవ్రవాద శక్తులకు నెలవై షియా, సున్నీ తెగల వైషమ్యాలకు ఆజ్యం పోసింది. తరచూ తీవ్రవాదశక్తులు బాంబు దాడులు, హింసాకాండలో వందలాది మంది హతువులవుతూనే ఉన్నారు. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా పాక్‌ను చేరదీసి ఆయుధ, ఆర్థిక సాయం అందించి భారత వ్యతిరేకతను పెంచిపోషించింది. అనేక యుద్ధాలకు కారణమైంది. సౌదీ అరేబియా, యూఏఇ తదితర ముస్లిం దేశాలు పాక్‌కు అవసరమైనప్పుడల్లా ఆర్థిక సాయం అందించి 'ఇస్లామిక్ అణుబాంబుతయారీకి తోడ్పడ్డాయి. తాజాగా చైనా బెల్డ్‌రోడ్, ఆర్థిక కారిడార్‌ల పేరుతో పాకిస్థాన్‌ను మచ్చిక చేసుకొని తన ఆర్థిక ప్రయోజనాలను నెరవేర్చుకుంటూ అరేబియా సముద్రం ద్వారా ఆఫ్రికా తదితర దేశాలకు దగ్గరి మార్గాలను ఏర్పరచుకుంటోంది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను ఎగదోస్తోంది. విఫల మత రాజ్యం పాకిస్థాన్ అడలేక మద్దెల ఒడు అన్నట్లు ప్రజాస్వామ్య వ్యవస్థల నిర్వహణ లో విఫలమై అనేక అంతర్జాతీయ వేదికలలో కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ భారత వ్యతిరేక విషాన్ని విరజిమ్ముతూ సొంత ప్రజలనే పక్కదోవ పట్టిస్తోంది. అనేక చిన్న దేశాలు సైతం ఆధునిక ప్రజాస్వామ్యవ్యవస్థలో పురోగమిస్తుండగా పాకిస్థాన్ మాత్రం ఇస్లామిక్ మతరాజ్యాంగ భారత వ్యతిరేకతే ధ్యేయంగా తన సైనిక, రక్షణ, వ్యయాన్ని పెంచి, ప్రజల సమస్యలను పరిష్కరిం చడంలో విఫలమై ఆర్థిక పతనావస్థకు చేరడం విచారకరం. పాక్ సైనిక నాయకత్వం గత పార్లమెంట్ ఎన్ని కలలో ప్రధాని నవాజ్ షరీఫ్ ముస్లింలీగ్‌ను కట్టడి చేయడానికి, ఎన్నికలలో రిగ్గింగ్‌కు తోడ్పడి ఇమ్రాన్‌ఖాన్ పార్టీ తెహ్రిక్ ఇ పాకిస్థాన్ పార్టీకి కృత్రిమ మెజారిటీ వచ్చేలా కుతంత్రాలు పన్ని, ఖాన్‌కు పాక్ ప్రధాని పదవి కట్టబెట్టింది.కొన్నాళ్లు సైనిక నాయకత్వం,ఇమ్రాన్ ఖాన్‌ల మధ్య సయోధ్య కొనసాగింది. సైనిక నేతలు పరిపాలనలో తలదూర్చి ఆజ్ఞలు జారీ చేస్తుండడం, గిట్టని ఇమ్రాన్‌ఖాన్ స్వతంత్ర వైఖరి నవలంబించడంతో పాక్ సైనిక నాయకత్వం ఈసారి పీపుల్స్ పార్టీ కూటమికి మద్దతిచ్చి నవాజ్‌షరీఫ్ సోద రుడు షాబాజ్ షరీఫ్‌ను ప్రధానిగా చేసింది. అయితే ఇమ్రాన్ ఖాన్‌కు పరిపాలనపై,ఆర్థికపరిస్థితి మెరుగుపరచడంపై తగినబాధ్యత వహించకపోవడంతో గత నాలుగేళ్లుగా పాక్ ఆర్థికపరిస్థితి క్షీణిస్తూ వస్తుందని అయితే ఈ పాపం తాజాగా ప్రధాని బాధ్యతలు చేపట్టిన షాబాజ్ షరీఫ్ ప్రభుత్వంపైపడి ప్రజల్లో ఆగ్రహం రగులుకొంది. ద్రవ్యోల్బణం, అధిక ధరలు, నిరుద్యోగం ఆర్థిక అసమానతలు పెచ్చుపెరగడం, జీవన ప్రమాణాలు క్షీణించడంతో పాక్ ప్రజల్లో దారిద్ర్యం పెరిగి బతుకు దుర్భరమవుతోంది. ఇందుకు ఇమ్రాన్ ఖాన్ అసమర్థ పాలనే ప్రధాన కారణం. కొన్ని విషయాలలో ఇమ్రాన్ స్వతంత్రించడం నచ్చక ఆయనను గద్దె దించి షాబాజ్ షరీఫ్‌ను ప్రధానిగా చేశారు. ఎవరైనా పాక్ ప్రధానులు కీలుబొమ్మలుగా ఉండాల్సిందేతప్ప స్వతంత్రంగా విధాన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛలేదు. పార్టీల నేతలు మాట వినకపోతే జియావుల్‌హక్ ముషారఫ్ వంటి సైనిక మంత్రులు స్వయంగా తామే దేశాధ్యక్షులై నిర్ణయాలు తీసుకోవడం చూశాం. అమెరికా అండతో పలుమార్లు ఈనియంతలు పరిపాలన చేయడం, యుద్ధాలకు దిగడం తెలిసిందే. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ఉద్యమకారులకు ఏది న్యాయం?

మోటె చిరంజీవి

కొత్త ఒకవింత, పాత ఒక రోత అనే సామెత చందంగా మారింది ఉద్యమకారుల పరిస్థితి. పార్టీలో అనేక పదవులు అనుభవిస్తున్న వారుకూడా ఉద్యమంలో చురుకుగా పాల్గొనలేకపోగా వ్యతిరేకించేవారే నేడు ఆయా పదవులలో వెలిగిపోతున్నారు. సీనియర్ల అనుభవాన్ని, పరిచయాలను పూర్తిస్థాయిలో పార్టీ వినియోగించుకోవడం వల్లనే అనేకమార్లు పార్టీఓటమిపాలు అవ్వడం అన్నది సత్యం. ఉద్యమంలో పోరాడిన వారికి ఎటువంటి పార్టీ పదవులు లేవు. పైరవికారులకు పదవులు,అధికారం, కాంట్రాక్టులు ఇలా అనేకరకాలుగా లాభపడుతున్నారు. ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులను సైతం వీరే చేజిక్కించుకుంటూ, వీరు చెప్పినవారికి మాత్రమే అనేక సొసైటీలకు డైరెక్టర్లుగా, ఛైర్మన్లుగా,మండల,జిల్లా, రాష్ట్రస్థాయి ఛైర్మన్ పదవులు వచ్చేలా చూసుకుంటున్నారు. అసలుసిసలు ఉద్యమనాయకుల ఊసెక్కడని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇకనైనా ఉద్యమకారులను చేరదీసి వాళ్లకి సముచితస్థానం కల్పిస్తేనే బిఆర్‌ఎస్ పార్టీకి మళ్లీవచ్చే ఎన్నికలలో మనుగడ ఉంటుంది. ఉద్యమనాయకుల నుండి ఎప్పుడు పిలుపు వచ్చినా యుద్ధానికి సిద్ధమైన సైనికులవలె ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలతో రాష్ట్రాన్ని స్తంభింపచేశారు.ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేశారు. మా తెలంగాణ మాకు కావాలంటూ నినాదాలతో హోరెత్తించారు. నీళ్లు, మా నిధులు, నియామకాలు అనే నినాదాలతో, ప్రత్యేక ఎజెండాతో తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేకమంది విద్యార్థులు, ఉద్యోగస్తులు, మేధావులు, కవులు, రచయితలు కళాకారులు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిఊది అనేక మంది ఉద్యమకారులు అసువులు బాసారు.వందలాది మంది ప్రజల బలిదానాల తర్వాత జూన్ 2వ తేదీన 2014న సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అనేక పోరాటల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది నాయకులు, కార్యకర్తలు తప్ప మెజారిటీ ఉద్యమనాయకులు,కార్యకర్తలు ప్రజలకు మొండిచెయ్యి ఎదురైంది.లాఠీలు, తూటాలకు ఎదురొడ్డి నిలిచి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేసిన ఉద్యమ నాయకులు తెలంగాణ రాష్ట్రంలో బతుకుదెరువు పోరాటం చేస్తున్నారు. నిజమైన ఉద్యమకారులు కంటికి కనిపించడం లేదు. రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి నెలకొంది. ఉద్యమాన్ని అవహేళన చేసినవారు,ఉద్యమానికి వెన్నుపోటు పొడిచినవారు, అసలు స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నవాళ్ల ఈరోజు పదవులను,అధికారాన్ని అనుభవించడం సిగ్గుచేటు. ఉద్యమకారులు ఎవరికి వారే ప్రత్యామ్నాయ మార్గాలను వెతికే పనిలోపడ్డారు. అందుకోసం ప్రధాన రాజకీయ పార్టీలవైపు మొగ్గుచూపెందుకు సిద్ధమవుతున్నారు.వీరితోపాటు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన నాయకులు సైతం నామినేటెడ్ పదవులు రాక అసంతృప్తిలో ఉన్నారు. ఉద్యమ పార్టీ అయిన టిఆర్‌ఎస్‌లో సుమారు 9ఏళ్లుగా చిన్నచిన్న స్థాయిలలో, పార్టీ హోదాలలో పనిచేసినప్పటికీ కీలకమైన నామినేటెడ్ పోస్టుల కోసంఎదురు చూస్తున్నారు కొందరు.మరి కొందరికి ఎటువంటి పదవులు



రాక ఇబ్బందిపడుతున్నారు. కానీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి, కాలం ముగిసే సమయం దగ్గర పడుతుంది. ఇప్పటికే రెండో దఫా అధికారంలోకి వచ్చిన టిఆర్‌ఎస్ నాలుగు వసంతాలు పూర్తి చేసుకొని ఐదవ వసంతంలోకి అడుగు పెట్టింది. భారత రాష్ట్రసమితిగా జాతీయ రాజకీయాల్లోకి చేరింది. మరికొన్ని నెలల్లో ఎన్నికలు రాను న్నాయి. పార్టీలో బలమైన నాయకులు పదవులు రాక వేరే పార్టీలవైపు చూస్తున్నారు. దీంతో తెలంగాణ ఉద్యమకారులు, పార్టీలోని అసంతృప్తివాదులు పదవులపై ఆశ పెట్టుకుని వచ్చిన వారు సైతం అసంతృప్తి సెగతో ఉన్నారు.వీరంతా ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలవైపు చూస్తున్నారు.ఎవరికి వారే యమునతీరే అన్నట్టుగా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రవర్తిస్తున్నారు. విద్యార్థి ఉద్యమనాయకులు, ఆర్థికంగా, మానసికంగా, సామాజికంగా ఇబ్బందిపడుతున్నారు. అంతేకాక ఉద్యమకారులపైన కేసులుపెట్టి వారిని హింసిస్తున్నారు కూడా. ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తప్ప ఏ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వలేదు.కనీసం ఎమ్మెల్యేల పరిధిలో ఉన్న దేవాలయాలు,మార్కెట్‌లు, గ్రంథాలయాలు, ఇతర వాటికి సంబం ధించిన పదవులను కూడా భర్తీచేయడంలేదు. కొంతమంది ప్రజా ప్రతినిధులు పైసలకోసం పదవులను అమ్ముకుంటున్నారన్న అపవాదు ఉంది. పక్కరాష్ట్రంలో సుమారుగా 140 రాష్ట్రస్థాయిఛైర్మన్‌లు, 1200పైగా డైరెక్టర్‌లను నియమిస్తే మన రాష్ట్రంలో అందులో సగం కూడా భర్తీ చేయలేదు. ఉద్యమకారులంతా నిరాశ,నిస్పృహలో ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు తమ సత్తాచాటాలని చూస్తున్నారు. ఇప్పుడుఅధికారంలో ఉందికదా అని ఎదురుచూస్తున్నారు. కేడర్‌ను కాపాడుకోలేని లీడర్ అవసరమా అని ఆలోచిస్తున్నారు.ఉద్యమ భావజాలం నుంచి ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనే ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందని రోధిస్తున్నారు. రాష్ట్రంలోనే న్యాయం చేయలేనివారు, దేశంలో ఏంన్యాయం చేస్తారని కెసిఆర్‌ను నిలదీస్తున్నారు. ప్రగతి భవన్‌లో ఉండే కెసిఆర్‌కు ఎమ్మెల్యేలుగానీ, మంత్రులు గాని ఉద్యమకారుల బయోడేటా పంపరు. వారు నామినేటెడ్ పోస్టు ఇవ్వరు అని, యుద్ధానికి సిద్ధం కావాలని ప్రణాళికతో సిద్ధమవుతున్నారు. నికాసైన ఉద్యమకారుల బయోడేటాను కూడా ఇంటెలిజెన్స్ ఇస్తుందా లేదా అనేది ఆలోచించాలి. ఉద్యమపార్టీ పోయి ఉద్యమద్రోహుల పార్టీగా అవతరించిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కూడా ఉద్యమకారుల ఊసే లేకుండా ప్రగతి భవన్ లోని కొంతమంది నాయకులు చెప్పినవారికి మాత్రమే నామినేటెడ్ పదవులు ఇస్తున్నారు. 20ఏళ్లుగా పార్టీకి పనిచేసినటువంటి వారికి ఉత్తచేతులు మిగిలాయని, అవసరానికి ఆదుకునే నాధుడే కరవయ్యాడని, ఇచ్చినవారికి మళ్లీమళ్లీ పదవులు ఇస్తూ వారికే పెద్దపీట వేస్తున్నారు తప్ప మిగతావారి గురించి ఆలోచించడం లేదు కెసిఆర్. ఉద్యమ సమయంలో నిజమైన ఉద్యమకారులు ఉన్నచోట నుండి ఒక్క రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మన్ కూడా రాలేదంటే ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉద్యమకారుల ఓట్లు అవసరం లేదా? ఉద్యమకారులతో పనిలేదా?అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు కొంతమంది. పదవులు వచ్చిన వారుమాత్రమే ఓటేస్తేనే ప్రభుత్వం ఏర్పడుతుందా అని ప్రభుత్వానికి కొంతమంది హెచ్చరికలు సైతంచేస్తున్నారు. ఇప్పటికీ పార్టీని నమ్ముకొని పనిచేసినటువంటి వారికి సముచిత స్థానం కల్పించి నామినేటెడ్ పదవులు ఇవ్వాలి. లేకపోతే రాబోయే కాలంలో పార్టీ పతనానికి కారణమవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ●

# నాలుగైదేళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద విమానయానరంగంగా భారత్




## కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

**బెంగళూరు, మార్చి 28:** భారత పౌర విమాన యానరంగం రానున్న నాలుగైదేళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా నిలుస్తుందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. బెంగ ళూరులో జరిగిన ఆశా సదస్సులో మాట్లాడుతూ పటిష్టమైన పైరవిమానయాన నెట్‌వర్క్ ఆశా వ్యవస్థతోనే సాధ్యం అవుతుందని, అందువల్లనే భారత్ వచ్చేదశాబ్దంలోనే భారత్ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా నిలుస్తుందన్నారు. ప్రస్తుతంప్రపంచంలో మూడో అతిపెద్ద దేశీయ మార్కెట్‌గా ఉన్నామని, 144 మిలియన్లమంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారన్నారు. దేశీయ, అంతార్జతీయ ప్రయాణీకుల రాకపోకలు రెండూ మదింపుచేస్తే ప్రపంచంలోనే ఏడో అతిపెద్ద మార్కెట్‌గా నిలిచామన్నారు. ప్రస్తుతం 20 కోట్లమంది రాకపోకలు సాగిస్తున్నట్లు తెలిపారు. భారత జనాభా 130 కోట్లు కాగా ఇప్పటికీ నాలుగునుంచి ఐదుశాతం మాత్రమే విమానయానంచేస్తున్నట్లు తేలిందని అన్నారు. ప్రస్తుతం విమానాల్లో భర్తీ శాతం 90నుంచి 95శాతంగా ఉందని, కొవిడ్‌కు ముందు కేవలం 80శాతం మాత్రమే ఉందన్నారు. అంతకుముందు మనకు విమానాలున్నా ప్రయాణీకులుండేవారు కాదని, ప్రస్తుతం మనకు ప్రయాణీకులు ఎక్కువమంది వస్తున్నారని, విమానాలు కొరతను ఎదుర్కొంటున్నామన్నారు. మనకు మరిన్ని విమానాలుకూడా అవసరం అవుతాయని, ప్రయాణీకులు ఎక్కువమంది విమానాల్లో అత్యంత త్వరగా చేరుకోగలమన్న భావన పెరగడమేనన్నారు. ప్రస్తుతం భారత్ విషేప్ రికవరీలో ఉందని మంత్రి పేర్కొన్నారు. రోజుకు 4.10 లక్షలమంది రాకపోకలు సాగిస్తున్నారని, హైసీజన్‌లో 4.55 లక్షలమంది ప్రయాణాలు చేస్తున్న నఆనరని అన్నారు. కొవిడ సీజన్‌కుముందు కంటే పదిశాతంపెరిగినట్లు కేంద్ర మంత్రి సింధియా వివరించారు. భారత్ గడచిన 65 ఏళ్లలో ఇప్పటివరకూ 74 ఎయిర్‌పోర్టులు నిర్మించిందని, గడచిన తొమ్మిదేళ్లలోనే 74 ఎయిర్‌పోర్టులు వచ్చాయన్నారు. వాటర్‌డ్రోమ్స్, హెలిపోర్టులు కూడా రెట్టింపు అయ్యాయని, 74 నుంచి 148కి పెరిగాయన్నారు. రానున్న నాలుగైఏళ్లలో మనం 200 నుంచి 220 ఎయిర్‌పోర్టులు, వాటర్‌డ్రోమ్‌లు, హెలిపోర్టులునిర్మించుకోగలుగుతామన్నారు. ఇంజనీరింగ్ నైపుణ్యం, మావనవనరుల సామర్థ్యంతోనే వైమానికరంగం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఉడాన్ పథకంతో 11.5 మిలియన్లమంది ఇప్పటివరకూ ప్రయాణించినట్లు తెలిపారు. ఇపుడు 11 ఎయిర్‌లైన్‌సంస్థలు ఉడాన్‌తో భాగస్వాములయ్యాయని, మరో మూడు కొత్త ప్రాంతీయ ఎయిర్‌ట్రాన్స్‌పోర్టు కంపెనీలుకూడా తోడువుతున్నట్లు తెలిపారు. 2030 నాటికి డ్రోన్లపరిశ్రమ రంగం మూడు లక్షలకోట్లకు పెరుగుతుందని ఆయన అన్నారు. అంతకుముందు డ్రోన్ల ఉత్పత్తికిగాను 72 అనుమతులు అవసరం అయ్యేవని ఇపుడు కేవలం ఐదురంగాలనుంచి అనుమతులు స్వీకరిస్తే సరిపోతుందన్నారు. ఇందుకోసం 120 కోట్ల ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలనుకూడా ప్రకటించామని ఇపుడు మూడు వేలకోట్ల టర్నోవర్‌కు ఈరంగంచ ఏరిందన్నారు. రానున్న ఐదేళ్లలో డ్రోన్ల పరిశ్రమరంగం 77వేల కోట్లకు పెరుగుతుందని ఆయన అంచనావేసారు. 2030 నాటికే మూడులక్షలకోట్ల టర్నోవర్‌కు చేరుతుందని, సుమారు మూడునుంచి నాలుగులక్షలమందికి ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే భారత్‌లో హెలికాప్టర్ రవాణాను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భారత్ లాంటి దేశంలో 280 హెలికాప్టర్లు ఉన్నాయని, బ్రెజిల్, అమెరికాల్లో అయితే నాలుగు వేలకుపైగా హెలికాప్టర్లున్నాయన్నారు. ఇప్పటికే హెలికాప్టర్ ఎమర్జెన్సీ సర్వీసులు ప్రారంభించామన్నారు. రోడ్డు రవాణా శాఖ సౌజన్యంతో రానున్న కాలంలో ఎక్స్‌ప్రెస్‌వేలన్నింటిౖపైనా హెలిపాడ్లు ఉంటాయని, ఆశా వ్యవస్థకోసం రానున్న కాలంలో వెర్టిపోర్టులు కూడా నిర్మాణం అవుతాయన్నారు.

# మా జోలికొస్తే అమెరికాను కూడా ధ్వంసం చేయగలం

## రష్యా హెచ్చరిక

**మాస్కో, మార్చి 28:** తమ దేశ ఉనికికి ప్రమాదమని భావిస్తే..అమెరికాసహా ఎలాంటి శక్తినైనా ధ్వంసం చేయగల అత్యాధునిక ఆయుధాలు తమ దగ్గర ఉన్నాయని రష్యా హెచ్చరించింది. యుద్ధం వస్తే..క్షణాల్లో క్షిపణులతో దాడి చేసి ప్రతిఘటించేందుకు కూడా సమయం ఇవ్వబోమన్న భ్రమల్లో అమెరికా రాజకీయ నాయకులున్నారని రష్యా ఎద్దేవా చేసింది.' రష్యా ఓపిగ్గా ఉంది. సైనికశక్తితో ఇతరులను కవ్వించాలని అనుకోవడంలేదు. అయితే, ఉనికికే ముప్పు ఎదురైతే..అమెరికాసహా ఎలాంటి వ్యతిరేక శక్తులనైనా ధ్వంసం చేయగల సత్తా మాకుంది' అని రష్యా భద్రతామండలి కార్యదర్శి నికోలోయ్ పత్రుషేవ్ హెచ్చరించారు. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ(ఐఎఇఎ) అధిపతి రఫెల్ గ్రాసీ కలిశారు. జపోరిజియా అణు విద్యుత్ కేంద్రంలో నెలకొన్న ప్రమాదకర పరిస్థితిపై జెలెన్‌స్కీకి వివరించారు. ప్లాంటులో పరిస్థితి మెరుగుపడటంలేదని, ఆ ప్రాంతమంతా సైనికులతో ఉండటం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉందని పేర్కొన్నారు. ఇటీవల ఆ విద్యుత్ కేంద్రానికి పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, డీజిల్ జనరేటర్లపై ఆధారపడాల్సి రావడాన్ని ప్రస్తావించారు. ఈవారంలో ప్లాంటును రఫెల్ గ్రాసీ సందర్శించనున్నారు. ప్రస్తుతం జపోరిజియా అణు విద్యుత్ కేంద్రం రష్యా సైన్యం ఆధీనంలో ఉందన్నది గమనార్హం.

# 68.34 కోట్లకుపెరిగిన వైరస్ కేసులు 68.27 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 28:** ప్రపంచదేశాలో ్లకరోనా కేసులు ఇప్పటికీ పెరుగుతున్నాయి. వివిధ రకాల వేరియంట్లు వెలుగులోకి వస్తూ ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.34 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.27 లక్షలమంది చనిపోయారు. మరో 40,096మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.76 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.29 లక్షలమందిచనిపోయారు. మరో 6451 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.43 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.20 లక్షలమందిచనిపోయారు. మరో 7307 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.58 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.51 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 15,555 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లమందికిపైగా కోలుకోగా మరో 5.21కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,646మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,70,083 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,606 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,28,243 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# అణ్వాయుధాలు పెంచుతామని కిమ్ బెదిరింపు!

**ప్యాంగ్యాంగ్, మార్చి 28:** ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ మరోసారి బెదిరింపులకు తెగబడ్డాడు. ఈ మేరకు కిమ్ మరిన్ని అణ్వాయుధాల ఉత్పత్తిని పెంచాలని, శక్తిమంతమైన ఆయుధాలను తయారు చేయాలని పిలుపునిచ్చాడు. గతంలో ఆయన మరిన్ని ఆయుధాలు పెంచుతానంటూ హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు దాన్నే నిజం చేస్తూ కిమ్ ఇలా ఆణ్వాయుధ సంస్థ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే తన అణ్వాయుధాలను ఎప్పుడైనా ఎక్కడైనా ఉపయోగించడానికి రెడీగా ఉండాలని చెప్పారు. మరింత ముందుచూపుతో అణు ఆయుధాలను తయారుచేసేలా అణు పదార్థాల ఉత్పత్తిని పెంచాలని ఆదేశించారు. మనం ఆయుధాలను దోషరహితంగా ముందుచూపుతో సిద్ధం



చేస్తే శత్రువు మనకు భయపడతాడని అన్నారు. తద్వారా దేశ సార్వభౌమాధికారాన్ని, వ్యవస్థను, ప్రజలను రెచ్చగొట్టే సాహసం చేయలేదని చెప్పారు. గతేడాది ఉత్తరకొరియా తిరుగులేని శక్తిగా ప్రకటించుకుంది. ప్రస్తుతం మరిన్ని అణ్వాయుధాల ఉత్పత్తికి పిలుపునిచ్చి తన మాటను నిజం చేసుకుంది. అమెరికా, దక్షిణ కొరియా ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించాలని షెడ్యూల్ ఖరారు చేసుకున్న నేపథ్యంలోనే ఉత్తరకొరియా నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. కాగా, ఇటీవలే ఉత్తరకొరియా తన అణ్వాయుధాలను వైవిధ్యపరిచేలా సరికొత్తగా నీటి అడుగున అణుదాడి చేసే డ్రోన్ సంబంధిత పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఇది సముద్రంలో సునామీ సృష్టించి తీర ప్రాంతాలను తుడిచిపెట్టేలా చేయడం లేదా నౌక స్థావరాలను ముంచేయడం వంటి విధ్వంసాలను సృష్టిస్తుంది.

# అగ్రదేశాల మధ్య అణు తూటాల రగడ

**వాషింగ్టన్, మార్చి 28:** ఉక్రెయిన్‌కు డిప్లీటెడ్ యురేనియంతో చేసిన తూటాలను సరఫరా చేస్తామన్న బ్రిటన్ ప్రకటన ప్రకంపనలు సృష్టిస్తోంది. దీనిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ నిప్పులుచెరిగారు. ఉక్రెయిన్‌కు అణు పరికరాలను అందిస్తున్నారని ఆరోపించారు. బ్రిటన్ గనుక వీటిని ఉక్రెయిన్‌కు అందిస్తే



తమదైన శైలిలో స్పందిస్తానని హెచ్చరించారు. యురేనియం అని పేరున్నంత మాత్రాన అవి అణ్వస్త్రాలు కావని బ్రిటన్ స్పష్టం చేస్తోంది. అవి పూర్తిగా సంప్రదాయ ఆయుధాలేనని వాదిస్తోంది. అణుఇంధనం, ఆయుధాల తయారీకి ఉపయోగించే శుద్ధ యురేనియం తయారీలో ఉప ఉత్పత్తిగా డిప్లీటెడ్ యురేనియం వస్తుంది. ఇది శుద్ధ యురేనియం కన్నా చాలా తక్కువ శక్తిని కలిగి ఉంటుంది. అణుబాంబులో జరిగే విచ్ఛిత్తి ప్రక్రియను ఇది కలిగించలేదు. ఈ పదార్థం చాలా మందంఆ, సీసం కన్నా దృఢంగా ఉంటుంది. ఈ లక్షణాల దృష్ట్యా దీన్ని శతఘ్ని, ట్యాంకు గుళ్ల తయారీలో వాడుతున్నారు. 1970 నుంచి అమెరికా డీయూతో కవచ ఛేదక తూటాలను తయారుచేయడం మొదలుపెట్టింది. ట్యాంక్ కవచాల తయారీలోనూ వాడుతోంది. ట్యాంక్ కిల్లర్‌గా పిలిచే ఎ10 విమానాలు ఈ తూటాలనే ప్రయోగిస్తున్నాయి. డీయూ ప్రధానంగా ఆల్ఫా రేణువులను వెలువరిస్తుంది. చర్మం గుండా చొచ్చుకెళ్లే అంత శక్తి వాటికి ఉండదు. అందువల్ల డీయూ చర్మానికి తగిలినా పెద్ద ప్రమాదంగా పరిగణించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. కాలినగాయాలు, తీవ్ర రేడియోధార్మిక ప్రభావం వంటివి చాలా అరుదని పేర్కొన్నారు. అయితే ఈ పదార్థంలో రసాయన విషతుల్యత ఎక్కువ. అందువల్ల దాని విషయంలో జాగ్రత్తలు అవసరమని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ హెచ్చరిస్తోంది. రేడియోధార్మిక ముప్పుగా కన్నా విషతుల్య రసాయనంగా దీన్ని ఎక్కువగా ఈ సంస్థ పరిగణిస్తోంది. శరీరంలోకి ప్రవేశించే డీయు రేణువలు చాలా వరకు విసర్జితాల ద్వారా బయటకు వెళ్లిపోతాయి. కొన్ని మాత్రం రక్తంలో కలిసే అవకాశం ఉంది. ఫలితంగా మూత్రపిండాలు దెబ్బతినవచ్చు. డీయూ తూటాలను గ్లౌజులు ధరించి మాత్రమే తాకాలని నిపుణులు చెబుతున్నారు. డీయూ షెల్స్‌ను 1991, 2003లో జరిగిన గల్ఫ్ యుద్ధాల్లో, కొసావోలో ఉపయోగించారు. వీటివల్ల ఆయా ప్రాంతాల్లో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2003లో ఇరాక్‌పై అమెరికా సాగించిన యుద్ధంలో దాదాపు 10 వేల రౌండ్ల డీయూ తూటాలు వాడినట్లు కథనాలు వచ్చాయి. జనావాసాల వద్ద కూడా వీటిని ప్రయోగించినట్లు తెలిపాయి. ఇరాక్‌లోని 300 ప్రదేశాల్లో డీయూ తూటాల అవశేషాలను గుర్తించారు. వీటిని శుభ్రం చేయడానికి అప్పట్లోనే కనీసం 30 మిలియన్ డాలర్లు అవుతుందని అంచనా వేశారు. డీయూ ఆయుధాల్లో చాలా వరకు అవెకా ఆయుధాల్లో చాలా వరకు అమెరికా ప్రయోగించగా మిగిలినవి సంకీర్ణ సేనలు వాడినట్లు భావిస్తున్నారు. ఇరాక్ యుద్ధంలో అమెరికా 300 టన్నుల డీయూ వాడినట్లు రష్యా అధికారులు ఆరోపించారు. దీనివల్ల ఇరాక్‌లోని ఫలూజా నగరంలో హిరోషిమా, నాగసాకీని మించిన స్థాయిలో రేడియేషన్ ఉందని పేర్కొన్నారు. ఈ నగరం రెండో చెర్నోబిల్‌గా మారిందన్నారు. మరోవైపు తాము ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యలకు డీయూ ఆయుధాలే కారణమా అని అమెరికాలో పలువురు మాజీ సైనికులు సందేహాలు లేవనెత్తుతున్నారు. ఇరాక్, కొసావోలో క్యాన్సర్ కేసులు బాగా పెరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

# ఆ బంగ్లాలో ఎన్నో జ్ఞాపకాలున్నాయి



## లోక్‌సభ సెక్రటేరియట్‌కు రాహుల్ సమాధానం

**న్యూఢిల్లీ, మార్చి 28:** అనర్హత వేటుకు గురైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలంటూ లోక్‌సభ సచివాలయం నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులపై రాహుల్ మంగళవారం స్పందించారు. అధికారుల ఆదేశాలను తాను తప్పకుండా పాటిస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు లోక్‌సభ సచివాలయ అధికారులు ఆయన లేఖ రాశారు. 'ఎ12-తుగ్లక్‌లేన్‌లోని నా నివాసాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ పంపిన లేఖ అందింది. అందుకు కృతజ్ఞతలు. ప్రజల తీర్పుతో నాలుగు సార్లు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై నేను ఈ బంగ్లాలో ఉన్నాను. ఇక్కడ నాకు చాలా ఆనందకర జ్ఞాపకాలున్నాయి. నా హక్కులకు భంగం కలుగకుండా, లేఖలో పేర్కొన్న విధంగా వ్యవహరించడానికి నేను ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను అది నా బాధ్యత. బంగ్లాను ఖాళీ చేస్తా" అని రాహుల్ తన లేఖలో వెల్లడించారు. పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్షపడటంతో రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఇటీవల లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసింది.

దీంతో నిబంధనల ప్రకారం, నెల రోజుల్లోపు అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే 12-తుగ్లక్‌లేక్‌లోని అధికార బంగ్లాను ఏప్రిల్ 22లోగా ఖాళీ చేయాలంటూ రాహుల్‌కు లోక్‌సభ హౌసింగ్ కమిటీ సోమవారం నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులపైనే రాహుల్ స్పందించారు. మరోవైపు లోక్‌సభ సభ్యుడిగా రాహుల్‌కు ఉండే ప్రయోజనాలన్నింటినీ కూడా అధికారులు పునఃపరిశీలిస్తున్నారు.

# జపాన్‌లో భారీ భూకంపం రిక్టరు స్కేలుపై 6.1 తీవ్రత

**టోక్యో, మార్చి 28:** జపాన్‌లో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై తీవ్రత 6.1గా నమోదైంది. ఉత్తర జపాన్‌లోని అమోరిలో 20 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు ఆ దేశ వాతావరణ సంస్థ తెలిపింది. అయితే భూకంపం కారణంగా ఏమైనా ప్రాణ, ఆస్తినష్టం సంభవించిందా? అనే విషయాలపై మాత్రం ఇంకా ఎలాంటి సమాచారం లేదు. భూకంప తీవ్రత భారీగా నమోదైనప్పటికీ అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు. 20 కిలోమీటర్లలోతున ఈ భూకంపం సంభవించిందని జపాన్ భూకంప అధ్యయన కేంద్రం తెలిపింది. జపాన్‌లోని ఉత్తర హోఖ్యాయిడో ద్వీపంలో నెలరోజుల్లోనే రెండోసారి భూకంపం సంభవించింది. ఈనెల 25వ తేదీ ఇదే ద్వీపంలో భూకంపంసంభవించింది. రిక్టర్‌స్కేలుపై 6.1తీవ్రత నమోదయింది. అంతకుముందు ఇదేనెలలో ఫుకుషిమాకు తూర్పుప్రాంతంలో 7.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. అదేప్రాంతంలో 11 ఏళ్లక్రితం జపాన్‌లో అతిపెద్ద భూకంపంసంభవించింది. ఈ భూకంపం వల్ల వేలాది కుటుంబాలకు నీళ్లు, విద్యుత్ లేకుండా పోయిందని అప్పట్లో జపాన్ ప్రభుత్వంప్రకటించింది. ఈ ఏడాదిజనవరి21వ తేదీ నైరుతి జపాన్‌లో భూకంపం వణికించింది. రిక్టర్‌స్కేలుపై 6.6 తీవ్రత నమోదయింది. 13 మంది తీవ్ర గాయాలు పాలయ్యారు. క్యూషు కోస్తాకు 45 మైళ్ల లోతున ఈ భూకంపం సంభవించిందని సీస్మలాజికల్ కేంద్రం అధికారులు ప్రకటించారు. జపాన్‌లో భూకంపాలు మామూలే అన్నట్లుగా మారింది. జపాన్ పసిఫిక్‌ప్రాంతంలో రింగ్ ఆఫ్‌ఫైర్‌గా ఉండటంతో ఎక్కువ భూకంపాలకు ఆస్కారం ఉంటుందని ఆగ్నేయాసియా ప్రాంత దేశాల్లో కూడా పసిఫిక్ బేసిన్‌లో ఈభూకంపాలు తరచు వస్తుంటాయని సీస్మాలాజికల్‌కేంద్రం ప్రకటించింది. ఇందుకోసం భవనాలను భూకంపాలను తట్టుకునేట్లుగా నిర్మించాలని జపాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అలాగే భూకంపాలను ఎదుర్కొనేందుకు సిద్ధంచేస్తూ దేశంలో తరచూ మాక్‌డ్రిల్స్ కూడా నిర్వహిస్తోంది.

# సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

## మక్కాకు వెళుతుండగా ఈ ఘోర ఘటన

## మంటల్లో 20 మంది మృతి, 30 మందికి గాయాలు

**రియాద్, మార్చి 28:** సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హజ్ యాత్రకు బయల్దేరిన భక్తుల బస్సు ఓ వంతెనను ఢీకొట్టింది. ఈ



దుర్ఘటనలో 20మంది చనిపోగా, మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో మరికొందరి పరిస్థితి కూడా విషమంగానే ఉందని అక్కడి అధికారులు తెలిపారు. హజ్ యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సు యెమెన్ సరిహద్దుల్లోని నైరుఇ ఆసిర్ ప్రావిన్స్ దగ్గర బ్రేకులు ఫెయిలవడంతో వంతెనను ఢీకొట్టింది. బస్సు వంతెనను ఢీకొట్టడంతో ఒక్కసారిగా బస్సులో మంటలు చెలరేగాయి. బస్సులోని ప్రయాణికులంతా ప్రాణభయంతో అరుపులు, కేకలు పెట్టారు. చూస్తుండగానే బస్సు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. లోపలున్న ప్రయాణికులు కొంతమంది చనిపోగా, కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించి గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందం స్పాట్‌కి చేరుకుంది. క్షతగాత్రుల్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించింది. చనిపోయిన వాళ్ల వివరాలను సేకరించి బంధువులకు అప్పగించింది. ప్రయాణికులంతా ఉమ్రా చేయడానికి మక్కాకు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. రంజాన్ పవిత్ర మాసంలో ఇంతటి ప్రమాదం జరగడం, ప్రాణనష్టం సంభవించడంపై అధికారులు విచారం వ్యక్తం చేస్తున్నారు.




# పక్కా ప్రణాళిక రచించి..మ్యాపుతో వచ్చి అమెరికాలో మరోసారి కాల్పులు, ఆరుగురు మృతి

**నాష్‌విల్, మార్చి 28:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. టెన్నిస్సే రాష్ట్రంలోని నాష్‌విల్‌లోని ఓ మిషినరీ పాఠశాలలో సోమవారం జరిగిన కాల్పుల్లో ముగ్గురు పిల్లలు సహా ఆరురుగు ప్రాణాలు కోల్పోయారు. ఆ ఘటనలో నిందితురాలు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పులకు తెగబడేందుకు ఆ వ్యక్తి ముందుగానే సిద్ధమైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తి పేరు ఆడ్రే హాలే(28) అని పోలీసులు గుర్తించారు. ఆ వ్యక్తి లింగమార్పిడి చికిత్స చేయించుకున్నట్లు తెలుస్తోంది. దాంతో పోలీసులు హాలేని 'ఆమె' అని సంబోధిస్తుండగా, లింక్డిన్ ప్రొఫైల్ మాత్రం పురుషుడిగా సూచిస్తోంది. ఇది ఆకస్మికంగా జరిగిన షూటింగ్ కాదని పోలీసులు వెల్లడించారు. భారీస్థాయిలో కాల్పులకు ప్రణాళిక రచించినట్లు ఆ వ్యక్తి వద్ద లభించిన మెనిఫెస్టో, మ్యాప్‌ను బట్టి తెలుస్తోందన్నారు. తన ప్రణాళికలో పాఠశాల ఒకటని, ఇంకా పలు ప్రాంతాల్లో కాల్పులు జరపాలనుకున్నట్లు చెప్పారు. ఒకపక్కగా ఉన్న ప్రవేశ ద్వారం నుంచి పాఠశాలలోకి ప్రవేశించి, కాల్పులు జరుపుతూ భవనంలోకి వెళ్లినట్లు తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1569 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,07,525

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1569 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,07,525కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో 4,41,65,703 మంది కోలుకోగా 10,981 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.



# 18 ఔషధ కంపెనీల లైసెన్సులు సస్పెన్షన్

## 26 కంపెనీలకు ఆరోగ్యశాఖ షోకాజ్ నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, మార్చి 28:** దేశంలో 18 ఫార్మాకంపెనీలు నాసి రకం మందులు ఉత్పత్తిచేస్తున్నట్లు విచారణలో రుజువుకావడంతో ఈ కంపెనీల లైసెన్సులను డిసిజిఐ రద్దుచేసింది. మొత్తం 26 కంపెనీలకు కేంద్ర ఆరోగ్యశాఖ ఇప్పటికే నోటీసులు జారీచేసింది. భారత్‌లో తయారయి విదేశీ మార్కెట్లలో విక్రయిస్తున్న మందులు ప్రమాదకరణంగానూ, ప్రాణహాని కలిగిస్తున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. భారత డ్రగ్ కంట్రోలర్ మొత్తం 76 కంపెనీల్లో తనిఖీలునిర్వహించారు. ఆకస్మిక తనిఖీలుకూడా కేంద్ర రాష్ట్ర బృందాలునిర్వహించాయి. అలాగే 20 రాష్ట్రాల్లో కఠిన చర్యలు కూడా తీసుకున్నాయి. ఈ కార్యాచరణ మొత్తం 15 రోజులపాటు కొనసాగింది. అనేక దేశాలనుంచి భారత్ తయారీ మందులు వాడినందువల్ల మరణాలు, తీవ్రస్థాయి అనారోగ్యం పాలయినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గతనెలలోనే గుజరాత్‌కేంద్రంగా ఉన్న ఫార్మాకంపెనీ జైడస్ లైఫ్‌సైన్సెస్ తాము ఉత్పత్తిచేసిన 55 వేల సీసాల జెనరిక్ మందును రీకాల్‌చేసింది. ఈ ఔషధాన్ని గౌట్ వ్యాధినివారణ చికిత్సలో వాడతారు. ఈ ఔషధం అమెరికా ఎఫ్‌డిఎప్రమాణాలకు లోబడి లేదని తేల్చింది. అలాగే ఢిల్లీ సమీపంలోని నోయిడాకు చెందిన ఫార్మాకంపెనీలో ముగ్గురు సిబ్బందిని కూడా అరెస్టుచేసారు. ఉజ్బెకిస్తాన్‌లో గత ఏడాది వారు తయారుచేసిన దగ్గుమందు వినియోగించడంవల్ల 18 మంది చిన్నారులు చనిపోయారని నిర్ధారణకు వచ్చారు. ఈ ముగ్గురు కల్తీ,నాసికరం మందులు తయారీ, విక్రయాలుచేస్తున్నట్లు డిసిజిఐ నిర్ధారించింది. కేంద్రం, ఉత్తరప్రదేశ్ డ్రగ్ అధికారులు మారియన్ బయోటెక్ ఉత్పత్తుల శాంపిల్స్‌ను తనిఖీచేసారు. వాటిలో 22 ఔషధాలు నిర్దేశిత ప్రమాణాలకు అనుగునంగా లేవని, కల్తీ లేదా ప్రమాదకరంగా ఉన్నట్లు తేల్చింది. ఫిబ్రవరిలోకూడా చెన్నై కేంద్రంగా కొనసాగుతున్న ఒక ఫార్మా కంపెనీ తయారీ కంటి చుక్కలమందుపై అమెరికా ఆరోగ్యశాఖ అధికారులు ఫిర్యాదులుచేసారు.

దీనితో కంపెనీ ఉత్పత్తిని సస్పెండ్‌చేసారు. ఈచుక్కలమందులో బ్యాక్టీరియాను నివారించగలిగే లక్షణాలు లేవని, కల్తీ ఉందని అమెరికా వెల్లడించింది. దీనివల్ల కొందరికి కంటిచూపు నశించిందని, ఒకరు చనిపోయినట్లు తేల్చింది. చెన్నై కంపెనీ గ్లోబల్ ఫార్మా ఎజ్రికేర్ ఆర్టిఫిషియల్ టియర్స్ కంటిచుక్కలమందును ఉత్పత్తిచేసింది. దీన్ని వినియోగించిన అమెరికాలో కొందరు బాధితులకు స్యూడోమోనాస్ ఏరూగినోసా సంక్రించి 55 మందికి కంటిచూపుపై తీవ్ర ప్రభావంచూపించిందని అమెరికా భారత్‌కు స్పష్టంచేసింది.

# సావర్కర్‌పై కాంగ్రెస్, శివసేన మధ్య రాజీ

## ఎన్సీపి అధినేత శరద్‌పవార్ సూచనతో..

**ముంబయి, మార్చి 28:** మహారాష్ట్రలోని మహా వికాస్ అఘాడీ(ఎంవిఎ)లో భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్ వర్గం) మధ్య హిందూ సిద్ధాంతకర్త సావర్కర్ అంశం విభేదాలకు కారణమైంది. 'మా దేవుడైన సావర్కర్‌ను అవమానిస్తే సహించబోం' అంటూ మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌థాక్రే ఆగ్రహం వ్యక్తం చేశారు. సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఉద్ధవ్ ఆ విధంగా



స్పందించారు. ప్రస్తుతం ఈ వివాదం సమసిపోయినట్లేనని తెలుస్తోంది. 'మేం రాహుల్‌గాంధీతో మాట్లాడాం. మా పోరాటం మోడీతో..సావర్కర్‌తో కాదు' అని ఉద్ధవ్ వర్గం శివసేన నేత సంజయ్‌రౌత్ అన్నారు. దీనిపై ఉద్ధవ్‌కు రాహుల్ ఫోన్ చేశారని తెలిపారు. సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో మంచి విషయాలు చర్చించుకున్నాం. మా బంధం మెరుగ్గా ఉంది అని రౌత్ అన్నారు. ఖర్గే నివాసంలో జరిగిన సమావేశం గురించి రౌత్ ప్రస్తావించారు. అంతకుముందు పార్లమెంట్‌లోని ఖర్గే చాంబర్‌లో జరిగిన ప్రతిపక్షాల సమావేశంలో ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ కాంగ్రెస్ నేతలకు సావర్కర్ విషయంలో కొన్ని సూచనలు చేశారు. మహారాష్ట్రలో సావర్కర్‌ను ప్రజలు ఆరాధిస్తారని, ఆయణ్ని విమర్శించడం వల్ల ప్రతిపక్షాల కూటమికి ప్రయోజనం ఉండదని పవార్ సూచించారు. సావర్కర్ ఆర్‌ఎస్‌ఎస్ సభ్యుడు కాదని కూడా పవార్ గుర్తు చేశారు. ప్రతిపక్షాలు పోరాడాల్సింది మోడీతో, బిజెపితోనేనని రాహుల్‌కు పవార్ సూచించినట్లు తెలుస్తోంది. ఖర్గే చాంబర్‌లో జరిగిన సమావేశానికి 17 పార్టీల సభ్యులు హాజరు కాగా, రాహుల్ వ్యాఖ్యల నేపథ్యంలో శివసేన ఉద్ధవ్ వర్గం నేతలు హాజరు కాలేదు. రాహుల్, సోనియా ఆ సమావేశంలో పాల్గొన్నారు.

# వడదెబ్బతో విద్యార్థి మృతి - రూ.115 కోట్లు పరిహారం చెల్లించిన యాజమాన్యం

**వాషింగ్టన్, మార్చి 28:** వడదెబ్బ తగిలి దాహంతో ఉన్న విద్యార్థికి గుక్కెడు నీళ్లు ఇవ్వడానికి యూనివర్సిటీ యాజమాన్యం నిరాకరించింది. దప్పిక తీర్చుకోవడం కోసం నీళ్లు అందించమని ప్రాధేయపడిని ఒక్క చుక్క కూడా అందించలేదు. దీంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. తమ కుమారుడి మరణానికి యూనివర్సిటీ యాజమాన్యమే కారణమంటూ బాధిత కుటుంబం భారీ నష్టపరిహారం కోరింది. వివరాల్లోకి వెళితే అమెరికాలోని కెంటకీ యూనివర్సిటీలో 2020లో రెజ్లింగ్‌కు సంబంధించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి బ్రేస్ అనే 20 యేళ్ల యువకుడు పాల్గొన్నాడు. రెజ్లింగ్ శిక్షణలో వడదెబ్బకు గురైన బ్రేస్ అస్వస్థతకు గురయ్యాడు. దాహం తీర్చుకోవడం కోసం నీళ్లు అడిగితే అక్కడున్న కోచ్‌లు నిరాకరించారు. ఇదంతా శిక్షణలో భాగమని, బ్రేస్‌కు మరెవ్వరూ నీళ్లి వ్వద్దంటూ కోచ్‌లు అడ్డుకున్నారు. డీహైడ్రేషన్‌కు గురైన బ్రేస్ మరణించాడు. కుమారుడి మరణానికి యూనివర్సిటీ యాజమాన్యమే కారణమని, తమ కుమారుడి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే మృతి చెందాడంటూ కుటుంబసభ్యులు కోర్టులో దావా వేశారు. దీంతో సదరు యూనివర్సిటీ 14 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించేందుకు అంగీకరించింది. అంటే భారత్ కరెన్సీలో రూ.115 కోట్లు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## శిథిలావస్థలో పశు వైద్య కేంద్రాలు - పట్టించుకోని అధికారులు - తడిసిపోతున్న మందులు

# భయం భయంగా బ్రతుకుతున్న సిబ్బంది



ముసునూరు మార్చి 28 ప్రభాతవార్త: పశువైద్య కేంద్రాలు నిర్మించి చాలా సంవత్సరాలు గడవడంతో మండలంలో చాలా పశు వైద్య కేంద్రాలు శిథిలావస్థకు చేరాయి. గత 50 సంవత్సరాలకు పైగా ఈ భవనాలు నిర్మించిన కావడంతో స్లాబు పై పెచ్చులు ఊడిపోయి, విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై పడుతున్నాయి. వర్షం వచ్చినప్పుడు వర్షం నీరు కారటం వల్ల మందులు కూడా తడిసిపోతున్నాయి. ప్రధానంగా రమణక్కపేట చెక్కపల్లి పశు వైద్యశాలలు చాలా ప్రమాదకరంగా మారాయి. చెక్కపల్లి లో కూలిపోయే పరిస్థితిలో పశువైద్య కేంద్రం కొనసాగుతుంది. వర్షం వచ్చినప్పుడు ఆస్పత్రి భవనం నుంచి నీళ్లు రావడం వల్ల వైద్యశాలలో ఉన్న మందులు కూడా తడిసిపోతున్నాయని, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలో మందులతో పాటు, సెన్సస్ ఇతర రికార్డులు, తడిసిపోతున్నాయని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు భవనంలోకి వచ్చిన వర్షం నీటిని వైద్య సిబ్బంది బకెట్లతో బయటకు పోస్తున్నారు. వర్షం వచ్చినప్పుడు పశువులకు వైద్యం చేయటానికి కూడా వీలుపడటం లేదు. ఈ వైద్యశాలకు లోపూడి, బాసవరప్పాడు, సోమవరం, అక్కిరెడ్డిగూడెం, సూరేపల్లి పరిసర గ్రామాల నుంచి రైతులు తమ పశువులను వైద్యానికి తోలుకు వస్తారు. ఆస్పత్రి భవనం ఎప్పుడు మీద పడిపోతుందో అనే భయంతో ఆస్పత్రి సిబ్బంది తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ బ్రతుకుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆస్పత్రి కోసం నూతన భవనాన్ని నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండల వ్యాప్తంగా రమణక్కపేట, మండల కేంద్రమైన ముసునూరు , కొర్లగుంట, చిల్లబోయినపల్లి, గ్రామాలలో కూడా పశువైద్యశాల భవనాలు కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయి. అయినప్పటికీ గత్యంతరం లేని పరిస్థితుల్లో సిబ్బంది ప్రమాదకరంగా ఉన్న ఆ శిథిల భవనాలలోనే విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో సచివాలయాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. వాటితో పాటు పశు వైద్య భవనాలు కూడా గ్రామాలలో నిర్మాణాలు చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం ఎక్కువగా ఉంటుంది. గొర్రెలు, మేకలు పెంపకం దారులకు కూడా ఆస్పత్రి సౌకర్యాలు మెరుగైన విధంగా సేవలు అందించవచ్చు. కనీసం ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు, నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు వారి నిధులతో అయినా మండలంలో పశువైద్యశాలలు నిర్మించాలని మండల ప్రజలు వారి వారిని కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకట్ కూడా మండలంలో శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాలలను పరిశీలించి నూతన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వ్యయం చేసి మందులు కొనుగోలు చేసి శిథిలావస్థలో ఉన్న భవనాలలో నిలువ ఉంచడం వలన అవి వర్షానికి తడిసిపోయి పనికిరాకుండా పోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

## 104 వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డిఎన్ఆర్




కైకలూరు మార్చి 28 (ప్రభాతవార్త) ప్రజలకు ఇంటివద్దనే వైద్యసేవలు అందించే ప్రక్రియను మరింత వేగవంతం చేసే క్రమంలో ప్రభుత్వం ఒక్కొక్క పిహెచ్ సి పరిధిలో ఒక్కో 104 వాహనాన్ని అందుబాటులో కి తేవడం సంతోషకరమైన విషయం అని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు.మంగళవారం ఉదయం కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద నూతనంగా కైకలూరు నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిన మూడు 104 వాహనాలకు ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి...వైద్య పరీక్షలు చేయించుకుని... జెండా ఊపి...వాహనాలను ప్రారంభించారు. పేద బడుగు బలహీన వర్గాలందరికి వైద్యం అందుబాటులో ఉండాలనే మంచి ఉ దేశ్యంతో జగనన్న తీసుకున్న నిర్ణయం ఈ వాహనాల పెంపు అని అన్నారు. కైకలూరు నియోజకవర్గ పరిధిలో ప్రతి సచివాలయం దగ్గర ఈ సేవలను వినియోగించు కోవాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జగనన్నకు కైకలూరు నియోజకవర్గం ప్రజల తరుపున, తన తరుపున, తన కుటుంబం తరుపున..నియోజకవర్గ వైఎస్సార్ కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ప్రపంచ ఓరల్ హెల్త్ డే సందర్భంగా జరిపిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్,సర్పంచ్ నవరత్న కుమారి, మండల వైకాపా అధ్యక్షులు భట్రాజు శివాజీ, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు దూలం వీర శ్యామ్ ఫణికుమార్,మీగడ వెంకట కృష్ణారావు, నెక్కల శ్యామల, చిన తాడినాడ సర్పంచ్ గండికోట ఏసుబాబు,వైస్ చైర్మన్ జంపన కొండరాజు, నాయకులు నిమ్మల సాయి, దండే రవిప్రకాష్, కూనవరపు సతీష్, సమయం రామాంజనేయులు, బోడిచర్ల సురేష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాంబాబు,వైద్యులు డా.శివశంకర్,డా. హేమలత, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశవర్కర్స్, 104 సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఎండలు ముదురుతున్నాయి. దాహం పెరుగు తోంది .మరోవైపు వ్యాధులు కూడా విజృంభిస్తున్నాయి .దీంతో కొబ్బరి బొండాలు గిరాకీ పెరిగింది .కోనసీమ కోస్తా ప్రాంతాలలో బొండం 20 కే దొరుకుతున్న నగరాల్లో మాత్రం 40 నుండి 50 రూపాయలు పలుకుతుంది .ఎండలతోపాటు కొబ్బరి నీళ్ళు కూడా గాయకం అయ్యాయి. నరసాపురం.... ప్రభాతవార్త

## నివాసప్రాంతాలు, వ్యవసాయభూములు ఒకే సారి రీసర్వేచేయాలి




భీమవరం మార్చి 28 ప్రభాతవార్త : రీసర్వే వ్యవసాయ భూములు, నివాస ప్రాంతాలు ఒకేసారి రీ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి .ప్రశాంతి ఆకివీడు మండల అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఆకివీడు మండలంలో జరుగుతున్న రీ సర్వే పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రీ సర్వే పనుల పై ప్రతిరోజు సర్వేయర్ , విఆర్ఓ లను సమీక్షించాలని కలెక్టర్ సూచించారు . రీ సర్వే లో భాగంగా గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లు, చెక్ పాయింట్లను కచ్చితంగా గుర్తించి పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూటింగ్ నోటీసులు , గ్రౌండ్ వెలిడేషన్ నోటీసులు విధిగా అందజేయాలని , పట్టాదార్ పాస్ పుస్తకం తీసుకొని దాని ప్రకారం ల్యాండ్ ను గుర్తించాలని, డాక్యుమెంటేషన్ , గ్రౌండ్ వాలిడేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు .ఆకివీడు మండలం రీ సర్వే పనులలో వెనుకబడి ఉందని కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. రీ సర్వే లో భాగంగా ప్రతి అంగుళం భూమిని గుర్తించి రికార్డు చేయడం జరుగు తుందని, అదేవిధంగా ప్రతి రైతు యొక్క జిరాయితీ భూమిని పక్కాగా సర్వే నిర్వహించి రికార్డులు తయారు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు.రీ సర్వేఅధికారులు , టెక్నికల్ సిబ్బంది కలిసి కట్టుగా పనిచేసి నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రగతిని చూపాలని జిల్లా కలెక్టరు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎం .సూర్య తేజ, ఆకివీడు తహశీల్దారు యన్. వేంకటేశ్వర రావు, మండల సర్వేయర్లు,సచివాలయ సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

## గంజాయి మహమ్మారికి జాతి నిర్వీర్యం'

గోపాలపురం మార్చి 28, (ప్రభాతవార్త) : రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తుంటే జగన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తోందని గోపాలపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మద్దిపాటి వెంకట్రాజు ఆరోపించారు. భారతదేశంలో గంజాయి ఎక్కడ పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రరాష్ట్రంలోనే ఉంటున్నాయని ఇది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సిగ్గుచేటయినా విషయమని విమర్శించారు. గంజాయి మత్తుకు యువత బానిసలైపోతూ జాతి యావత్తు నిర్వీర్యం అయిపోతుంటే అధికార యంత్రాంగం మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారని వెంకట్రాజు పేర్కొన్నారు. జగన్ అధికారంలో వచ్చాక గంజాయి వ్యాపారం విచ్చలవిడిగా పెరిగిపోయిందని దానిని సమూలంగా నిర్మూలించేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని అందుకు యువతకూడ కలిసి వస్తే పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ నంబర్ 1గా ఉందని చెప్పారు. అభివృద్ధి, ఉపాధి వంటి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుంచారని చెప్పారు. అయితే జగన్ రెడ్డి వచ్చాక మాత్రం ఆంధ్రరాష్ట్రం అప్పుల రాష్ట్రంగా తయ్యారయిందని హత్యలు, అరాచకాలు, దౌర్జన్యాలు చేయడంలో రాష్ట్రం నంబర్ 1గా నిలిచిందని వెంకట్రాజు దుయ్యబట్టారు.

## నేడు శ్రీ పెద్దింటి అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు




కైకలూరు మార్చి 28 (ప్రభాతవార్త): మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి ఆలయ హుండీ లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణు గోపాలరావు మంగళవారం తెలిపారు. జాతర ఉత్సవముల అనంతరం శ్రీ అమ్మవారి దేవస్థానం నందు నెలకొల్పబడిన హుండీలను ఈ నెల 29వ తేదీ బుధవారం ఉదయం గం. 10.00 లకు తనిఖీ అధికారి దేవదాయ ధర్మదాయ శాఖ, గుడివాడ వారి పర్యవేక్షణలో, సదరు ధర్మకర్తల మండలి ఛైర్మన్ మరియు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది సమక్షంలో హుండీలు తెరిచి భక్తులు సమర్పించిన కానుకలు మ్రొక్కు బడులను లెక్కించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గలవారు లెక్కింపులో డ్రస్ కోడ్ తో పాల్గొవాలని ఆలయ కార్యనిర్వహణాధికారి కె. వి. గోపాల రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

.తణుకు – ప్రభాత వార్త :అనుమానాస్పద స్థితిలో ఊరి వేసుకొని వివాహ స్త్రీ మృతి చెందింది. తణుకు పట్టణం కొండాలమ్మ పుంత రోడ్డులో యాళ్ల ఉమాదేవి 6 నెలల క్రితం భర్త రాంబాబు తో విడాకులు తీసుకుంది. భార్యాభర్తలు ఇద్దరూ విడివిడిగా ఉ ంటున్నారు.ఉమాదేవి టైలరింగ్ షాపు నడుపుకుంటుంది. ఈ రోజు ఉదయం 9 –10 గంటలకు మృతురాలు ఉరివేసుకున్నట్టు అంబటి రవిచంద్ర చూసి తల్లి కి ఈ విషయాన్ని తెలిపారు . కృష్ణుడు గుడి వద్ద గల మృతుని తల్లి వీర వరపు వరలక్ష్మి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసు నమోదు చేసి కేసును నమోదుచేశారు. .టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గేట్ లో మెరిసిన ఏపీ నిట్ విద్యార్థులు- విద్యార్థులను అభినందించిన డీన్ అకడమిక్ డాక్టర్ కురుమయ్య



తాడేపల్లిగూడెం. ప్రభాతవార్త : గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్) పరీక్షా ఫలితాల్లో ఏపీ నిట్ విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులతో మెరిశారు. సంస్థలో ఆఖరి సంవత్సరం చదువుతున్న బొలిశెట్టి మణికంఠ సూడాల్ (సివిల్) 2, డి.సాయి వెంకట్ (బయో టెక్నాలజీ) 13, ఒరుగంటి రోహిత్ (ఈసీఈ) 21, లుబుహిత్ బీషేన్(సివిల్) 83, రామిరెడ్డి వెంకట సాయిరెడ్డి (బయో టెక్నాలజీ) 93వ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. గేట్ పరీక్షలో అద్భుత ప్రతిభను కనబరిచి మొత్తం 100 మంది అర్హత సాధించగా, వీరిలో 100లోపు ర్యాంకులను 5గురు, వెయ్యిలోపు ర్యాంకులను 20 మంది విద్యార్థులు పొందారు. విభాగాలవారీగా బయో టెక్నాలజీలో 8, సివిల్ లో 20, సీఎస్ఈలో 8, ఈఈఈలో 16 ఈసీఈలో 20, మెకానికల్ ఇంజనీరింగ్ లో 10, కెమికల్ ఇంజనీరింగ్ లో 9, ఎం.ఎం.ఈ లో 9 మంది చొప్పున ఉన్నారు. వీరిని డీన్ అకడమిక్ డాక్టర్ టి.కురుమయ్య మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యారులకు ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే , రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి అభినందనలు తెలియజేశారని చెప్పారు. సంస్థలో చదువుకుంటున్న విద్యార్థుల సౌలభ్యం కోసం ఎక్కడా రాజీపడకుంటా అనుభవజ్ఞులైన ఆచార్యులతో నాణ్యమైన, ఉత్తమమైన విద్యా బోధనను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కొలువులు సాధించటంతో పాటు దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించదానికి ఈ ర్యాంకులు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులునింపేవి విద్య, నైపుణ్యాలేనని తెలిపారు. విద్యార్థులు సంకల్పమే ఆయుధంగా, విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. దేశ, విదేశాల్లో సైతం ఉద్యగ, వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవటమే ధ్యేయంగా విద్యార్థులకు వివిధ రంగాల్లో నిష్ణాతులైన నిపుణులతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటుచేసి పోటీ పరీక్షల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఎస్సి, ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్ వినోత్ కుమార్ రాజా మాట్లాడుతూ సంస్థలో చదువుకుంటున్న విద్యార్థులకు 2018 నుంచి ఏటా ఉచిత గేట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ర్యాంకులు పొందినవారిని తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించి సంస్థకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ లు డాక్టర్ జి.ఆర్.కె.శాస్త్రి, డాక్టర్ జీబి వీరేశ్ కుమార్ , డాక్టర్ ఎన్.జయరామ్, విభాగాధిపతులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ఎస్.భరణి ధరణ్, డాక్టర్ టి.జగన్ మోహనరావు, డాక్టర్ బాబురావు, డాక్టర్ సునీల్, డాక్టర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## వరిపై విజృంభించిన ముడత



నరసాపురం – ప్రభాతవార్త : వరిపంటపై తెగుళ్ళు రోజురోజుకూ పెరుగుతున్నాయని వాతావరణంలో వచ్చిన మార్పులే ఇందుకు కారణమని రైతులు ఆందోళన చెందుతున్నారు. మంచు అకాల వర్షాలు మబ్బులు వరిపంట ఆఖరిదశలో కబళించడంతో తెగుళ్ళు కూడా ఒకదాని వెంట ఒకటి పెరుగుతున్నాయి. ముడత తెగులు వల్ల ఎక్కువగా నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. డెల్టాలో కొన్ని ప్రాంతాల్లో కోతలు చేపట్టగా ఎక్కువభాగం ఏప్రిల్ 2వ పక్షం నుండి కోతలు మొదలయ్యే అవకాశముంది. మంగు తెగులు కూడా విపరీతంగా పెరుగుతోంది. చేలల్లో నీరు తీయకపోవడం కుళ్ళునీరు వల్ల కాండం కుళ్ళు తెగులు పెరగడం జరుగుతోంది. దోమ కూడా రోజురోజుకూ పెరుగుతోందని ఎకరానికి రెండు నుండి మూడు వేలు ఖర్చుపెట్టి మందులు పిచికారీ చేయవలసివస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ముడత వల్ల ధాన్యం దిగుబడి తగ్గుతుందని రైతులు తెలిపారు. కోతలు పట్టే సమయంలో ఈ విధంగా తెగుళ్ల రావడంతో రైతులు నిరాశగావున్నారు.

## రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం



నరసాపురం – ప్రభాతవార్త :దేశంలో అనేక రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోలు సమస్య తీవ్రంగావున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చొరవతో సారవా, దాళ్వా పంటల కొనుగోళు ల్లో ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో రైతుకు వెన్నంటివున్నదని వ్యవసాయదారులు ఇబ్బందిపడకూడదనే లక్ష్యంతో పనిచేస్తోందని రైతు భరోసా వంటి పథకాల్లోనూ ప్రతి రాయితీల్లోనూ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా పేరుపడిందని నరసాపురం సొసైటీ అధ్యక్షులు షేక్ బుల్లి మస్తాన్ అన్నారు. మంగళవారం నరసాపురం సొసైటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నరసాపురం సొసైటీ ద్వారా రైతులకు అందించిన రుణాలను ఎరువులు విత్తనాలు తదితర సౌకర్యాలను ఈ సందర్భంగా అధ్యక్షులు వివరించారు. సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వదు కలెక్టర్ ప్రశాంతి హెచ్చరిక



ఆకివీడు ప్రభాతవార్త : రీసర్వే పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసి మంచి ఫలితాలు సాంధించాలని,ఏక్కడ ఏటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా ఇంటర్ మీడియట్ పరీక్షలు నిర్వహించాని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు...మంగళవారం ఆకివీడు మండలం తరటావ రీ సర్వే పనులను ,ఆకివీడు కార్తికేయ జూనియర్ కాలేజి ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రీ సర్వే లో భాగంగా గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లు, చెక్ పాయింట్లను కచ్చితంగా గుర్తించి పనులు వేగవంతం చేయాలన్నారు.రీ సర్వే పనులు వెనుకబడి ఉన్నాయని కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. సర్వే లో భాగంగా ప్రతి అంగుళం ప్రభుత్వ భూమిని గుర్తించి రికార్డు చేయడం జరుగు తుందని, అదేవిధంగా ప్రతి రైతు యొక్క జిరాయితీ భూమిని పక్కాగా సర్వే నిర్వహించి రికార్డులు తయారు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు.రీ సర్వేఅధికారులు , టెక్నికల్ సిబ్బంది కలసి కట్టుగా పనిచేసి నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రగతిని చూపాలని జిల్లా కలెక్టరు సూచించారు.

**ఆకివీడు కార్తికేయ జూనియర్ కాలేజి ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టరు...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో ఏటువంటి లోపాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షల నిర్వహణ అంతా సిసి టీవీలతో పర్యవేక్షణను జిల్లా కలెక్టరు స్వయంగా పరిశీలించారు. వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రంలో ప్రతి రూమ్ వద్ద త్రాగునీరు ఏర్పాటును,తది తర మౌళిక సదుపాయాలను ఆమె పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి ఓ ఆర్ యస్ , తది తర అత్యవసర మందులు ఉన్నవి లేనివి పరిశీలించి జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరు వెంట తహశీల్దారు యన్. వేంకటేశ్వర రావు,యం పి డి వో శ్రీకరు , సర్వే ,సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు

## మూడో విడత ఆసరా పంపిణీ



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : నాడు పాదయాత్రలో భాగంగా డ్వాక్రా అక్కచెల్లెమ్మల అప్పులు నాలుగు విడతలుగా తీరుస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు సీఎం జగన్మోహన్రెడ్డి అని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మంగళవారం బుట్టాయగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం 3వ విడత వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ సీఎం జగన్ ఒక్క ఆసరా పథకమే కాకుండా నవరత్నాలు పేరుతో వివిధ పథకాలను ప్రజలకు అందించారని కొనియాడారు. అనంతరం 8468 మంది లబ్ధిదారులకు నాలుగు కోట్ల 47లక్షలు రూపాయలు విలువైన చెక్కును అందజేశారు. బుట్టాయగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే బాలరాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టం అంచనాలను మరోకసారి పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. రైతులకు మంచి చేసే ప్రభుత్వమని, ప్రతీ ఒక్క రైతును ఆదుకోవాలన్నారు.

## భాస్కర్ మృతిపై విచారణ అనంతరం చర్యలు తీసుకుంటాం : ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్



**ప్రభాతవార్త–ఏలూరు :** ఏలూరు మండలం కొక్కిరాయిలంక గ్రామానికి చెందిన ఉచ్చుల భాస్కర్ అనుమానస్పద మృతిపై తండ్రి మహంకాళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రాథమిక విచారణ నిమిత్తం కొక్కిరాయిలంక పర్యటనలో భాగంగా మంగళవారం ఏలూరు ఇరిగేషన్ విశ్రాంతి భవనానికి చేరుకున్న రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ ఎం.విక్టర్ కు ఏలూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె.పెంచల కిషోర్, డిఎస్పీ పైడేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ జేడి మధుసూధనరావు, ఎస్సీ కార్పోరేషన్ ఇడి కుముదినీ సింగ్, తహశీల్దార్ సోమశేఖర్, దళిత నాయకులు నేతల అజయ్, కార్పొరేటర్ జాన్, దళిత సంఘాల నాయకులు చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం దళిత కుటుంబాలకు సంబంధించిన సమస్యలపై అర్జీలు స్వీకరించారు. తదుపరి ఎస్సీ కమీషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ పాత్రికేయులతో మాట్లాడుతూ మార్చి 6వ తేదీన ఏలూరు మండలం కొక్కిరాయిలంక గ్రామానికి చెందిన ఉచ్చల భాస్కర్ ప్రమాదవశాత్తు మరణించాడని ఈ మృతి అనుమానస్పద మృతిగా భావించి మృతుడు తండ్రి మహంకాళి ఎస్సీ కమీషన్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ కోసం కొక్కిరాయిలంక రావడం జరిగిందని, పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అనంతరం కొక్కిరాయిలంక గ్రామానికి ఎస్సీ కమీషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ అధికారులతో కలిసి వెళ్ళారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించండి

పెనుమంట్ర, మార్చి-28, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ గ్రౌండ్ పరిరక్షణ నిమిత్తం గ్రౌండ్ చుట్టూ గోడ నిర్మాణం కొరకు మన ఎమ్మెల్యే చెరుకువాడ రంగనాధరాజు సహకారం తో జిల్లా పరిషత్ నిధుల నుండి సుమారుగా 22 లక్షల రూపాయల మంజూరైనట్లు యూత్ బాస్కెట్బాల్ అసోసియేషన్అధ్యక్ష కార్యదర్శులు సత్తి సుబ్బన్న రెడ్డి, కర్రీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిమిత్తం నేడు సాయంత్రం ఐదు గంటలకు .సమావేశ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సదరు వర్క్ నిమిత్తం టెండర్ కాంట్రాక్టర్ కు వచ్చి యున్నది ఆ కాంట్రాక్టర్ వర్క్ స్టార్ట్ చేయుటకు పెట్టుబడి నిమిత్తం 50% సొమ్మును మనం ఇచ్చినట్లయితే వర్క్ మొదలుపెట్టి బిల్లు రాగానే లేదా వన్ ఇయర్ లోపు గా ఆ అమౌంట్ తిరిగి ఇచ్చివేస్తానని అభ్యర్థన చేయగా మన యూత్ బాస్కెట్బాల్ అసోసియేషన్ నుండి ఒక లక్ష రూపాయలు(1,00,000) మరియు 1977 -78 బ్యాచ్ వారు ఒక లక్ష రూపాయలు (1,00,000)అప్పుగా ఇచ్చుటకు అంగీకరించినట్లు తెలిపారు. అలాగే .పూర్వ విద్యార్థులు, వాకర్సు, మిగిలిన పాఠశాల పూర్వ విద్యార్థులు వారు కూడా వారి వారి గ్రూపుల యందు సంప్రదించి ముందుకు వచ్చి సదరు నగదు మొత్తాన్ని సమీకరించి తగిన సలహాలు సూచనలు ఇస్తూ ఈ



ప్రాజెక్టును ముందుకు నడిపించవలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ గోడ నిర్మాణం వలన మన గ్రౌండ్లో అసాంఘిక కార్యక్రమాలు నిరోధింపబడి గ్రౌండ్ అంతా ఎంతో సుందరంగా తయారై మన క్రీడాకారులకు తగు ఏర్పాట్లు చేసుకొనుటకు బహు ప్రయోజనకరంగా ఉంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమ యొక్క సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు.

## పడమటి పాలెం లో జనంలోకి జనసేన బొమ్మిడి నాయకర్



మొగల్తూరు మార్చి 28 ప్రభాతవార్త : రాష్ట్ర జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనంలోకి జనసేన అనే కార్యక్రమాన్ని నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ మంగళవారం మొగల్తూరు మండలం పడమటి పాలెం గ్రామంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రతి ఇంటికి వెళ్లి జనసేన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు స్వయంగా అడిగి తెలుసుకున్నారు సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల నుండి జనసేన పార్టీకి మంచి స్పందన ఉందని రానున్న రోజుల్లో జనసేన పార్టీ గెలవడం ఖాయమని ఆయన అన్నారు అంతేకాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపుగా నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు ప్రజలకు అవసరమైన రోడ్లు కానీ డ్రైనేజీ, వంటి మౌలిక సదుపాయాలు గ్రామంలో చేసినట్టు దాఖలు లేవని ఆయన ఎద్దేవా చేశారు అలాగే రానున్న రోజుల్లో వైయస్సార్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపికృష్ణ, జక్కం బాబ్జి, వాతాడి కనకరాజు,గుబ్బల మారాజు, దూది బాబు, గజ్జరపు మురళి, ఉప్పులూరి రాంబాబు, లక్కు బాబి, అయితం చిన్ని, కుమ్మరి పురుగు రాంబాబు, వలవల కుమార్,చుందూరు బాబి ,చెన్ను మణికంఠ,అందే కొండ,నల్లం సురేష్, ఉప్పులురి శ్రీనివాస్,బత్తుల శ్రీను,పొన్నమండ ముత్యాలరాజు,బర్రె రామస్వామి,వంశీ కత్తుల మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు మొగల్తూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అవకతవకలపై చర్యలు తీసుకోండి

టి. నర్సాపురం, మార్చి-28, ప్రభాతవార్త: టి. నర్సాపురం సహకార సంఘం జనరల్ బాడీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో రైతులు కొల్లి మురళి పేరం రాంబాబు తదితరులు మాట్లాడుతూ సంఘంలో జరిగిన కోట్లాది రూపాయల అవకతవకల పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ 51 విచారణ జరుగుతుందని అవకతవకలు జరిగితే అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు .ఈ విషయమై కొంత సభలో రసాభాస జరిగింది. కార్యదర్శి రాలేదని ఆయన వచ్చిన తర్వాత మళ్లీ సమావేశం పెట్టాలని కొందరు రైతులు కోరారు. ఆయన అనివార్యకారణాల వల్ల రాలేకపోయారని ,మళ్లీ సభ పెట్టడం కుదరదని ఈరోజు సభ జరిగినట్లేనని అధ్యక్షులు దేవరపల్లి ముత్తయ్య అన్నారు. నేను ఒక రైతునేనని సంఘ సభ్యులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూస్తాననీ అన్నారు అనంతరం కొందరు రైతులు విలేకరులతో మాట్లాడుతూ




సంఘంలోని అవకతవకలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అనర్హులకు లక్షలాది రూపాయల రుణాలు ఇచ్చారని తెలిపారు . ఎట్టకేలకు వాగ్వాదాల నడుమ సభ ముగిసింది.

## జిల్లాలో ఏప్రిల్ 24 వరకు గాలికుంటు

### వ్యాధి నిరోదక టీకాలు : జెడి నెహ్రూ వెల్లడి


ప్రభాతవార్త-ఏలూరు : జాతీయ పశువ్యాధి నివారణ కార్యక్రమంలో బాగంగా జిల్లాలో ఉన్న ఆవు, గేదె జాతి పశువులన్నింటికి ఏప్రిల్ 24వ తేదీ వరకు గాలికుంటువ్యాధి నిరోదక టీకాలు వేస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డా. జి.నెహ్రూబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన వ్యాక్సిన్, ఇతర లాజిస్టిక్స్ అన్ని జిల్లాస్థాయి నుండి క్షేత్రస్థాయి సిబ్బందికి సరఫరా చేసినట్లు చెప్పారు. ప్రతి పశువుల ఆసుపత్రిలో ఉన్న క్షేత్రస్థాయి సిబ్బంది టీమ్ గా ఏర్పడి మార్చి 25 నుండి పశువులకు గాలికుంటువ్యాధి నిరోధక టీకా కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ టీకా కార్యక్రమాన్ని ఏప్రిల్ 24వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 6.30 గంటల నుండి ఉదయం 9.30 గంటల వరకు నిర్వహించిన అనంతరం ఆసుపత్రి విధులకు హాజరవుతారన్నారు. సామూహిక గాలికుంటువ్యాధి నిరోధక టీకా కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లాలోని ఏ పశువుల ఆసుపత్రి మూసివేయడం గాని,



పశుపోషకులకు ఎటువంటి అసౌకర్యం కలగడం గాని జరగదని జెడి నెహ్రూ స్పష్టం చేశారు.

## పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తుల రద్దీ

గోపాలపురం మార్చి 28, (ప్రభాతవార్త) : గోపాలపురం మండలంలోని చిట్యాల గ్రామ శివారులో కొలువైయున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద మంగళవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ హనుమంత వజ్జల రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి పంచముఖ స్వామివారి సేవలో భక్తులు తరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ.. గోపాలపురం మండలంలోని చిట్యాల గ్రామంలో కొలువైయున్న పంచముఖ స్వామివారు పరిసర మండలాల్లో మరెక్కడా లేరని అందువలనే ఈ దేవాలయం విశేష ప్రాచుర్యం పొందిందని చెప్పారు. దింతో ఈ ఆలయం నిత్యం భక్తులతో రద్దిగా మారిందని పేర్కొన్నారు



## మహిళల సంక్షేమం కోసమే డ్వాక్రా అసరా పథకం

### ఎమ్మెల్యే వాసుబాబు.

గణపవరం మార్చి 28 ప్రభాతవార్త. : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైఎస్ఆర్ అసరా పథకం ద్వారా డ్వాక్రా మహిళల సంక్షేమనికి కృషి చేస్తున్నారని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు)అన్నారు.మంగళవారం గణపవరం మండలం వరదరాజపురం కెపిపి కళ్యాణమండంలో వైఎస్ఆర్ అసరా చెక్కుల పంపిణి కార్యక్రమం జరిగింది.గణపవరం, కొత్తపల్లి, వరదరాజపురం, అర్ధవరం, వెలగపల్లి, జల్లికోమ్మర,వల్లూరు,వాకపల్లి గ్రామలకు సంబందించిన 579 స్వయం సహాయసంఘాలకు ముడవ విడతగా రూ.4కోట్ల 68లక్షల74వేల986 చెక్కులు డ్వాక్రా మహిళలకు అందజేసారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మెహనరెడ్డి మహిళల సంక్షేమనికి కృషిచేస్తున్నారని అన్నారు.అన్ని రంగల్లో మహిళలు పేద్ద పీట వెస్తున్నరని అన్నారు.మహిళు అభివృద్ధి చేందితేనే అ కుటుంబం అభివృద్ధి చేందుతుందని అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డ నేరు మహిళ ఖాతాల్లోకి నగదు జమచేస్తున్నరని అన్నారు.ఎ్కడ అవినీతి లేకుండా సంక్షేమ పథకాల లబ్దిని నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తున్నరని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సూర్యబలిజ కార్పోరేషన్ ఛైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఎంపిపి దండు వెంకటరామరాజు(అర్ధవరం రాము),జడ్పిటిసి దేవరపు సోమలక్ష్మి,మండల వైసిపి కన్వీనర్ దండు రాము,గణపవర



సర్పంచ్ మూర అలకారంభాస్కరరావు,సరిపల్లి సర్పంచ్ చనుమూరి లక్ష్మిభవానిశివ,రోంగల శ్రీను,తోట శ్రీను,మండల పరిషత్ అధికారి గద్దల జ్యోతిర్మయి,ఏపిఎం చేబ్రోలు రాజేష్,అధికారులు నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గోన్నారు,భారి ఎత్తున మహిళలు పాల్గోన్నారు.ముందుగా జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.

## చెత్తతో గ్రామపంచాయతీలకు సంపద

పాలకోడేరు మార్చి 28 ప్రభాతవార్త. : చెత్త కదా అని తీసిపారేయొద్దు ఆ చెత్తను పంచాయతీలకు ఆదాయంగా చేసు కోవచ్చునని డి పి ఆర్ సి టెక్నికల్ కోఆర్డినేటర్ ఎడ్వర్డ్ అన్నారు . విస్స కోడేరు చెత్త నుండి సంపద తయారీ చేసే కేంద్రం వద్ద ఏడు మండలాల లోని 42 గ్రామపంచాయతీల సర్పంచులకు, కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు గ్రామ సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నారు .మొదటిరోజు ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంతి ప్రారంభించారు .అనంతరం ఎడ్వర్డ్ ఆయా గ్రామాల అధికారులకు సర్పంచులకు చెత్త నుండి ఎలా సంపద తయారు చేసుకోవచ్చు శిక్షణ అందించారు ఆయా గ్రామాలను వచ్చిన వారికి సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ అను సౌకర్యాలు కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి ఈ చెత్త సేకరణ ఎంతగా ఉపయోగపడుతుందో అంతే విధంగా గ్రామాలు కూడా పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు.

## బార్బర్ షాపులకు ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : బార్బర్ షాపులకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం కామవరపుకోట విద్యుత్ ఏడీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింతలపూడి నియోజకవర్గ నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు చిప్పాడ నరసింహారావు, కామవరపుకోట పట్టణాధ్యక్షుడు నాగరాజులు మాట్లాడుతూ బార్బర్ షాపులకు ఉచిత విద్యుత్ అమలుకు సంబంధించి పత్రాలను ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షుడు మల్లవరపు నాగపోసి, గన్నవరపు వెంకటాచలం, కాలకంటి దుర్గారావు, గన్నవరపు మురళీ, వీరభద్రరావు, ఏడుకొండలస్వామి, గన్నవరపు కుమార్, బాబి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గరగలమ్మ డ్రెయిన్ సమస్య ? పరిశీలిస్తున్న ఎమ్మెల్యే..



పెనుగొండ, మార్చి 28 ప్రభాతవార్త: పెనుగొండ మండలం సిద్ధాంతంలో సమస్యాత్మకంగా మారిన గరగలమ్మ డ్రెయిన్ ను సత్వరం ప్రక్షాళన చేపట్టాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశించారు. ఇటీవల సిద్ధాంతంలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు దృష్టికి సిద్ధాంతం ప్రజలు గరగలమ్మ డ్రయిన్ ముంపు సమస్యను తీసుకువచ్చారు. సోమవారం సిద్ధాంతం లో ఆయన పర్యటించి డ్రెయిన్ పరిశీలించారు. సత్వరం పూడిక పనులు చేపట్టాలని, డ్రెయిన్ ఆక్ర మణలు తొలగించాలని ఆయన అధికారులను ఆదే శించారు. ఇలపర్రులో రహదారిలో ప్రవహించే మురుగు డ్రెయిన్ పూడిక పనులు చేపట్టాలన్నారు. సిద్ధాంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరు పయోగకంగా ఉన్న చెరువు పూడిక పనులకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడివెంకటేశ్వరరావు(పెద్ద), వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, సర్పంచ్లు చింతపల్లి గనిరాజు, య ర్రంశెట్టి బుజ్జి, సొసైటీ ఛైర్మన్ బలువు కృష్ణమూర్తి, ఆచంట మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఎంపీటీసీలు చిన్నం ఏడుకొం డలు, గుత్తుల సత్యవతి, ఏఎంసీ డైరక్టరు కుసుమే రాంబాబు, పార్టీ ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వ రరావు, పార్టీ నాయకులు కంకిపాటి డేవిడ్, దంపన బోయిన బాబూరావు, నక్క కృష్ణ, సామ్యూల్, కొం డయ్య, బలువు కేదారి, సుతాపల్లి సత్తిబాబు, కుడి పూడి రామకృష్ణ, కేశవరపు గణపతి, పూరిళ్ల శ్రీను, కడలి శ్రీను, కుడిపూడి సుబ్రహ్మణ్యం, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## వడలిలో చెత్త కుప్పలలో స్వచ్ఛ సంకల్పం చెత్త సేకరణ రిక్షాలు..

పెనుగొండ, మార్చి 28 ప్రభాత వార్త: పెనుగొండ మండలం వడలి గ్రామపంచాయతీ కి చెందిన స్వచ్ఛ సంకల్పం చెత్త సేకరణ రిక్షాలు పంచాయితీ కార్యాలయానికి సమీపంలో చెత్త కుప్పలలోకి నెట్టి వేశారు పంచాయితీ వారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం స్వచ్ఛం పరిశుభ్రంగా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్రలోని జగనన్న ప్రభుత్వం ప్రతి గ్రామానికి స్వచ్ఛ సంకల్పం చెత్త రిక్షాలను గత సంవత్సరం పంపిణీ చేసింది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఈ రిక్షాలను కొన్ని పంచాయితీలు చెత్త సేకరణకు వినియోగించకుండా గాలిలో వదిలేయడంతో తుప్పు పట్టి ఎందుకు పనికి రాకుండా పోయాయి అంటున్నారు స్థానికులు. ఇకనైనా అధికారులు స్పందించి స్వచ్ఛ సంకల్ప రిక్షాలను చెత్త సేకరణకువినియోగించుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముద్దాపురంలో అంబట్కెర్ కు అవమానం

.తణుకు – ప్రభాత వార్త :తణుకు మండలం ముద్దపురం గ్రామంలో అంబేత్కర్ విగ్రహం గుర్తుతెలియని వ్యక్తులు తలను తొలగించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహం యొక్క తలను తొలగించిన సంఘటనలో వేలిముద్రలు క్లూస్ టీమ్ వారు సేకరించారు. జాతీయ నాయకుడు అంబేత్కర్ విగ్రహాన్ని అవమానించటం పై అంబేత్కర్ వాదులు ఆందోళన చెందుతున్నారు.నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు .పాఠశాల ఆవరణలో టెంట్లు వేసి న్యాయం చేయాలఅంటూ యువకులు నిరసన వ్యక్తంచేశారు. పక్కనే ఉన్న చెరువులో విగ్రహం తల పడేసినట్లు స్థానికులు భావిస్తున్నారు. భారీగా పోలీసులు.చేరుకున్నారు. గత సంవత్సరం పాఠశాలలో అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో విగ్రహం ఏర్పాటు చేశారు. తణుకు రురల్ సీఐ సీహెచ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు .

**విక్టర్ బాబు ఖండన :** ముద్దాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా ధ్వంసం చేయడాన్ని ఆల్ ఇండియా ఎస్ సి ,ఎస్ టి, బి సి అండ్ మైనార్టీ సంక్షేమ సంఘము మాజీ జిల్లా అధ్యక్షుడు బొడ్డు విక్టర్ బాబు తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ విగ్రహాన్ని పాడు చేయడం బాధాకరమని దీనికి బాధ్యులైన వారిని ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని ఇటువంటి విషయాలు భవిష్యత్తులో జరగకుండా దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానన్ని కోరారు.

**విడివాడ ఖండన :** ముద్దాపురం గ్రామంలో స్కూల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా ధ్వంసం చేయటాన్ని తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు ఖండించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పాడు చేయడం బాధాకరమని దీనికి బాధ్యులైన వారిని ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి విషయాలు భవిష్యత్తులో జరగకుండా దోషులను కఠినంగా శిక్షించాలని రామచంద్ర రావు జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేశారు.తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన చర్చి నిర్మాణానికి విరాళం 25 వేల రూపాయలు

ప్రభాతవార్త మార్చ్ 28... లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం విచారణ ఆర్.సి.యం చర్చి నిర్మాణానికి చింతలపూడి నియోజకవర్గ టిడిపి యువ నాయకులు సొంగ రోషన్ కుమార్ గారు 25వేల రూపాయలు ఆనంద్ బాబు రెవరెండ్ ఫాదర్ ఆనందబాబు కు టిడిపి సీనియర్ నాయకులు గారపాటి నాగబుద్ధ వరప్రసాద్ (బుజ్జియా) చెరువుగట్టు రామ్మోహన్రావు మోరంపూడి ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు ఫాదర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ నూతన మందిరానికి రోషన్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సంఘస్తులు ఉపదేశీయులు అభిమానులు పాల్గొన్నారు

## నవరత్నాల ద్వారా మహిళలు లబ్ధి పొందారు

ప్రభాతవార్త మార్చ్ 28 లింగపాలెం : కేంద్రమైన లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఆసరా కార్యక్రమాన్ని మంగళవారం చింతలపూడి శాసనసభ్యులు ఎలిజా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలిజ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో డ్వాక్రా మహిళలు ను పసుపు కుంకం అంటూ మోసం చేశారని అన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల ద్వారా ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ఆదుకున్నారు అన్నారు ప్రతి ఒక్క మహిళకు రుణమాఫీ ద్వారా రుణం పొందారని అన్నారు తెలుగుదేశంపార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని మహిళలను ఏదో రకంగా మోసం చేయాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## దేశం వీరాభిమాని కన్నుమూత

### పుప్పాల సుబ్బారావుకు ఘననివాళులు



నరసాపురం – ప్రభాతవార్త : మండలంలోని సరిపల్లి గ్రామానికి చెందిన పుప్పాల సుబ్బారావు మంగళవారం కన్నుమూసారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ వీరాభిమానిగా ఆయనకు ఈ ప్రాంతంలో గొప్పపేరుంది. అంతకుముందు ఉపాధ్యాయునిగా పనిచేసారు. సరిపల్లి గ్రామాభివృద్ధికి తనవంతు కృషిచేసారు. ఆయన భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు తదితర నాయకులు నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు పుప్పాల శివనాగ మాణిక్యాలరావు తదితరులను పరామర్శించారు. గ్రామ నాయకులు దేవరపు నారాయణరావు, మంచిగంటి ప్రసాద్, దేవరపు భాను ప్రతాప్, గంధం రామకృష్ణ, గంధం ధర్మకృష్ణ, సురేష్, శ్రీనివాస్ తదితరులు సంతాపం తెలిపారు. కాగా సుబ్బారావు మృతిపట్ల మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, జక్కం శ్రీమన్నారాయణ, కేదాసు శోభనరావు, కొల్లు పెద్దిరాజు తదితరులు సంతాపం తెలిపారు. సుబ్బారావు అంత్యక్రియలు గ్రామంలో మంగళవారం నిర్వహించారు.

## గాలికుంటు టీకాతో పశువులకు వ్యాధి నిరోధకత



పాలకోడేరు మార్చి 28 ప్రభాతవార్త : ప్రభుత్వం ఉచితంగా పశువుల రైతులను ప్రోత్సహించే విధంగా, మేలైన సంతతి అభివృద్ధి చెందే విధంగా, పశువులకు గిట్టల వ్యాధి, జ్వరం రాకుండా ముందస్తుగా వేస్తున్న ఈ గాలి కుంట టీకా రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పెన్నాడ సర్పంచ్ సిహెచ్ అనూష అన్నారు. పెన్నాడ గ్రామంలో విస్సా కోడేరు పశు వైద్యాధికారిని హేమ ఆధ్వర్యంలో మంగళవారం గాలికొంటుటేక వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా హేమ ఆధ్వర్యంలో రెండు వందలకు పైగా పశువులకు టీకాలను వేశారు ఈ సందర్భంగా పశు వైద్య సిబ్బందిని సర్పంచ్ అనూష ఎంపీటీసీ ఆరేపల్లి పెద వెంకటస్వామి తదితరులు సిబ్బందిని అభినందించారు.

## అంబేత్కర్ విగ్రహ ధ్వసం పై యువకుల ఆందోళన



తణుకు – ప్రభాత వార్త :తణుకు మండలం దువ్వలో అంబేత్కర్ విగ్రహ ధ్వంసం కారకులైన వారిని అరెస్ట్ చేయాలంటూ జాతీయ రహదారిపై యువకులు ధర్నా చేసారు .భారీగా వాహనాలు స్తంభించిపోయాయి .ముద్దాపురం నుండి యువకులు తరలి వచ్చి ఆందోళన చేసారు .తణుకు పోలీసులు జాతీయ రహదారికి చేరుకొని ఆందోళనా కార్యక్రమాన్ని నిలుపుదల చేసారు .

## పారిశుధ్యాన్ని పరిశీలించిన ప్రత్యేకాధికారి

తణుకు – ప్రభాత వార్త :తణుకు మున్సిపల్ ప్రత్యేకాధికారి , సబ్ కలెక్టర్ సూర్య తేజ తణుకు లోని పారిశుధ్యాన్ని పరిశీలించారు .చెత్తను చేరవేసే ప్రాంతాలను పరిశీలించారు .ఇండ్ల వారిని తాడిచెత్త , పొడి చెత్తను వేరువేరు గా వెయ్యాలని సూచించారు షాపులవారు , వ్యాపారాలు ఇష్టం వచ్చినట్లు చెత్తను పారవేస్తే అపరాధ రుసుము వసూలు చేస్తామని హెచ్చరించారు .తణుకు లోని మార్కెట్ , పండ్ల దుకాణాలు , పైడిపర్రు తదితర ప్రాంతాలలో పర్యటించారు .

## నష్టం కలిగించే టెండర్ విధానం ను రద్దు చేయండి.

తణుకు– ప్రభాత వార్త: కార్మికులకు నష్టం చేసే టెండర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సమావేశానికి హమాలీ యూనియన్ అధ్యక్షులు టీ. రామకృష్ణ అధ్యక్షతన వహించారు. సమావేశం నుద్దేశించి కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి డి. రామకృష్ణ, టీడీపీ నాయకులు గండి రామకృష్ణ, జనసేన నాయకులు అనుకుల రమేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి పీవీ. ప్రతాప్, ఐలు జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి, పౌర హక్కులు నాయకులు కౌరు వెంకటేశ్వర్లు, వాన్ బరి యూనియన్ కార్యదర్శి వి. వెంకటేశ్వర రావు, పట్టణ పౌర సమాఖ్య నాయకులు గార రంగారావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి. దక్షిణా మూర్తి, ఏ. అజయ కుమారి లు మాట్లాడుతూ ఏపీ సీడ్స్ అధికారులు చేపట్టిన టెండర్ విధానం అన్యాయం అన్నారు. కార్మికులు హక్కులు అంటే కనీస గౌరవం లేనివారు అధికారులుగా ఉండటం సిగ్గుచేటన్నారు. ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా ఏకపక్షంగా చెప్పుడు మాటలు విని కార్మికుల పొట్టలు కొట్టడాన్నీ ప్రతీ ఒక్కరూ ఖండించాలని అన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుబ్బల గోపి, రమణ, బాలాజీ, సూరిబాబు, సత్యనారాయణ,వరలక్ష్మి, సాంబశివరావు, త్రిమూర్తులు, రమణ, రూతమ్మ, సత్యవతి, గోవింద రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామలయానికి విరాళం



భీమవరం మార్చి 28 ప్రభాతవార్త : ముచ్చకర్ల తాతబ్బాయి జ్ఞాపకార్థం కుమారుడు ముచ్చకర్ల గోవిందరావు, బేబీ దంపతులు సింహాద్రి అప్పన్న కోదండ రామాలయనికి రూ 1,00,116 విరాళంగా అందజేశారు.

## అధికార వైసీపీ పార్టీలో ప్రోటో కాల్ రగడ



లింగపాలెం ప్రభాతవార్త మార్చ్ 28 : మండలంలో మంగళవారం జరిగిన మూడో విడత ఆసరా చెక్కులు పంపిణి కార్యక్రమంలోసభ జరుగుతుండగా ఎమ్మెల్యే సమక్షంలో ప్రోటోకాల్ పాటించలేదని పార్టీలో విభేదాలు రావడంతో సభ నుండి మార్కెట్ యార్డ్ చైర్మన్ జగ్గవరపు జానకి రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్ బాబు జడ్పిటిసి హరినాథరాజు మరి కొంతమంది సభ్యులు సభను వాకవుట్ చేసి బయటికి వెళ్లిపోయారు అలాగే తోచిలక రాయుడుపాలెం ఎస్సీ మహిళా ప్రెసిడెంట్ ను సభకు ఆహ్వానించకపోవడం మరియు టిడిపి కి చెందిన పంచాయతీ ప్రెసిడెంట్ లను పిలిచి సభలో కూర్చోబెట్టడం ఇలాంటివి జరిగిన సందర్భంగా సభ ను బాయికాట్ చేసి బయటకు వెళ్లిపోయారు

## ముద్దాపురంలో అంబేత్కర్ కు అవమానం



తణుకు – ప్రభాత వార్త :తణుకు మండలం ముద్దపురం గ్రామంలో అంబేత్కర్ విగ్రహం గుర్తుతెలియని వ్యక్తులు తలను తొలగించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహం యొక్క తలను తొలగించిన సంఘటనలో వేలిముద్రలు క్లూస్ టీమ్ వారు సేకరించారు. జాతీయ నాయకుడు అంబేత్కర్ విగ్రహాన్ని అవమానించటం పై అంబేత్కర్ వాదులు ఆందోళన చెందుతున్నారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు .పాఠశాల ఆవరణలో టెంట్లు వేసి న్యాయం చేయాలఅంటూ యువకులు నిరసన వ్యక్తంచేశారు. పక్కనే ఉన్న చెరువులో విగ్రహం తల పడేసినట్లు స్థానికులు భావిస్తున్నారు. భారీగా పోలీసులు.చేరుకున్నారు. గత సంవత్సరం పాఠశాలలో అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో విగ్రహం ఏర్పాటు చేశారు. తణుకు రురల్ సీఐ సీహెచ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు . విక్టర్ బాబు ఖండన : ముద్దాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా ధ్వంసం చేయడాన్ని ఆల్ ఇండియా ఎస్ సి ,ఎస్ టి, బి సి అండ్ మైనార్టీ సంక్షేమ సంఘము మాజీ జిల్లా అధ్యక్షుడు బొడ్డు విక్టర్ బాబు తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ విగ్రహాన్ని పాడు చేయడం బాధాకరమని దీనికి బాధ్యులైన వారిని ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని ఇటువంటి విషయాలు భవిష్యత్తులో జరగకుండా దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**విడివాడ ఖండన ::** ముద్దాపురం గ్రామంలో స్కూల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా ధ్వంసం చేయటాన్ని తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు ఖండించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పాడు చేయడం బాధాకరమని దీనికి బాధ్యులైన వారిని ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి విషయాలు భవిష్యత్తులో జరగకుండా దోషులను కఠినంగా శిక్షించాలని రామచంద్ర రావు జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేశారు. తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెన్త్ హాల్ టిక్కెట్లకు బంగారు పూలతో పూజలు



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో మంగళవారం కిడ్స్ఇంగ్లీష్ మీడియం స్కూలు విద్యార్థులు, టీచర్లు హాల్ టిక్కెట్లకు బంగారు పుష్పాలతో పూజలు నిర్వహించారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు. ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమాచార్యులు బ్రహ్మత్వం వహించారు. దాత కర్పూరం రామ్కిరణ్ విద్యార్థులకు పెన్నులు, కంకణాలను ప్రసాదాలను అందించి వేద పండితులచే వేదాశీస్సులు అందించారు. భద్రాచలం శ్రీరామచంద్రమూర్తి దర్శనం కోసం వెళ్ళే భక్తులకు అత్యధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఉచిత ప్రసాద వినియోగం చేశారు.

## బుట్టాయగూడెం సర్పంచ్‌ను అభినందించిన ఎమ్మెల్యే

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జాతీయ స్థాయిలో అవార్డునందుకున్న బుట్టాయగూడెం సర్పంచ్ తెల్లం వెంకాయమ్మను పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించారు. పంచాయతీని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే బాలరాజు ఆకాంక్షించారు. పంచాయతీ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## సంస్కారంతో కూడిన విద్యను అందించాలి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : సంస్కారంతో కూడిన విద్యను అందిస్తూ పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించే విధంగా ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ ఆర్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక లయోలా హైస్కూలులో యుకేజీ విద్యార్థులకు కిండర్ గార్డెన్ పూర్తయిన సందర్భంగా కన్వొకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా పిల్లలు బాగా చదువుకుని ఉన్నత విద్యను అభ్యసిస్తారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మరింత ప్రోత్సాహపర్చాలని కోరారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీవిద్య, ప్రధానోపాధ్యాయులు ఎం.జీవన్, ఎస్కె.జవేరిదా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మద్ది ఆలయం



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో అత్యధిక సంఖ్యలో భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 1 గంటల వరకు వివిధ సేవల ద్వారా దేవస్థానానికి లక్షా 22వేల 670 రూపాయలు ఆదాయం సమకూరింది. స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ పర్యవేక్షించారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరితా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించండి



**ప్రభాతవార్త–ఏలూరు :** ఏలూరు నగరంలో సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహం ఆవిష్కరణ కోసం స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఏలూరు నగర్ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, కమిషనర్ వెంకటకృష్ణలకు సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు అభిమానులు వినతి పత్రం అందజేశారు. కృష్ణ తన నటనా చాతుర్యంతో లక్షలాదిమంది అభిమానులను సంపాదించుకున్నారని తరాలు గడుస్తున్న ఈనాటికి కూడా కృష్ణ పై ఉన్న అభిమానం ఎన్నటికీ తగ్గదని స్పష్టం చేశారు. సినీ చరిత్రలో సూపర్ స్టార్ కృష్ణ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అటువంటి వ్యక్తి విగ్రహం ఏలూరులో ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని వారు కోరారు.

## శ్రీరామ నవమికి మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



పెనుమంట్ర, మార్చి–28, ప్రభాతవార్త: మండలంలో మార్టేరు సెంటర్ లో వైయస్సార్ జంక్షన్ నందు గత ఎన్నో సంవత్సరాల నుండి పంచ గ్రామ రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వేసవి మజ్జిగ చలివేంద్రం కేంద్రం శ్రీరామనవమి రోజు గురువారం ఉదయం 9 గంటలకు మన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రెడ్డి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు అయినటువంటి శ్రీ ద్వారంపూడి వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడును. కావున రెడ్డి సోదరులందరూ ఈ కార్యక్రమానికి తప్పక విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి తెలిపారు. ఈ మజ్జిగ ఎవరైనా దాతలు ఒక్కరోజు మజ్జిగ పంపిణీకు రూ. 1500/– అవుతుందని సహకరించ వచ్చు అని తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా నిరోధానికి పటిష్ట చర్యలు చేపట్టండి : ఎస్పీ శర్మ వెల్లడి

**ప్రభాతవార్త : –ఏలూరు :** గంజాయి అక్రమ రవాణా కార్యకలాపాలు నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపేలాగా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా ఎస్పీ ఎం రాహుల్ దేవ్ శర్మ ఆదేశించారు. తూర్పు ప్రాంతాల నుండి గంజాయి ఏలూరు జిల్లా మీదుగా రవాణ కాకుండా నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. అదేవిధంగా దర్యాప్తు అంశాలలో, విధి నిర్వహణలో అలసత్వం వహించే అధికారులు తీరు మార్చుకోకపోతే మూల్యం చెల్లించక తప్పదనీ ఎస్పీ హెచ్చరించారు. మంగళవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు సబ్ డివిజన్, కైకలూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ల అధికారులతో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఎస్పి శర్మ మాట్లాడుతూ నేర నియంత్రణ కోసం పోలీస్ అధికారులు పటిష్ఠంగా సమన్వయంతో విధులు నిర్వహించి నేరాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలని, ఆరోగ్యానికి హాని కలిగించే మత్తు పదార్థాలు, నాటు సారాయి, గంజాయి, గుట్కా, ఖైని మొదలగు పదార్థాల నియంత్రణ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ఉద్యోగ నిర్వహణ గురించి ప్రతి మంగళ వారము స్టేషన్ హౌస్ ఆఫీసర్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయాలని సూచించారు. నేర నియంత్రణ, అక్రమ రవాణా కార్యకలాపాలు చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలటే విజిబుల్ పోలీసింగ్ ఒక్కటే ప్రధాన ఆయుధమని అన్నారు. పోలీసులు ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణ కోసం ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో




కేసులు నమోదు చేసే విషయంలో ప్రతి పోలీస్ అధికారి బాధ్యతగా వ్యవహరించి బాధితులకు న్యాయం చేసినప్పుడే పోలీసుల బాధ్యత ముగుస్తుందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాల గురించి, కోర్టు కేసుల విషయాల గురించి తెలుసుకొని కోర్టు విధులు నిర్వహించే సిబ్బందికి సరైన మార్గదర్శకాలను ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐఏఎస్ అపూర్వ భారత్, జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్.సూర్య చంద్ర రావు, ఎస్బి డిఎస్పీ ఎం.రమేష్ రెడ్డి, ఏలూరు ఇంఛార్జి డిఎస్పి జివిఎస్ పైడేశ్వరరావు, ఇంచార్జ్ జంగారెడ్డిగూడెం డిఎస్పి కేవీ సత్యనారాయణ, నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్, ఎస్సీ, ఎస్టీ డిఎస్పీ ఉమామహేశ్వర రావు, ఎస్బి సిఐ వి.రవికుమార్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, జిల్లాలోని అందరూ సీఐలు, ఎస్ఐలు, జిల్లా ఐటీ కోర్ ఇంఛార్జి నరేంద్ర, సైబర్ సెల్ ఎస్ఐ రాజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి హుండీ ఆదాయం రూ.28.18 లక్షలు

నిడదవోలు మార్చి 28 ప్రభాతవార్త : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తమ్మ అమ్మవారి దేవస్థానం నందు నిర్వహించిన హుండీ లెక్కింపు ద్వారా రూ. 28.18,577/–రూపాయలు ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం ఒక ప్రకటనలో తెలిపారు. 88 రోజులకు గాను నిర్వహించిన ఈ లెక్కింపులో బంగారం 24 గ్రాములు, వెండి 587 గ్రాములు లభించినట్లు ఆయన తెలిపారు. అన్నదానం ఉండి ఆదాయం 93 వేల 728 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆయన తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ తాడేపల్లిగూడెం తనిఖీ అధికారి ఏ .సుజన్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ అండ్ ఫ్యామిలీ మెంబర్ చైర్మన్ దేవులపల్లి రామసుబ్బరాయ శాస్త్రి ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు, ఐనీడి వెంకటకృష్ణ ,మిద్దె శ్రీను, రేలంగి మారుతి శివ భాస్కరరావు, ఉర్ల వీర వెంకటలక్ష్మి, బోనెపల్లి ఉమాదేవి, వద్దిరెడ్డి మహాలక్ష్మి, నిచ్చిన కోళ్ళ భవాని ,ప్రధాన అర్చకులు శివకోటి అప్పారావు శర్మ, ఆలయ సిబ్బంది భక్తులు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## నిడదవోలులో 25.54 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ



నిడదవోలు మార్చి 28 ప్రభాతవార్త : నిడదవోలు పట్టణంలో వివిధ వార్డులలో మున్సిపల్ సాధారణ నిధులు 25.54 లక్షల రూపాయలతో చేయనున్న పలు అభివృద్ధి పనులకు గాను మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ వివిధ వార్డులలో శంకుస్థాపన నిర్వహించారు. 12వ వార్డు బసవరెడ్డి పేటలో 11.56 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి 21 వ వార్డు గౌతమి పైపుల కంపెనీ సమీపంలో 4.93 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి 27వ వార్డు సంజీవయ్య నగర్ లో 9.05 లక్షలతో డ్రైనేజీ నిర్మాణాం చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ తెలిపారు. కాంట్రాక్టర్లు సకాలంలో నాణ్యతతో కూడిన పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రాధాన్యత క్రమంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు కామిశెట్టి వెంకట సత్యనారాయణ, చిలకల శారదా దేవి, మేడపాటి సరిత, మున్సిపల్ కమిషనర్ కె.వి పద్మావతి, ఏ మాధవి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిడదవోలులో ఘనంగా ఏర్పాట్లు




నిడదవోలు మార్చి 28 ప్రభాతవార్త : పేదవాడిని మేల్కొల్పి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుదిశలా వ్యాపింప చేసి సంక్షేమ పథకాలకు చిరునామాగా మారిన నందమూరి తారక రామారావు నాయకత్వంలో ఏర్పాటైన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం నిడదవోలు పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఆదేశాల మేరకు పట్టణంలోని ఒకటో వార్డు సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని 28 వార్డుల అధ్యక్ష కార్యదర్శులు మాజీ కౌన్సిలర్లు పోటీ చేసిన కౌన్సిలర్లు క్లస్టర్ అండ్ యూనిట్ బూత్ కన్వీనర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## నిర్వాసితులకు పరిహారం ఇప్పించాలి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు వ్యక్తిగత పరిహారం, ఇళ్ళ పరిహారం అందించాలని కోరారు. ఈమేరకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని చల్లావారిగూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు కలిసి వినతి పత్రం అందజేశారు. గోదావరి వరదల సమయంలో మునిగిన గ్రామాలు సైతం కాంటూరు 41.15లో కలపకుండా కాంటూరు 45లో ఉంచారని, దానివల్ల నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించి యువతకు కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు తోడ్పాటునందించాలని కోరారు. దీనిపై రామకృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించారని నిర్వాసితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గిళ్ళ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పెరుమాళ్ నరసింహారావు, యూత్ అధ్యక్షుడు బద్దె ప్రేమ్‌కుమార్, బ్రహ్మం, బండి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ



నిడమర్రు, మార్చి 28, ప్రభాతవార్త : మండలంలోని పెదనింద్రకొలను వంక రవీంద్ర (వీఆర్) కన్వెన్షన్ హాలులో బుధవారం ఉదయం 9 గంటలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెలుగు ఏపీఎం జి.రాజశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సభలో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పాల్గొంటారన్నారు. తోకలపల్లి, బైనేపల్లి, ఆముదాలపల్లి, చిన నింద్రకొలను, దేవరగోపవరం, పెదనింద్రకొలను, నిడమర్రు, మందలపర్రు, గుణపర్రు గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళలు పాల్గొనాలని కోరారు.

## నిడమర్రులో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



నిడమర్రు, మార్చి 28, ప్రభాతవార్త : మండల కేంద్రమైన నిడమర్రులో వేంచేసియున్న శ్రీఅభయాంజనేయ స్వామివారి ప్రథమ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఉదయం గంగ సింధూర పూజ, తులసీ దళార్చన, తమలపాకుల అర్చనలను ఆలయ కమిటీ వారు జరిపించారు. బాల వేంకటేశ్వరస్వామి, రాజేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. అనంతరం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## దళితులంతా ఏకం కావాలి



నిడమర్రు, మార్చి 28, ప్రభాతవార్త : టీడీపీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి దళితులంతా ఏకం కావాలని టీడీపీ ఎస్సీ సెల్ ఉంగుటూరు మండల అధ్యక్షుడు నేకూరి ఆశీర్వాదం అన్నారు. మంగళవారం ఉంగుటూరు మండలం నాచుగుంట గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం మాట్లాడుతూ జగన్‌కు ఓట్లేసి గెలిపించిన ఎస్సీల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు. జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేసే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఉంగుటూరు నియోజకవర్గ అధ్యక్షుడు పైడిమాల యుగంధర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి పన్నులు వేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌కు గుణపాఠం చెప్పేందుకు దళితులంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటా యువరాజు, మంగమూరి రవికుమార్, ఘంటా గోపీ, పొట్ల రాము, ఓగిరాల బాబూరావు, ఘంటా సత్తయ్య, దాసరి ఆనంద్, ఘంటా విమల, బుజ్జి, మెడవంక కాంత, గంజి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి చెరువు రేవును పునరుద్ధరించాలి



నిడమర్రు, మార్చి 28, ప్రభాతవార్త : బువ్వనపల్లి పంచాయతీ చెరువు రేవును పూడ్చివేశారని, దానిని పునరుద్ధరించాలని సీపీఎం పార్టీ మండల కన్వీనర్ నారపల్లి రమణారావు కోరారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని బువ్వనపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నారపల్లి రమణారావు మాట్లాడుతూ పంచాయతీ నుంచి నీరందక చెరువులో మంచినీరు ప్రజలు తెచ్చుకుంటున్నారని, మంచినీటి చెరువు రేవును పునరుద్ధరించాలన్నారు. అలాగే, గ్రామంలోని నిరుపయోగంగా ఉన్న బస్ షెల్టర్ తాగుబోతులకు అడ్డాగా మారిందని, అసాంఘిక కార్యకలాపాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఎంపీడీవో పీవీవీ.ప్రకాష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గవర సత్యనారాయణ, కోనా శ్రీనివాసరావు, వెలగలేటి మోహన్, మిండి బాపిరాజు, ప్రగడ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు యధావిధిగా నిర్మించే వరకు పోరు ఆగదు : సిపిఐ

ప్రభాతవార్త–ఏలూరు : పోలవరం ప్రాజెక్టు ఎత్తు కుదించకుండా యధావిధిగా నిర్మించే వరకు పోరు ఆగదని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా నిర్మాణం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా రెండో రోజు సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షతన సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించకుండా మోకాలడ్డుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఐ గతంలో పోలవరం నుండి ఏలూరు వరకు పాదయాత్ర నిర్వహించి లక్ష సంతకాలు చేపట్టి ప్రభుత్వానికి సమర్పించామన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వ వైఖరిని ప్రశ్నించడానికి ముఖ్యమంత్రి జగన్ కు నోరుపెగడం లేదన్నారు. కేసుల కోసం భయపడి కేంద్రాన్ని ప్రశ్నించలేని నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రెండు సంస్థ విశాఖ ఉక్కు ను ప్రైవేటీకరణ చేస్తుంటే చేష్టలుడిగి చూస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం పునరాలోచించి పోలవరం ప్రాజెక్టు 45.72 మీటర్ల ఎత్తులోని నిర్మాణం చేపట్టేటట్లు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పోరాటం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం



పూర్తి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తుందని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పూర్తిగా పరిష్కారం చేసి పునరావాసం కల్పించాలని, వారు పునరావాస కేంద్రాలకు వెళ్లిన తర్వాత వాళ్లకి ఉపాధి కూడా ప్రభుత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకుని నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలకు మేలు చేసే పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు వలన సాగునీరు, తాగునీరు, అందడం వలన రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఏర్పడుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల కృష్ణ గోదావరి నదుల అనుసంధానంతో రాయలసీమకు నీళ్ళ మళ్లించి పులివెందులకు కూడా గోదావరి నీరు అందుతుందన్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా కార్యవర్గ సభ్యులు బాడిస రాము, మైసాక్షి వెంకటాచారి, సన్నేపల్లి సాయిబాబు, జమ్మి శ్రీను, కారం ధారయ్య, బత్తుల వెంకటేశ్వర రావు తదితరులు ప్రసంగించారు. ఈ సామూహిక దీక్షలలో జిల్లా కౌన్సిల్ సభ్యులు రమణ రాజు, చాట్ల పుల్లారావు, మావూరి విజయ, ఉప్పులూరి లక్ష్మి, భవాని, కే సుధారాణి, పోలా భాస్కర్, గేదెల నాగేశ్వరరావు, బుగ్గల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పండగలో తోరణాల కళకళ ..

బంధువుల రాకతో.. ఇంటిల్లిపాదీలో సంతోషాలు నిండి సగం పండగ కళ వచ్చేస్తుంది మరి తక్కిన సగం కళని తీసుకురావాలంటే.. ఇంటికొచ్చే



బంధువులకైనా, మనకైనా ఆహ్లాదం కలిగించేవి పచ్చని తోరణాలే కదా!

- బంతిపూలు ఒకే రంగువి కాకుండా.. లేత ముదురురంగుల్లో సగం సగం తీసుకోండి. రంగుని మార్చిమార్చి తోరణాలు కట్టండి. మధ్యలో ఆట విడుపుగా ఒక మామిడాకులని వేయండి. ఆహ్లాదంగానూ, కొత్తగానూ కనిపిస్తాయి. వీలైతే చివర ప్లాస్టిక్ గుంటలు లేదా లోహపు గంటలు విడిగా దొరుకుతున్నాయి. అవి కట్టి చూడండి. తోరణాలు భలే ముద్దొస్తాయి.
- నగరాల్లో మామిడాకులు పెద్దగా దొరకవు కదా! దొరకిన కొన్నింటితో అందంగా మెరిపించాలంటే.. పురికొసకి ఒక్కో ఆకుని పిన్ కొట్టేయండి. ఒక్కో ఆకుపైన టేప్‌తో గులాబీలను కానీ, బంతిపూలని కానీ అతికించేయండి. పూల తోరణాలు సిద్ధం.
- రజనీగంధ అవేనండీ.. లిల్లీ పూల తోరణాలు మళ్లీ కత్తగా అలరిస్తున్నాయి. లిల్లీలని నిలువుగా గుచ్చి, చివర బంతిపూలనో, చిన్నపాటి గులాబీలనో గుప్పించండి. భలేగా ఉంటాయీ తోరణాలు ఇక అడ్డంగా లిల్లీ పూల మాలకి ఎర్ర కలువలని కూడా జోడించండి. పండగ కళ మొత్తం ఇంటి ముంగిట్లో ముగ్గేసుకుని కూర్చోకపోతే అడగండి.
- కలువపూల హ్యాంగింగ్‌లు రెడీమేడ్‌గా దొరుకుతున్నాయి. వాటి చివర బంతిపూలని జోడిస్తే ముచ్చటగా ఉంటాయి. పండగ కళ ఇట్టే వచ్చేస్తుంది.

# మహిళా సమస్యల పరిశోధనశాల ..




రాత్రిపూట ఆ బస్ స్టాప్‌లో ఒంటరిగా బస్‌కోసం ఎదురుచూడ్డం నావల్ల కాదు. అబ్బాయి వెకిలి చేష్టలతో ఇబ్బంది పెడుతున్నారు. రద్దీ బస్సులో తాకరాని చోట తాకుతారు. ఎంత అత్యవసరం అయినా సరే ఇంటికి రావాల్సిందే! అక్కడ టాయిలెట్లు వాడితే ఇన్‌ఫెక్షన్లతో చావడం పక్కా.. ఆ దారిలో వీధి దీపాలు ఉండవు. చంపేసినా దిక్కుండదు. అందుకే నైట్‌డ్యూటీలు చేయలేక ఉద్యోగం వదులుకున్నా. ఏడాది క్రితం జరిగిన సర్వేలో ఆడవాళ్లు చెప్పిన సమస్యలివి. పేర్లు, స్థలం మారుండొచ్చు కానీ దాదాపుగా అందరివీ ఇలాంటి సమస్యలే. వీటికి పరిష్కారం కోసం ప్రారంభమైందే జెండర్ అండ్ పాలసీ ల్యాబ్.. దేశంలోనే మొదటి సారిగా స్త్రీల సమస్యలపై స్పందించిన ఈ ల్యాబ్ గురించి మరింత లోతుగా తెలుసుకుందాం..

నగరాల్లో ఆడవాళ్ల ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఇంటి గడప దాటినప్పట్నుంచీ ఏదో ఒక సమస్య వాళ్లని వెక్కిరిస్తూనే ఉంటుంది. రోడ్డుపై భద్రత కావచ్చు. పని చేసేచోట వేధింపులు కావొచ్చు. ఇబ్బంది ఏదైనా వాటికి శాస్త్రీయంగా పరిష్కారం చూపి మహిళలకు భరోసాని అందించే ఓ అధ్యయన ప్రయోగశాలను గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ తీసుకొచ్చింది. దానిపేరు.. జెండర్ అండ్ పాలసీ ల్యాబ్. అసమానతల్ని దూరం చేస్తూ.. నగరంలో సమాన హక్కుని కల్పించే దిశగా ఈ వినూత్న ల్యాబ్ పనిచేస్తోంది.

**రెండేళ్ల క్రితం చెన్నై నగరంలో...** విద్యార్థినులు, గృహిణులు, ఉద్యోగినులపై ఒక సర్వే చేశారు. అందరివీ భిన్న అనుభవాలు. వీధుల్లో అబ్బాయిల వేధింపుల కారణంగా తల్లిదండ్రులు తన చదువును మాన్పించారని ఓ విద్యార్థిని ఏడ్చింది. బస్టాపులు సురక్షితంగా లేవని మరో ఉద్యోగిని తెలిపింది. బస్సుల్లో ప్రయాణం కష్టంగా ఉంది. నిలుచుని ప్రయాణం చేయలేం. ఎవరెక్కడ చేయి వేస్తారో తెలియదు' అంటూ సర్వేచేసిన వాళ్లకు చెప్పారు. ఎంతోమంది ఆడవారికి చదువుకోవాలని ఉన్నా, ఉద్యోగం చేయాలని ఉన్నా.. సమాజంలో ఎదురయ్యే ఇబ్బందికర సమస్యలు వాళ్లని వెనకడుగు వేస్తున్నాయిన ఈ సర్వే తేల్చింది. ఒక్క చెన్నైలోనే కాదు ఇతర నగరాల్లోనూ 56 శాతం మంది మహిళలు ప్రజా రవాణాలో లైంగిక వేధింపులకు గురవుతున్నామని వెల్లడించారు. దీనికి గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ యంత్రాం గం పరిష్కారం చూపించా లనుకుంది. ఈ క్రమంలో వచ్చిన ఆలోచనే 'జెండర్ అండ్ పాలసీ ల్యాబ్' 2021 మార్చి 8న మహిళా దినో త్సవం సందర్భంగా ఈ ల్యాబ్‌ను ప్రకటించి.. నిర్భయ ప్రాజెక్టులో భాగంగా 2022 ఏప్రిల్ 1 నుంచి అందుబాటులోకి తెచ్చారు.

**అసౌకర్యాలపై ఆడిటింగ్....** మహిళలకు అండగా నిలవాలను కొనే ఈ ఆలోచనకు ప్రపంచబ్యాంకు సహకారం కూడా తోడయ్యింది. నగరంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చూపేందుకు అపెక్స్ కమిటీనే ఏర్పాటుచేశారు. ఇందులో గ్రేటర్ కార్పొరేషన్ యంత్రాగం, పోలీసు, రవాణా, ఆరోగ్య, మహిళా సాధికారత, విద్య.. ఇలా వివిధ శాఖల నుంచి ఉన్నతాధికారులు సభ్యులుగా ఉన్నారు. నగరంలోని అన్ని జోన్లలో పూర్తి స్థాయి పరిష్కారం చూపేలా, ఈ ల్యాబ్ 3 ఏళ్ల గడుపు అందించారు' అంటూన్నారు కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్, ఈ ల్యాబ్ బాధ్యతలు చూస్తున్న డి.స్నేహ, ఈ ల్యాబ్‌కోసం రూ.4 కోట్లు కేటాయించారు. ఏడాదికాలంగా ఈ ల్యాబ్ చురుగ్గా వేధింపులు, నేరాలు ఇలా అన్ని కోణాల్లోనూ క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి యువతుల అభిప్రాయాలు సేకరిస్తుంది ల్యాబ్. సర్వే నివేధికల ఆధారంగా ఆయా అంశాల్ని పాలకమండలి ముందుంచి పరిష్కారాల్ని రాబట్టేలా జెండర్‌ల్యాబ్ బాధ్యత తీసుకుంది. తొలివిడతగా నగరంలోని తండయార్‌పేటలో సర్వేచేశారు.



**శిక్షణలతో చైతన్యం..** అలాగే రైళ్లు, బస్టాపుల్లో ఎదురయ్యే సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కొనేందుకు ల్యాబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కోర్సులే ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలు బ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఒక్కో బ్యాచ్‌కు 10 రోజుల పాటు మెలకువలు నేర్పుతున్నారు. ఎక్కువగా ఉద్యోగినులు వీటిపై ఆసక్తి చూపిస్తున్నారు. ఆడిపిల్లల్లో చైతన్యం కోసం వీధుల్లో నాటకాలు, పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారు. జెండర్ ల్యాబ్ సూచనలు మేరకు శాఖలన్నీ సమష్టిగా పనిచేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుద్దీపాల్ని మెరుగుపరిచాం. సిసి కెమెరాలు ఏర్పాటుచేస్తున్నాం. ప్రజారవాణాని ఆడవారికి అనుకూలంగా ఉండేలా చూస్తున్నాం. రాత్రి సమయాల్లోనూ చెన్నై సురక్షితం అని చాటిచెప్పేలా సైక్లింగ్ కూడా చేపట్టాం. తరచూ సమీక్షలు చేస్తున్నాం' అంటున్నారు చెన్నై మేయర్ ప్రియారాజన్. ❑

# జుట్టు సమస్యలకు చెక్



**మసాజ్ ఎలా చేయాలంటే ..**

చాలామంది మసాజ్ అనగానే.. జుట్టుకు కుదుళ్లకు నూనె బాగా పట్టించి కాసేపు రుద్దుతుంటారు. కానీ అలా పైపైన మసాజ్ చేయడం కాకుండా ఒక పద్ధతి ప్రకారం చేయడం వల్ల దాన్నుంచి పొందాల్సిన ప్రయోజనాలన్నీ కుదుళ్లకు అందుతాయి. ఈ క్రమంలో..

- ముందుగా తల మధ్య భాగంలోని కుదుళ్ల వద్ద కొద్దిగా నూనె పోసి అరచేత్తో ముందుకి, వెనక్కి అనాలి.
- ఆ తర్వాత అదే అరచేతితో పదిసార్లు నెమ్మదిగా స్ట్రోక్స్ ఇవ్వాలి.
- ఇప్పుడు చేతి మునివేళ్లకు నూనె రాసుకొని.. రెండు బొటన వేళ్లను చెవుల వెనకాల ఉంచాలి. మిగతా వేళ్లతో కుదుళ్ల కింది భాగం నుంచి పైపైపుగా గుండ్రంగా మర్దన చేసుకుంటూ రావాలి.
- ఆ తర్వాత మెడ వెనక భాగంలో మధ్య వేళ్లతో కింది నుంచి పైకి నాలుగైదుసార్లు మసాజ్ చేయాలి.



- ఇప్పుడు ఇంతకుముందులాగే మునివేళ్లకు నూనెను అప్లై చేసుకొని.. రెండు బొటన వేళ్లను చెవుల ముందు భాగంలో ఉంచాలి. మిగతా వేళ్లతో జుట్టు ముందు నుంచి కుదుళ్ల మధ్య దాకా గుండ్రంగా తిప్పుతూ మర్దన చేయాలి.
- ఆపై చూపుడు వేలితో చెవుల ముందు నుంచి వెనక వరకూ మసాజ్ చేయాలి. ఇలా నాలుగైదుసార్లు చేయాలి.
- ఆ తర్వాత రెండు చేతులకు నూనె రాసుకొని.. ఇరువైపులా మెడ వెనక నుంచి ముందు వరకు సున్నితంగా మసాజ్ చేయాలి.
- ఆ తర్వాత రెండు చేతులకు నూనె రాసుకొని.. ఇరువైపులా మెడ వెనక నుంచి ముందు వరకు సున్నితంగా మసాజ్ చేయాలి.
- ఇక ఆఖరుగా.. చేతులకు నూనె అప్లై చేసుకొని.. మెడ కింది భాగంలో, ఛాతీకి పైభాగంలో రుద్దుకుంటూ భుజాల దాకా నెమ్మదిగా మర్దన చేసుకోవాలి. ఇలా వారానికోసారి ఈ మసాజ్ ప్రక్రియను పాటించడం వల్ల జుట్టు సమస్యలన్నీ తొలగిపోతాయి.

**జుట్టును జాగ్రత్తగా...**

- .కొంతమందికి కుదుళ్ల వద్ద చర్మం పొలుసులుగా ఊడిపోవడం, జుట్టు పొడిబారిపోవడం, అలోపేసియా (కుదుళ్ల వద్ద జుట్టు ప్యాచుల్లా ఊడిపోవడం), చుండ్రు, వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. వీటన్నింటికీ ఒకేసారి చెక్ పెట్టాలంటే అందుకు మసాజ్ చక్కటి పరిష్కారం.
- నిర్జీవమైన జుట్టును తిరిగి ప్రకాశవంతంగా, పట్టులా మెరిపించేలా చేస్తుంఈ ప్రక్రియ.
- జుట్టు చివర్లు చిట్లిపోవడం, కేశాలు ఎక్కువగా రాలిపోవడం, వంటి సమస్యలనూ మసాజ్తో దూరం చేసుకోవచ్చు.
- జుట్టు సమస్యలకు ఒత్తిడి, ఆందోళనలు కూడా కారణం కావచ్చు. మరి, ఈ మానసిక సమస్యలను దూరం చేసుకోవా లంటే మసాజ్‌ను మించింది లేదు.
- చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోయి బాధపడుతున్న వారూ ఈ మసాజ్ ప్రక్రియతో ఉపశమనం పొందచ్చు.
- ఇక ఈ మసాజ్ కోసం మనం ఉపయోగించిన ఆలివ్ గింజల్లో ఫోలికామ్లం ఐరన్‌తో పాటు కుదుళ్ల ఆరోగ్యాన్ని పెంచే పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. తద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు.
- మెంతుల్లో ఉండే ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్ మొదలైనవి ఇటు కుదుళ్ళ, అటు జుట్టు ఆరోగ్యానికి చాలా అవసరం.
- కొబ్బరి నూనె కుదుళ్లకు తేమనందించి, జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది.
- మందార పువ్వు కుదుళ్ల పిహెచ్ స్థాయుల్ని బ్యాలన్స్ చేయడంతో పాటు కుదుళ్ల జిడ్డుగా మారకుండా, తెల్లజుట్టు రాకుండా కాపాడుతుంది.
- కరివేపాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ప్రొటీన్లు.. ఫ్రీ రాడికల్స్ నుంచి కుదుళ్లను కాపాడి.. జుట్టుకు పట్టుత్వాన్ని అందిస్తాయి. ❑

# ఎండాకాలంలో మొక్కలు జాగ్రత్త !

చలి గాలులు కాస్త తగ్గాయో లేదో.. భానుడు తన ప్రతాపం చూపించేస్తున్నాడు. రాబోయే నెలల్లో మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే ఇప్పుడే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

- సక్యులెంట్లూ, కాక్టస్, పొద్దు తిరు గుడూ, ప్యాన్సీ ఎడీనియం వంటి మొక్కలు సూర్యుడిని ఎక్కువగా ప్రేమిస్తాయి కాబట్టి ఎండ వల్ల వీటికి పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. అయినా సరే, నేరుగా తగిలే ఎండ నుంచి కాస్తయినా రక్షణ కావాలి. మిగిలినవాటిని పెద్ద చెట్ల నీడలోకి లేదా, కాంతి ఎక్కువగా వచ్చే నీడలోకి ఇప్పుడే మార్చుకోవాలి.



- కుండీలు మార్చడం, మట్టిని వదులు చేయడం వంటివన్నీ వేసవి రాకుండానే చేసుకోవాల్సిన పనులు, ఎరువులు, మందులూ వంటివి వేయడానికి కూడా ఇదే అనువైన సమయం. ఈ కాలంలో ప్రూనింగ్ చేయకపోవడమే మంచిది. ఒకవేళ ఆకులు వేడికి వాడిపోయి గోధుమ రంగులోకి మారుతుంటే.. చనిపోతున్న సూచన అనుకుని కత్తిరించేయొద్దు. చినుకులు పడే వరకూ వేచి చూడండి.
- ఒకవేళ మట్టి సారంగా లేదంటే.. పేడ, కుళ్లిన ఆకుల ఎరువై వంటి మట్టిలో కలిపి.. కొన్నాళ్లపాటు అంటే చినుకు పడే కాలంల వరకూ అలానే వదిలేయండి. అప్పటికి కొత్త మొక్కలు నాటుకునేందుకు అనువుగా మారుతుంది. అయితే, మధ్యలో ఆ కుండీని నీళ్లతో తడపడం మాత్రం మానేయొద్దు.
- ఫెర్న్, పిటోనియా, మాన్‌స్టెరాస్, కలాథియా వంటి మొక్కలు వాతావరణంలోనూ, మట్టిలోనూ ఎక్కువ గా తేమను కోరుకుంటాయి. అందుకే ప్లాంటర్ బేస్ ప్లేట్‌ని గులకరాళ్లతో నింపి నీళ్లుపోసి ఆపై కుండీని పెడితే సరి. లేదా.. మొక్క పీచుని ఉంచి నీళ్ల పోస్తే సరి. ఎక్కువ సమయం తేమగా ఉంటాయి.
- ఈ కాలంలో మొక్కలకు నీళ్లెన్ని పోసినా త్వరగా ఆవిరైపోతాయి. లేదా డ్రెయిన్ ద్వారా బయటకు వచ్చేస్తాయి. అందుకే ఒకేసారి కాకుండా తరచూకొద్దికొద్దిగా నీళ్ల పోయండి. అప్పుడు మొక్కలు కావలసిన తడి అందిస్తాయి. ❑

# మామిడి తురుము పచ్చడి

**కావాల్సినవి :** మామిడి కాయలు–3, ఆవాలు–చెంచా, మెంతులు–చెంచా, పసుపు–అరచెంచా, నూనె–200గ్రా, వెల్లుల్లి–పది రెబ్బలు, ఎండుమిర్చి–5, ఉప్పు–అరకప్పు, కారం–ముప్పావు కప్పు, కరివేపాకు–కొద్దిగా ఇంగువ–చిటికెడు.



**తయారీ :** మామిడి కాయలు శుభ్రంగా కడిగి తడి లేకుండా తుడిచి తొక్క తీసేసి, తురిమి పక్కన పెట్టుకోవాలి. ఆవాలు, మెంతులు కడాయిలో వేసి స్టౌపై చిన్నమంటమీద ఉంచి దోరగా వేయించుకోవాలి. అవి చల్లారాక మెత్తగా మిక్సీ పట్టి పక్కన పెట్టుకోవాలి. గిన్నె తీసుకొని తడిలేకుండా చూసుకుని అందులో మామిడికాయ తురుము ఉప్పు, కారం, మిక్సీ పట్టిన ఆవాలు పొడి ఒక టేబుల్ స్పూను, పసుపు వేసి కలిపి పక్కన పెట్టాలి. స్టౌ వెలిగించి కడాయి పెట్టి దాంట్లో నూనెవేసి అది వేడయ్యాక తాలింపులో ఆవాలు, వెల్లుల్లి రెబ్బలు, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ వేసి వేగాక నూనెను పూర్తిగా చల్లారనివ్వాలి. ముందుగా కలిపి పక్కన పెట్టుకున్న తురుమును మిశ్రమంలో వేసి కలపాలి. తడిలేని గాజు సీసాలో భద్రపరుచుకుంటే మూడునెలల వరకూ నిల్వ ఉంటుంది. ❑

## చెలి చిట్కా



బిస్కెట్స్ చాలా రోజులు తాజాగా ఉండాలంటే వాటిని ఉంచిన డబ్బాలో కొన్ని బియ్యాం, కొద్దిగా చక్కర వుంచితే సరి. ❑

# ఒత్తిడి తగ్గించే కరివేపాకు టీ !



తరచూ టీ తాగితే ఒంటికి మంచిది కాదు. కానీ, రోజుకొక్క సారైనా ఈ కరివేపాకు ఛాయ్ తాగితే మాత్రం రుచితో పాటూ ఆరోగ్యమూ.. అదెలాగంటారా ?

- గుప్పెడు కరివేపాకుల్ని కడిగి నీళ్లలో వేసి మరిగించండి. ఆపై వడకట్టి కాస్త పటిక బెల్లం వేసుకుని తాగి చూడండి. ఆ ఆకుల సువాసన నరాలను రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. అతేకాదు. కరివేపాకులో ఫినోలిక్స్ అనే యాంటీ ఆసిడ్ చర్మం వ్యాధులను నయం చేస్తుంది.
- కరివేపాకు చాయ్ రోజూ తాగితే ఇందులోని విటమిన్లూ, ఖనిజాలు కంటి చూపుని మెరుగు పరుస్తాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచి జుట్టు, చర్మాన్ని మెరిపిస్తాయి.
- మధుమేహం ఉన్నవారు ఈ కరివేపాకు టీనిని తాగితే చాలు.. షుగర్ లెవల్స్‌ను ఎంచక్కా సమన్వయం అవుతాయి.
- పని ఒత్తిడి, మారిన ఆహారపు అలవాట్లూ జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తున్నాయి. ఈ ఇబ్బందులతో బాధపడేవారు రోజూ వేడి వేడిగా ఈ చాయ్‌ని తాగితే సరి. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేయడమే కాదు.. మెదడుకీ ఉపశమనం లభిస్తుంది.

ఆధ్యాత్మికం


# సకల గుణాభిరాముడు

ఉత్తమ సుగుణాలు కలిగినటు వంటి శ్రీరాముడు ఒక్కడే సకట గుణదాముడుగా, సకలగుణాభిరాముడుగా, అందరి హృదయాలలో కీర్తింపబడ్డాడు. తండ్రి మాట జవదాటని వాడుగా పితృవాక్య పరిపాలకుడుగా, మాట తప్పని వాడుగా శ్రీరామ చంద్రుడు ఈ లోకానికి ఆదర్శంగా నిలిచాడు త్రేతాయుగంలో శ్రీ మహావిష్ణువే శ్రీరాముడి అవతారంలో అవతరించాడు. ప్రేమ పూర్వకముగా అందరినీ పలకరించే వాడు ద్వేషం లేనివాడుగా శ్రీరామచంద్రుడు అందరికీ ఆదర్శంగా నిలిచారు అందుకే అందరూ శ్రీ రాముడు అంటే ఇష్టపడతారు. సకల లోకైక పరిపాలకుడుగా శ్రీరాముడు ధన్యుడయ్యాడు చాలామంది ప్రజలు తమకు రామరాజ్యం రావాలని కోరుకుంటారు. ఎందుకంటే రామరాజ్యంలో సుఖ సంతోషాలకు కొదవలేదు. సుభిక్షంగా ఉండేది. పాడి పంటలకు పచ్చని సంస్కృతికి నిదర్శనం ఈ రామరాజ్యం కనుక ఈ కాలమైనా, ఏ యుగమైనా రామ రాజ్యంనే అందరూ కోరుకుంటారు. శ్రీ రామచంద్రుడు తన పరిపాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూసుకున్నాడు శ్రీరామనవమి పర్వదినంనాడు సీతాకళ్యాణం రంగ రంగ వైభవంగా జరుపుతారు కొన్ని ప్రాంతాలలో తొమ్మిది రోజులు నవమి వేడుకలు చేస్తారు. శ్రీ రామనామం గొప్ప శక్తి కలది. మహిమ కలది అని మహాభక్తుడైన అంజనేయుడు నిరూపించాడు. జై శ్రీరామ్ నినాదంతో అయోధ్యలో రామాలయం నిర్మిస్తున్నారు. శ్రీరామ అన్న పదాలు రామకోటి రాసి అనేకమంది ధన్యులయ్యారు శ్రీరామ అన్న పదంలో ఎంతో శక్తిదాగివున్నది. ఆంజనేయుడు సముద్రం లంఘించే సమయంలో జై శ్రీరామ్ అన్న నినాదంతో అవలీలగా వెళ్ల కలిగాడు. సీతజాడ కనుగొని వచ్చాడు. శ్రీ రామదూతగా హనుమాన్ భక్తి అపారమైనది. శ్రీరాముడు జగదభి రాముడు, నీల మేఘ శ్యాముడు, లోకాభిరాముడు అయిన సకల గుణాబి రాముడు ప్రతీ ఏటా చైత్ర మాసం శుక్ల పక్ష నవమినాడు శ్రీరామనవమి పండుగ వేడుకలు అత్యంత ప్రవత్తులతో తెలుగు వారు రంగ రంగ వైభవంగా జరుపుకుంటారు శ్రీరామ నామం శుభ సూచకం, శ్రీ రామనామ జపం ఎంతో మోక్ష ప్రదం.

**- ఎల్. ప్రఫుల్లచంద్ర**

# ఓపిగ్గా చెప్పి మనసు దోచేద్దాం..

చిన్న చిన్న తగాదాలే చినికి చినికి గాలి వానలవుతుంటాయి. ఇరువురూ నువ్వెంత అంటే నువ్వెంత అని గొడవ పడితే పెరిగేది దూరంమే అలా కాకూడదంటే ఏం చేయాలో నిపుణులు సూచిస్తున్నారిలా..



- ఆఫీసులో ఉన్న పని ఒత్తిడి ఇంట్లో చూపించడం సహజం. ఆ చికాకుతో ప్రతి చిన్న విషయానికి భాగస్వామిపై కయ్యానికి దిగుతూ ఉంటాం. అలా కాకుండా బయటి విషయాలన్నీ బయటే ఒదిలేసి ప్రశాంతంగా ఇంటికి వెళ్లే మంచిది.
- ఏదైనా చిన్న గొడవ మొదలైనప్పుడు ఇద్దరూ పోటీ పడి అరిచినంత మాత్రాన సమస్యకి పరిష్కారం దొరకదని గుర్తుపెట్టుకోవాలి. భాగస్వామి కోపంతో అరుస్తున్నప్పుడు మీరు కూడా ఎదురు వాదనకు దిగకుండా ప్రశాంతంగా ఉండి చూడండి. వారే కొంత సేపటికి మామూలు స్థితికి చేరుకుంటారు.
- భాగస్వామిలో మిమ్మల్ని ఇబ్బంది పెట్టే మీకు నచ్చని ఏ విషయాన్నైనా కోపంతో చిరుబురులాడుతూ కాకుండా నిదానంగా నచ్చ చెప్పండి. అలాగే మీలో మార్చుకోవాల్సిన విషయాలేమిటో కూడా అడిగి చూడండి. బలవంతంగా మీ ఇష్టాలను కూడా భాగస్వామి పై రుద్దే ప్రయత్నం చేయకండి. వారి అభిరుచులకి ప్రాధాన్యం ఇవ్వండి చాలా సంతోషిస్తారు.
- పిల్లలు పుట్టిన తర్వాత సాధారణంగా దంపతులు వారి వ్యక్తిగతం గురించి ఆలోచించరు. అలా కాకుండా వారిని మెప్పించేందుకు అప్పుడప్పుడూ షికారుకి తీసుకెళ్లటమో, చిన్న చిన్న బహుమతులో ఇచ్చి చూడండి. పనులను పంచుకుంటూ, ఒకరి పట్ల ఒకరు బాధ్యతగా వ్యవహారిస్తూ నడుచుకుంటే బంధం మరింత బలపడుతుందని నిపుణుల సూచన. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.